Published by Telangana
TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 196 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ శనివారం 09-08-2025 పేజీలు :12 వెల :2/-

## విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

# మూసీ పునరుద్ధరణే శాశ్వత పరిష్కారం

- శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి
- ఓఆర్ఆర్ వరకు వరదముప్పు తొలగించాలి
- ఆ నీరంతా మూసీకి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలి
- చెరువులు, నాలాలు, కాలువలన్నీ నదికి అనుసంధానించాలి
- నగరంలో వర్షాలు, వరదల ప్రభావంపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష



హైదరాబాద్: హైదరాబాద్‌లో వరద నిర్వహణకు మూసీ పునరుజ్జీవమే ప్రత్యామ్నాయమని, భారీ వర్షాలు పడిన తట్టుకునేలా వ్యవస్థల ప్రక్షాళన, ప్రత్యేక ప్రణాళికలు రూ పొందించాలని అధికారులను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నీటి ప్రవాహానికి వీలుగా డ్రైనేజీ ల్లో అంతరాయం లేకుండా, చిక్కుల్లేకుండా చ ర్యలు చేపట్టాలని, చెరువులు, కుంటలు, నాలా లు, ఎస్టీపిల ద్వారా మూసీకి అనుసంధానించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులకు సూచించారు. నగరంలో భారీ వర్షాలు కురిసి నా తట్టుకునేందుకు వీలుగా వ్యవస్థలను ప్రక్షాళన చేయాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆ దేశించారు. వరద నీటి ప్రవాహానికి ఉన్న అడ్డంకులను అధిగమించటంతో పాటు భవిష్యత్ త రాలకు ఉ పయోగపడే అభివృద్ధికి వీలుగా ప నులు చేపట్టాలని ఆయన ఆదేశించారు.వర్షాల తో నగరం అతలాకుతలం కాకుండా ఉ ఒడేందు కు, జనజీవనం అస్తవ్యస్తం కాకుండా ఉండాలం టే అత్యవసరంగానే శాశ్వత అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరముందని ముఖ్యమంత్రి అ ధికారులను అప్రమత్తం చేశారు. త్రాగు నీరు, వ రద నీరు, డ్రైనేజీలు, ట్రాఫిక్ వ్యవస్థలను మరో వందేళ్ల భవిష్యత్ అవసరాలను అంచనా వేసుకొని కొత్త ప్రణాళిక సిద్ధం చేయాలని సిఎం ఆదేశించారు.

2



# భారత్‌తో చర్చల్లేవ్

- సుంకాల సమస్య పరిష్కారమయ్యే వరకు భారత్‌తో సంప్రదింపుల ప్రసక్తే లేదని తేల్చి చెప్పిన ట్రంప్
- ఇందుకు విరుద్ధంగా అమెరికా విదేశాంగశాఖ ప్రకటన
- భారత్‌తో చర్చల్లో పూర్తి భాగస్వాములమవుతామని స్పష్టీకరణ పుతిన్‌కు మోడీ ఫోన్ ఇండియా,
- రష్యా మధ్య బంధాన్ని మరింత పటిష్టం చేయాలనిఇరువురు నేతల నిర్ణయం

వాషింగ్టన్ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో కీలక ప్రకటన చే శారు. టారిఫ్‌ల సంగతి పరిష్కారమయ్యే వరకు భారత్‌తో వాణిజ్యపరమైన సంప్రదింపులు ఉండబోవని స్పష్టం చేశారు. ఈ మేరకు శుక్రవారంనాడు ఆయన ఓ మీడియా సంస్థ అడిగిన ప్రశ్నకు సమాధానంగా మాట్లాడారు. ఉ క్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతో పుతిన్ భేటీ అయ్యేందుకు సుముఖంగా లేకపోతే తాను సమావేశం అయ్యేందుకు సిద్ధంగా ఉ న్నానని అన్నారు. ట్రంప్ టారిఫ్‌ల భారాన్ని చర్చలతో పరిష్కరించుకోవాలని భారత్ భావిస్తున్న సమయంలో ఆయన చేసిన ప్రకటన కొంత నిరాశ కలిగించింది. మరోవైపు అమెరికా విదేశాంగ శాఖ విరుద్ధమైన ప్రకటన చేసింది. భారత్ తమకు వ్యూహాత్మక విలువైన వ్యాపార భాగస్వామి అని పేర్కొంది. కొంతకాలంగా ఇరుదేశాల నడుమ

మిగతా 2లో




# ఇసికి ఐదు ప్రశ్నలు

బెంగళూరు: ఓటర్ల జాబితాలో అవకతవకలపై తాను ప్రశ్నలు సంధిస్తుంటే ఎన్నికల సంఘం ప్రమాణ పూర్వకంగా అఫిడవిట్ సమర్పించాలని అడుగుతోందని లోక్‌సభలో విపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ మండిపడ్డారు. తాను పార్లమెంట్‌లోనే రాజ్యాంగంపై ప్రమాణం చేశానని, ఇప్పుడు కొత్తగా చేయడానికి ఏముందన్నారు. శు క్రవారంనాడు ఇక్కడ నిర్వహించిన 'ఓటు అధికార ర్యా లీ'లో రాహుల్ ప్రసంగించారు. పక్కా సమాచారంతో ప్రజలు ఎన్నికల సంఘాన్ని ప్రశ్నిస్తుంటే ఎదురు ప్రశ్నలు వేస్తోందని ఈసీ వైఖరిని దుయ్యబట్టారు. ప్రశ్నించడం మొదలు పెట్టగానే మధ్యప్రదేశ్, రాజస్థాన్, బీహార్ ఈసీ వెబ్‌సైట్‌లను ఎందుకు మూసివేశారని రాహుల్ ప్రశ్నించారు. తనను బెదిరించడానికి బదులు ఈ సందర్భంగా తాను సంధిస్తున్న ఐదు ప్రశ్నలకు సమాధానాలు చెప్పాలని రాహుల్ సవాల్ విసిరారు. అవి 1. భారత ప్రజలందరికీ బహిరంగపరచడానికి బదులు డిజిటల్ ఓటర్ల జాబితాను ఎందుకు దాచి పెడుతున్నారు. 2. సిసిటివి ఫుటేజీ ఎందుకు ఇవ్వట్లేదు, దాని వెనక ఉన్నది ఎవరు. ఆ సాక్ష్యాధారాలను ఎందుకు ధ్వంసం చేస్తున్నారు. 3. నకిలీ

మిగతా 2లో




# ఎస్ఎల్‌బిసి పనుల పునరుద్ధరణకు రూట్ మ్యాప్

హైదరాబాద్: అర్ధాంతరంగా నిలిచిపోయిన శ్రీశైలం లెఫ్ట్ బ్యాంక్ కెనాల్(ఎస్ఎల్‌బిసి)ప్రాజెక్టు పనుల పునరుద్ధరణకు ప్రణాళిక బ ద్ధంగా కార్యాచరణతో ముందుకుసాగాలని నీటిపారుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో ఉ న్నతాధికారులతో మంత్రి ఉత్తమ్ సమీ క్ష సమావేశాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎస్ఎల్‌బిసి కార్యచరణ అ మలుకు అవసరమైన నిధులను సమకూర్చుకోవడంతో పాటు పాలనపరమైన అనుమతుల కోసం త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క మల్లుతో సమావేశం కానున్నట్లు తెలిపారు. ఎస్ఎల్‌బిసి టన్నెల ప్రమాదం త దుపరి ప్రభుత్వం ఏర్పాటుచేసిన నిపుణుల కమిటి నివేదిక, సూచనలకు లోబడి పునరుద్ధరణ చర్యలు చేపడతామన్నారు. శ్రీశైలం దిగువభాగం నుంచి వచ్చే వరద కాలువతో పాటు మిగిలిపోయిన తొ మ్మిది కిలోమీటర్ల టన్నెల్ తవ్వకానికి ఆటంకంగా మారిందని మంత్రి వివరించారు.ఆనీటిని ఎత్తిపోసేందుకు

మిగతా 2లో

# సైబర్ సెక్యూరిటీ రాజధానిగా హైదరాబాద్




హైదరాబాద్:దేశంలో సైబర్ సెక్యూరిటీకి రాజధానిగా హైదరాబాద్ ఎదుగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో శుక్రవారం జోహో కార్పొరేషన్‌కు చెందిన మ్యానేజ్ ఇంజిన్ నిర్వహించిన షీల్ ఎన్ఎక్స్ జీ 2025 %-% సీఐఓ కనెక్ట్ సిరీస్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ దేశంలోనే మొట్టమొదటి సైబర్ సెక్యూరిటీ బ్యూరోను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. నెలకు 1,200 కుపైగా కేసులు పరిష్కరిస్తోంది. అత్యధిక శిక్ష విధింపు రేటు నమోదు

మిగతా 2లో

# సంజయ్ ప్రకటనలు హద్దులు మీరాయి.. కెటిఆర్ కౌంటర్




2

# సొంత బిడ్డ, అల్లుడిని వదలలేదు



హైదరాబాద్: బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం కేసీఆర్ తన సొంత కూతురు క విత, అల్లుడు, అలాగే మేనల్లుడు హరీష్ రావు ఫో న్లన్లు సైతం ట్యాపింగ్ చేశారని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ఆరోపించారు. పబ్లిక్ సర్వీసు కమిషన్ పేపర్ల లీక్ కేసు పై విచారణ జరిపిన జడ్జి ఫోను కూడా ట్యాప్ చేసారని అ న్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ అధికారులు శుక్రవారం దిల్‌కుషా ప్రభుత్వ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన విచారణకు బండి సంజయ్ హాజరైయ్యా రు. సిట్ అధికారులు దేవేందర్, వెంకటగిరిలు రెం డు గంటల పాటు ఆయన్ను విచారించారు. విచారణ అనంతరం బండి సంజయ్ మీడియాతో మా ట్లాడుతూ, మాజీ సీఎం కేసీఆర్‌పై తీవ్రస్థాయిలో విరుచుకపడ్డారు. గత ప్రభుత్వంమొత్తం 6500 ఫోన్లు ట్యాప్ అయినట్టు సిట్ అధికారులు

మిగతా 2లో

# మూసీ పునరుద్ధరణే శాశ్వత పరిష్కారం

ఢిల్లీ నుంచి శుక్రవారం మధ్యాహ్నం హైదరాబాద్‌కు చేరుకున్న ముఖ్యమంత్రి గురువారం రాత్రి హైదరాబాద్‌లో కురిసిన వర్షం, తలెత్తిన ఇబ్బందులు, అధిగమించేందుకు అనుసరించాల్సిన తక్షణ చర్యలపై అధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు.
గురువారం రాత్రి హైదరాబాద్‌లో నాలుగు గంటల్లోనే 15 సెంటీమీటర్ల వర్షపాతంఅన్ని విభాగాల అధికారుల అభిప్రాయాలను సిఎం రేవంత్ అడిగి తెలుసుకున్నారు. హైదరాబాద్ లో గురువారం రాత్రి అత్యధికంగా 15 సెంటీమీటర్ల వర్షం కురిసింది. దీంతో ట్రాఫిక్ స్తంభించటంతో పాటు లోతట్టు ప్రాంతాల్లో వరద నీటితో ముంపు పరిస్థితులు ఏర్పడ్డాయి. భారీ వర్షం ఒకేసారి కురవటంతో విపత్కర పరిస్థితులు తలెత్తాయి. తక్కువ వ్యవధిలో ఎక్కువ వర్షం పడటంతో జనజీవనం అస్తవ్యస్తమయ్యింది. సాధారణంగా మూడు నాలుగు నెలల్లో కురిసే వర్షపాతం మొత్తం ఒకే రోజున కుమ్మరించటంతో నగరం అతలాకుతలమయ్యిందని అధికారులు సిఎం రేవంత్‌తో తెలిపారు. వాతావరణ మార్పులే అందుకు ప్రధాన కారణమని, అందుకు తగినట్లుగా నగరంలో అన్నీ వ్యవస్థలను ఆధునీకరించాల్సిన అవసరముందని సిఎం అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో ఇప్పుడున్న రోడ్లు, డ్రైనేజీలు అయిదు సెంటీమీటర్ల వర్షం పడితే తట్టుకునే పరిస్థితి లేదని, ఒక్కోసారి 20 సెంటీమీటర్ల వర్షం నమోదవుతోందని అధికారులు ముఖ్యమంత్రితో పేరొన్నారు. హైదరాబాద్‌లో గురువారం రాత్రి కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే కొన్ని ప్రాంతాల్లో 15 సెంటీమీటర్ల వర్షపాతం కురిసిందని, జూన్ నుంచి ఇప్పటివరకు జీహెచ్‌ఎంసీ పరిధిలో సాధారణంతో పోలిస్తే 16 శాతం వర్షపాతం ఎక్కువగా నమోదయ్యిందని అధికారులు సిఎంతో తెలిపారు.
అందుకే వాతావరణ మార్పులు, భారీ వర్షాలతో తలెత్తే ఈ విపత్కర పరిస్థితులను అధిగమించేందుకు విపత్తుల నివారణ నిర్వహణ ప్రణాళిక సమర్థవంతంగా అనుసరించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఎంత వర్షం పడినా గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా, వరద నీటితో ముంపు గురవ్వకుండా, లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా సురక్షితంగా ఉండేలా పకడ్బందీ విధానాన్ని అమలు చేయాలని, అందుకు వీలుగా రూపొందిస్తున్న మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును వెంటనే చేపట్టాలని సిఎం ఆదేశించారు. హైదరాబాద్ లో 55 కిలోమీటర్ల పొడవునా మూసీని పునరుద్ధరించటం ద్వారా పరివాహక ప్రాంతంతో పాటు నగరంలో ఉన్న అన్ని ప్రాంతాలు, కాలనీలన్నీ సురక్షితంగా ఉండటంతో పాటు లోతట్టు ప్రాంతాలు వరద ముంపునకు గురవకుండా ఉంటాయన్నారు. వరదనీటి ప్రవాహానికి అడ్డంకులు ఉన్నందునే నగరంలో ఈ దుస్థితి తలెత్తుతోందని అధికారులు అభిప్రాయపడ్డారు.
ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న కోర్ అర్బన్ రీజియన్ లోని వరదనీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా నగరంలోని అన్ని వైపులా నుంచి వరద నీరు మూసీలోకి చేరేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. నగరంలో ఉన్న హుస్సేన్‌సాగర్, దుర్గం చెరువు, మీర్ అలం చెరువులతో పాటు ప్రతి చెరువు, కుంటలను నాలాల ద్వారా మూసీకి అనుసంధానం చేయాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. చెరువుల పునరుద్ధరణ, నాలాలను వెడల్పు ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. డ్రైనేజీల ద్వారా వచ్చే నీటిని ఎస్టీపీ (సీవరేజీ ట్రీట్‌మెంట్ ప్లాంట్ల) ద్వారా శుద్ధి చేసి మూసీలో స్వచ్ఛమైన నీటి ప్రవాహం ఉండేందుకు వీలుగా అభివృద్ధి పనులు చేపట్టాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. నగరంలో ఎక్కడ వర్షం పడినా నీరు చెరువుల్లోకి, నాలాల్లోకి, అటునుంచి మూసీలోకి చేరేలా అనుసంధానం జరగాలన్నారు. మూసీలో స్వచ్ఛమైన నీటి ప్రవాహంతో హైదరాబాద్‌లో నీటి కష్టాలు తీరుతాయని సిఎం అన్నారు. కలుషితమైన నీటితో మూసీ పరివాహక ప్రాంతంలో రైతులు పంటలు పండిస్తున్నారని, ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. %ఇకపై ఈ పరిస్థితి తలెత్తకుండా మూసీలో నిరంతరం శుద్ధి చేసిన నీటి ప్రవాహం ఉండేలా శాశ్వత ప్రణాళికలు ఉండాలని సిఎం అధికారులకు సూచించారు. శుద్ధి చేసిన నీటిని పరిశ్రమలు, ఇతర అవసరాలకు వాటర్ ట్యాంకర్ల ద్వారా వినియోగించుకునే వీలుంటుందన్నారు. భవిష్యత్‌లో వందేళ్ల పాటు మహానగరంలో వరద నీటి సమస్య పునరావృతం కాకుండా ఉండాలంటే మూసీ పునరుజ్జీవనమే అవసరమని సిఎం అభిప్రాయపడ్డారు. మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టును వరద నీటి నిర్వహణకు వీలుగా డిజైన్ చేయాలని, ఆ దిశగా పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
హైదరాబాద్‌లో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల సమయంలో ట్రాఫిక్ సమస్య తీవ్రత మరింత పెరుగుతుండటంతో శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని సిఎం ఆదేశించారు.

ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పెడెస్ట్రియల్ జోన్ ఏర్పాటు ముఖ్యంగా పాతనగరంలో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు పెడెస్ట్రియల్ జోన్‌ను ఏర్పాటు చేసి పార్కింగ్ సమస్యకు చెక్ పెట్టాలని సిఎం రేవంత్‌రెడ్డి సూచించారు. చార్మినార్, సాలార్‌జంగ్ మ్యూజియం, హైకోర్టు, ఉస్మానియా ఆసుపత్రి ప్రాంతాల్లో మల్టీ లెవెల్ పార్కింగ్ జోన్ లను ఏర్పాటు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మల్టీ లెవెల్ పార్కింగ్ జోన్ ల ఏర్పాటుతో రోడ్లపై వాహనాల రద్దీని తగ్గించడంతో పాటు పార్కింగ్ సమస్యకు పరిష్కారం లభిస్తుందని సిఎం అభిప్రాయపడ్డారు. అందుకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ సమావేశంలో సిఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, సిఎం సెక్రటరీ మాణిక్ రాజ్, హెచ్‌ఎండిఏ పరిధిలోని మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అండ్ అర్బన్ డెవలప్‌మెంట్ సెక్రటరీ ఇలంబర్తి, ఎంఆర్డీసిఎల్ ఎండి ఈవి నర్సింహారెడ్డి, జేఎండి గౌతమి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# భారత్‌తో చర్చల్లేవ్

టారిఫ్‌లతో కూడిన ఉద్రిక్తత కొనసాగుతోంది, అయినప్పటికీ భారత్‌తో చర్చల్లో పూర్తిగా భాగస్వాములమవుతామని
విదేశాంగ అధికార ప్రతినిధి టామీ పిగోట్ వెల్లడించారు. రష్యాతో భారత్ చమురు కొనుగోళ్లపై ట్రంప్ ఆగ్రహంగా ఉన్నారని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఫోన్‌లో సంభాషించుకున్నారు. భారత్‌పై అమెరికా ఎడాపెడా టారిఫ్‌లతో విరుచుకుపడుతున్న నేపథ్యంలో వీరి నడుమ ఫోన్ చర్చలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది. అయితే వీరి నడుమ ఉక్రెయిన్ పరిణామాలపై చర్చ జరిగినట్లు మోడీ, విదేశాంగ శాఖ ప్రకటన స్పష్టం చేస్తోంది. 'నా స్నేహితుడు పుతిన్‌తో ఫోన్ సంభాషణ అద్భుతంగా సాగింది. ఇరువురం ఉక్రెయిన్ తాజా పరిణామాలపై చర్చించుకున్నాం. ఈ సందర్భంగా తాజా అంశాలను నాతో పంచుకున్నందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపాను. అదే సమయంలో ఉక్రెయిన్‌తో సంక్షోభాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని సూచించా. దానికి భారత్ మద్దతు ఉంటుందని చెప్పా. అదే సమయంలో భారత్, రష్యా ద్వైపాక్షిక ఎజెండాను మరింత ముందుకు తీసుకెళ్లాలని రెండు దేశాలు భావించాయి. కొనసాగుతున్న బంధాన్ని మరింత పటిష్టవంతం చేసుకునేందుకు నిబద్ధులమై ఉండాలని నిర్ణయించుకున్నాం. త్వరలో పుతిన్ భారత్‌లో పర్యటిస్తారని భావిస్తున్నా. భారత్, రష్యా 23వ వార్షిక సదస్సు సందర్భంగా అది సాకారమవుతందని అనుకుంటున్నా' అని ఎక్స్‌లో మోడీ తెలిపారు. విదేశాంగ శాఖ కూడా మోడీ, పుతిన్ ఫోన్ సంభాషణను ధ్రువీకరించింది.

# ఇసికి ఐదు ప్రశ్నలు

ఓట్ల నమోదును ఇప్పటికీ ఎందుకు అడ్డుకోలేకపోతున్నారు. 4. జవాబులు చెప్పడానికి బదులు ఈసీ ఎందుకు బెదిరింపులకు పాల్పడుతోంది. 5.బిజెపికి ఏజెంట్‌లా ఎందుకు వ్యవహరిస్తున్నారు అని ప్రశ్నించారు. 25 లోక్‌సభ స్థానాల్లో బొటాబొటీ మెజారిటీతో బిజెపి గెలిచిందని, అందువల్లే ఈ రోజు ప్రధాని పీఠంపై మోడీ కూర్చున్నారని అన్నారు. దేశ వ్యాప్తంగా ఈవీఎంల డేటాను గనుక బయటపెడితే దొంగతనంగా ప్రధాని పీఠాన్ని మోడీ ఎలా ఎక్కారో బయటపడుతుందన్నారు. బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ఆఫ్ ఎలక్టోరల్ రోల్స్ ను సంస్థాగతీకరించిన చోరీగా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఎన్నికల కమిషన్ ఓట్ల దొంగతనం నిర్వహించడంతో బిజెపితో కుమ్మక్కవుతోందని ఆరోపించారు. ఎన్నికల కమిషన్ ఆధ్వర్యంలో జరిగిన చోరీని తాము పట్టుకున్నామని, అది వారికీ తెలుసునని, అందువల్లనే, ఈసీ బీహార్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ చేపట్టిందని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. తన యూట్యూబ్ చానల్ లో విడుదల చేసిన వీడియోలో గాంధీ ఈ ఆరోపణలు చేశారు. ఎన్నికల కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందని, ఎన్నికలను దోపిడీకి బిజెపితో కలిసి కుట్రపన్నుతున్నదని కూడా ఆయన ఆరోపించారు. దేశవ్యాప్తంగా వివిధ నియోజకవర్గాల్లో ఓ పద్ధతి ప్రకారం ఓటు చోరీని ఓ మోడల్ గా ఉపయోగిస్తున్నారని మీడియా సమావేశంలో వెల్లడించిన రాహుల్ గాంధీ కాంగ్రెస్ చేసిన దర్యాప్తు, దానిలో వెల్లడైన విషయాలను వివరిస్తూ వీడియోను విడుదల చేశారు. 2024 లోక్ సభ ఎన్నికలలో కర్ణాటక లోని ఓ అసెంబ్లీ సెగ్మెంట్ లో జరిగిన అక్రమాలు, కాంగ్రెస్ దర్యాప్తులో వెల్లడైన వివరాలను ఈ వీడియో తేటతెల్లంచేసింది. కర్ణాటకలోని బెంగళూరు సెంట్రల్ లోక్ సభ స్థానంలో మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ లో ఐదు రకాల అవకతవకలు జరిగాయని, లక్షకు పైగా ఓట్లు దొంగిలించబడ్డాయని వీడియోలో రాహుల్ నొక్కి చెప్పారు. మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్ లో లక్షా 250 ఓట్లు దొంగిలించబడ్డాయని రాహుల్ వాదించారు. మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో 1,00,250 ఓట్లు దొంగిలించబడ్డాయని ఆయన చెబుతున్నారు. దేశవ్యాప్తంగా అలాంటి 100 సీట్లలో అక్రమాలు జరిగాయని తాను నమ్ముతున్నట్లు తెలిపారు. ఇక్కడ జరిగిందే ఆ సీట్లలోనూ జరిగింది అని రాహుల్ ఆరోపించారు. బీజేపీకి 10-15 సీట్లు తక్కువగా వచ్చి ఉంటే, మోదీ ప్రధాని అయ్యేవారు కాదు. ఇండియా బ్లాక్ ప్రభుత్వంలో ఉండేదని పేర్కొన్నారు. మహదేవపురలో మహదేవ పుర సెగ్మెంట్ ఓట్ల చోరీని విశ్లేషిస్తూ, నియోజకవర్గంలో లక్షా 250 ఓట్లు చోరీ అయ్యాయి. 11,965 నకిలీ ఓటర్లు, 40వేల 9 నకిలీ, చెల్లని చిరునామాలలో ఉన్నవారు. 10,456 మంది బల్క్ ఓటర్లు లేదా ఒకే అడ్రస్ లో ఉన్నవారు. 4,132 మంది చెల్లని ఫోటోలు కలిగిన ఓటర్లు, 33,692 మంది ఓటర్లు కొత్త ఓటర్ల ఫామ్ 6 లో మిస్సింగ్ అయిన వారు అని ఆయన తెలిపారు. ఒక్క మహదేవపుర సెగ్మెంట్ లోనే 11,965 మంది డూప్లికేట్ ఓటర్లు ఉన్నట్లు గాంధీ ఆరోపించారుఒక గురుకీరత్ సింగ్ దాంగ్ అనే వ్యక్తి నాలుగు బూత్ లలోనీ ఓటర్ల లిస్ట్ లో కన్పించాడని ఆయన దుయ్యబట్టారు. తమకు సందేహాలు వచ్చినప్పుడు ఓటర్ల జాబితా, వీడియో రికార్డింగ్ ఇవ్వాలని డిమాండ్ చేసినా,తమకు ఓటర్ల జాబితా కానీ, వీడియో రికార్డింగ్ కానీ ఇవ్వలేదని, ఇదే తమ అనుమానాలకు మూలం అని రాహుల్ గాంధీ స్పష్టంచేశారు.

# ఎస్‌ఎల్‌బిసి పనుల పునరుద్ధరణకు రూట్ మ్యాప్

ఏటా రూ.750 కోట్ల విద్యుత్ ఛార్జీలు చెల్లించాల్సి వస్తుందన్నారు. అత్యంత వెనుకబడిన ప్రాంతాలకు ఫ్లోరోసిస్ రహిత సాగునీరు, తాగునీటిని అందించేందుకు ఉద్దేశించిన ఎస్‌ఎల్‌బిసి సొరంగమార్గం పూర్తి అయ్యే సమయంలో ప్రమాదం చోటుచేసుకోవడం దురదృష్టకరమన్నారు. ఎస్‌ఎల్‌బిసి పునరుద్ధరణ చర్యల్లో భాగంగా నేషనల్ జియోలాజికల్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్(ఎన్జీఆర్ఐ) ఆధ్వర్యంలో హెలికాప్టర్ ద్వారా ఎలక్ట్రోమేగ్నటిక్ సర్వే నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. ఎస్‌ఎల్‌బిసి ప్రాజెక్టు పర్వత భూభాగంలో ఉన్నందున హెలికాప్టర్ సర్వే తప్పనిసరైందన్నారు. ప్రాజెక్టు పునరుద్ధరణ పనులు ప్రారంభానికి ఈ సర్వే ఎంతో దోహదపడుతుందన్నారు. దీంతో పాటు జియాలజికల్ సర్వే ఆఫ్ ఇండియా(జిఎస్ఐ)ని కూడా ఈ పనుల్లో భాగస్వామ్యం చేస్తామన్నారు. పునరుద్ధరణ పనులు ప్రణాళిక బద్ధంగా నిర్వహించేందుకు ఏరియల్ లైడార్ సర్వే కూడా నిర్వహించనున్నట్లు మంత్రి తెలిపారు. రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం పొందిన అంచనా వ్యయాన్ని మించనీయకుండా నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు వేగవంతంగా పూర్తిచేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు.
సింగూరు డ్యామ్ పరిస్థితులను పరిశీలించి అత్యవసరంగా భద్రతాచర్యలు చేపట్టాలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం వర్షాకాలంలో రాష్ట్రంలో ఉన్న డ్యామ్‌లు, రిజర్వాయర్లతో పాటు అన్ని జలాశయాలను నిత్యం పర్యవేక్షించాలని సూచించారు.
రాష్ట్ర ప్రభుత్వం నిర్మిస్తున్న సమ్మక్క బ్యారేజ్‌తో పాటు ఏపిలోని పోలవరం బ్యాక్ వాటర్‌తో ఛత్తీస్‌ఘడ్ పై చూపే ప్రభావాలపై ఐఐటి ఖరగ్‌పూర్ జరిపిన అధ్యనం నివేదిక ప్రభుత్వానికి అందినట్లు మంత్రి తెలిపారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలంలోని తుపాకులగూడెం గ్రామం సమీపంలో నిర్మిస్తున్న సమ్మక్క బ్యారేజి నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. సమ్మక్క బ్యారేజ్ నిర్మాణంతో ఛత్తీస్‌ఘడ్‌లో సుమారు నలభై హెక్టార్ల భూములు ముంపు నకు గురవుతుందని ఐఐటి ఖరగ్‌పూర్ నివేదికలో పేర్కొన్నట్లు తెలిపారు. దీని ప్రభావం ఛత్తీస్‌ఘడ్ లోని కోటూర్, తార్లగూడ, గంగారాం, కంబల్పేట లలో దాదాపు 10.9 చదరపు కిలోమీటర్ల భూభాగం ముంపునకు గురవుతుందని అధ్యయనంలో తేలిందన్నారు. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఛత్తీస్‌ఘడ్ ప్రభుత్వంతో చర్చించి ప్రాజెక్టు అవసరమైన అనుమతులు తీసుకుంటామని మంత్రి తెలిపారు. సమ్మక్క సారక్క బ్యారేజి నిర్మాణం ద్వారా సుమారు 6.94టిఎంసిల నీటితో 16.40 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. 2017లో ప్రారంభమైన ఈ ప్రాజెక్టు నిర్మాణం 2022 సంవత్సరంలో పూర్తికావాల్సి ఉందని, వివిధ కారణాలతో పనుల్లో తీవ్ర జాప్యం జరిగినట్లు తెలిపారు.
మూడు దశాబ్దాల సుదీర్ఘ విరామం తర్వాత నీటిపారుదల శాఖలో పదోన్నతుల ప్రక్రియను ప్రభుత్వం పూర్తిచేసిందని మంత్రి తెలిపారు. ప్రతిభ, సీనియారిటీ ప్రాతిపదికన అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఎఇఇ) నుంచి చీఫ్ ఇంజనీర్(సిఇ) వరకు అధికారులున్నట్లు తెలిపారు. పదోన్నతులు పొందిన ఇంజినీర్లు తమ విధినిర్వహణలో భాగంగా పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేసే చర్యల్లో భాగస్వాములు కావాలని మంత్రి ఉత్తమ్ పిలుపునిచ్చారు.

# సంజయ్ ప్రకటనలు హద్దులు మీరాయి.. కెటిఆర్

%హైదరాబాద్: ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్ శుక్రవారం సిట్ ఎదుట విచారణకు హాజరైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఆయన విచారణకు వెళ్లే ముందు.. వచ్చిన తర్వాత గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఈ విమర్శలపై బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ (%ఖు=%) కౌంటర్ ఇచ్చారు. ఇంటెలిజెన్స్ విభాగంపై సంజయ్‌కు కనీస పరిజ్ఞానం లేదని కెటిఆర్ మండిపడ్డారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రిగా పని చేస్తున్నా.. ఆయనకు ఆ మాత్రం పరిజ్ఞానం లేకపోవడంపై విచారం వ్యక్తం చేశారు. నిర్లక్ష్యంతో ఆయన చేస్తున్న ప్రకటనలు హద్దులు మీరాయని ఆరోపించారు. చౌకబారు రాజకీయాలతో ఆయన మరింత దిగజారారని రాజకీయ ఉనికి కోసం రోడ్లపై చౌకబారు నాటకాన్ని ఎంచుకున్నారని ఎక్స్ వేదికగా కెటిఆర్ పోస్ట్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల్లో నిజం ఉంటే వెంటనే ఆధారాలతో నిరూపించాలని.. లేదంటే 48 గంటల్లో వ్యాఖ్యలు ఉపసంహరించుకొని క్షమాపణలు చెప్పాలని సవాల్ విసిరారు. లేదంటే లీగల్ నోటీసులు పంపుతామని హెచ్చరించారు.కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌పై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో తనపై చేసిన ఆరోపణలను 48 గంటల్లోగా వెనక్కి తీసుకుని, బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బండి సంజయ్‌పై పరువునష్టం దావా వేసి కోర్టుకు ఈడుస్తానని కేటీఆర్ గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు త్వరలోనే ఆయనకు అధికారికంగా లీగల్ నోటీసులు పంపనున్నట్లు స్పష్టం చేశారు.కేంద్ర మంత్రిగా ఉన్న బండి సంజయ్, రాజకీయ లబ్ధి కోసమే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలకు సంబంధించి ఒక్కటంటే ఒక్క ఆధారం ఉన్నా బయటపెట్టాలని సవాల్ విసిరారు. కేవలం తన ఢిల్లీ బాస్‌లను మెప్పించడం కోసమే బండి సంజయ్ ఇలాంటి వీధి డ్రామాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు.ఈ సందర్భంగా బండి సంజయ్ తీరుపై కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "హోం శాఖ సహాయ మంత్రిగా ఉన్న వ్యక్తికి ఇంటెలిజెన్స్ పనితీరుపై కనీస అవగాహన అటుంచి, సాధారణ పరిజ్ఞానం కూడా లేదు. ఆయన వ్యాఖ్యలు హద్దులు మీరుతున్నాయి" అని విమర్శించారు. "ఢిల్లీ బాస్‌ల చెప్పులు మోసినంత సులభం కాదు బాధ్యతాయుతమైన పదవిని నిర్వహించడం," ఎద్దేవా చేశారు

## సొంత బిడ్డ, అల్లుడిని వదలలేదు

విచారణ సందర్భంగా చెబితే ఆశ్చర్యపోయానని అన్నా రు. అందులో అందరి కంటే ఎక్కువగా ఫోన్ ట్యాపింగ్ బాధితుడిని తానేనని బండి సంజయ్ వాపోయారు. తన ఫోనే కాకుండా తన కుటుంబ సభ్యులు, వ్యక్తిగత సహాయకులు, గన్‌మెన్‌లు, డ్రైవర్లు, ఇంట్లో పని చేసేవారి ఫోన్లు ట్యాప్‌కు గురైయ్యాని తెలిపారు. సిట్ అధికారులు తనకు చూపించిన ఆధారాలు చూసి ఆశ్చర్యానికి గురైయ్యానని, మావోయిస్టులు పేరుతో తన ఫోన్ ట్యాప్ చేయడం హాస్యాస్పదమన్నారు.
ఫోన్ ట్యాప్ అయిన నెంబర్లలో ప్రస్తుత సిఎం రేవంత్ రెడ్డి, కెసిఆర్ బిడ్డ కవిత, అల్లుడు హరీష్ రావు కూడా ఉన్నారన్నారు. ఒక్క కెసిఆర్, కెటిఆర్, ఎంపి సంతోష్ ఈ ముగ్గురి ఫోన్లు మాత్రమే ట్యాప్ కాలేదు, చివరకు వారి పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు ఫోన్లు కూడా చేసారన్నారు. ఈ సంగతి తెలిసే హరీష్ రావు ఏడాది పాటు ఫోన్ వాడలేదని తెలిసిందన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వంలో ఎవరూ సాధారణ ఫోన్ కాల్స్ మాట్లడకోలేదని, ఇతర సామాజిక మాధ్యమాల ద్వారా మాట్లాడుకున్నారని బండి సంజయ్ గుర్తు చేసారు. తెలంగాణ సెంటిమెంట్‌తో గద్దెనెక్కి ప్రజలను కేసీఆర్ ఈవిధమైన ఇబ్బందులకు గురుచేశారని ధ్వజమెత్తారు. రాష్ట్ర అధ్యక్షుడి హోదాలో ప్రజా సమస్యలపైన ధర్నాను చేసేందుకు సిద్ధమౌతుంటే పోలీసులు తన ఇంటికి వచ్చేవారని, తన కార్యకలాపాలను ఫోన్ ట్యాపింగ్ ద్వారానే తెలుసుకునే వారన్నది తనకు ఆ తర్వాత అర్ధమైందన్నారు. గ్రూప్ 1 పేపర్ లీకేజి పై ధర్నా చేయడానికి వెళ్తుంటే పోలీసులు తనను అరెస్ట్ చేశారని, తమ కార్యకర్తల ఫోన్లు కూడా ట్యాప్ చేసి అక్రమ కేసులు బనాయించి మానసిక క్షభకు గురిచేశారని ఆవేదన వ్యక్తం చేశారు.ఎస్ఐబి అనేది మావోయిస్టులు, ఉగ్రవాదుల కార్యాకలాపాలపై నిఘా కోసం ఏర్పాటు చేయగా, దానిని అడ్డం పెట్టుకుని వారితో సంబంధం లేని వేలాది మంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారని ఆయన మండిపడ్డారు. ఎస్ఐబిని సొంత పనులకు అడ్డాగా మార్చుకున్నారని, వ్యాపారుస్థుల ఫోన్లపై నిఘా పెట్టి డబ్బు దోచుకున్నారని ఆరోపించారు. భర్యాభర్తలు మాట్లాడుకున్న ఫోన్ కాల్స్ కూడా విన్నారని, ఇది అత్యంత నీచమైన చర్య అని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభాకర్ రావుకు ఎస్ఐబి చీఫ్‌గా ఉండే అర్హతలేదని, పదవీ విరమణ చేసిన వ్యక్తిని ఎస్ఐబి చీఫ్‌గా ఎలా నియమించారని హోం శాఖ అడిగితే ఐజి అని కెసిఆర్ ప్రభుత్వం అబద్దం చెప్పిందని అన్నారు. మావోయిస్టులు, ఉగ్రవాదుల కార్యకలాపాలకు చెందిన రహస్య విషయాలు ఎస్ఐబి దగ్గర ఉంటాయని అటువంటి విభాగానికి ప్రభాకర్ రావును నియమించి కెసిఆర్, కెటిఆర్ ఎస్ఐబిని సొంత పనులకు వాడుకున్నారని బండి ఆరోపించారు. ట్యాప్ చేసిన డేటా, ఆధారాలు ప్రతి సంవత్సరం జనవరి, జూలై నెలలో ధ్వంసం చేయాలని హోంశాఖ మార్గదర్శకాలను కూడా కేసీఆర్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు.గత అసెంబ్లీ ఎన్నికలలో ఖమ్మం ఎంపి అభ్యర్థి వద్ద రూ.7 కోట్ల రూపాయలు పట్టుకున్నారని వాటి వివరాలు ఎమైయ్యాయని సంజయ్ ప్రశ్నించారు. ఫోన్ ట్యాపింగ్‌తో రూ. 20 కోట్లు పట్టుబడితే రూ.2కోట్లు మాత్రమే లెక్కలోకి చూపారని, మిగతా రూ. 18 కోట్లు నొక్కేసారని, ఆ డబ్బులు ఎక్కడికి పోయాయో చెప్పాలని బండి సంజయ్ నిలదీశారు. కాంగ్రెస్, బిఆర్‌ఎస్ రెండు ఒకటే అని, కెసిఆర్ చెప్పిందే రేవంత్ రెడ్డి చేస్తున్నారని బండి ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ పేరుతో కమిషన్ వేసి కాలయాపన చేస్తోందన్నారు. బిఆర్‌ఎస్‌కు కాళేశ్వరం ఏటిఎంలా మారితే, ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే విచారణలు, కమిషన్లు కాంగ్రెస్ పార్టీకి ఏటిఎంలాగా మారాయని బండి ఆరోపించారు. కమిషన్ వేయడంతో రాష్ట్రంలో పని అయిపోతుందని, దానికి సంబంధించి ఢిల్లీలో డీల్ తో రేటు కుదిరి అందాల్సిన వారికి డబ్బులు అందుతున్నాయని సంజయ్ ఆరోపించారు.కేవలం కమిషన్లు, విచారణలతోనే సరిపోయిందని, ఏడాదిలో ఒక్కరినైనా అరెస్ట్ చేశారా అని ప్రశ్నించారు. మాజీ సీఎం కేసీఆర్‌ను అరెస్టు చేయబోమని సిఎం రేవంత్ రెడ్డి ఎలా చెప్తారని, అరెస్ట్ అంశం కోర్టులు,చట్టం పరిధికి సంబంధించినవని తెలిపారు.
విచారణ జరిపించి దోషులపై చర్యలు తీసుకోబోమని ముందే చెబితే, ఆ మాత్రం దానికి కమిషన్‌లు వేయడం ఎందుకని బండి సంజయ్ నిలదీశారు. రేవంత్‌రెడ్డి ఫోన్ కూడా ట్యాప్ చేసారని, మరి సిట్ అధికారులకు ముఖ్యమంత్రికి నోటీసులు ఇచ్చి విచారించే దమ్ము ఉందా? అని ప్రశ్నించారు. సిట్ అధికారులకు ముఖ్యమంత్రి, జడ్జిలను విచారించే స్థాయి లేదని, అందుకే సిబిఐకి అప్పగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కేసు కేవలం ఫోన్ ట్యాపింగ్‌కు సంబంధించినదే కాదని, ఇందులో ఆర్థిక కుంభ కోణాలు దాగి ఉన్నాయని, సిట్ విచారణతో నిందితులకు శిక్ష పడదని ఆయన స్పష్టం చేసారు. సిబిఐకి కేసు ఇవ్వడానికి అభ్యంతరం ఏమిటో రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం తమ అనుమతి లేకుండా రాష్ట్రంలోకి సిబిఐ రావద్దని జీవో తెచ్చారని, అందుకే సిబిఐ నేరుగా ఈ కేసును విచారించే అవకాశం లేకుండా పోయిందని వివరించారు. సిబిఐ స్వచ్ఛందంగా కేసు విచారించే అవకాశం ఉంటే కెసిఆర్, కెటిఆర్‌ను ఎప్పుడో జైల్లో వేసేదన్నారు. నిజంగా రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తక్షణమే ఫోన్ ట్యాపింగ్ పై సిబిఐ విచారణ జరపాలని కేంద్రానికి లేఖ రాసి తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని కోరారు.

## సైబర్ సెక్యూరిటీ రాజధానిగా హైదరాబాద్


దేశంలో సైబర్ సెక్యూరిటీకి రాజధానిగా హైదరాబాద్ ఎదుగుతోందని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హైదరాబాద్‌లోని పార్క్ హయత్ హోటల్‌లో శుక్రవారం జోహో కార్పొరేషన్‌కు చెందిన మ్యానేజ్ ఇంజిన్ నిర్వహించిన షీల్ ఎన్ఎక్స్ జీ 2025 %-% సీఐఓ కనెక్ట్ సిరీస్ కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ దేశంలోనే మొట్టమొదటి సైబర్ సెక్యూరిటీ బ్యూరోను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసింది. నెలకు 1,200 కుపైగా కేసులు పరిష్కరిస్తోంది. అత్యధిక శిక్ష విధింపు రేటు నమోదు చేసిన ఈ బ్యూరోను జిల్లాల స్థాయికి విస్తరిస్తున్నామని, స్టార్టప్‌లకు, గ్రామీణ ప్రాంత యువతకు సైబర్ మద్దతు అందించేందుకు చర్యలు చేపట్టాయని అన్నారు. జోహో సంస్థ తీసుకుంటున్న గ్రామీణ అభివృద్ధి మార్గాన్ని ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు.పట్టణ-గ్రామీణ మధ్య సాంకేతిక అంతరాన్ని తగ్గించాలన్న దిశగా ఇది చక్కటి ఉదాహరణ అన్నారు. డిజిటల్ పరిణామాల దృష్ట్యా డిజిటల్ ఇండియా యాక్ట్, డిపిడిపి యాక్ట్ అమలు కీలకమని పేర్కొన్నారు. ఎథికల్ హ్యాకింగ్ ఫెలోషిప్, సైబర్ హైజీన్ విద్య, ఏఐ ఆధారిత శిక్షణలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. నమ్మకం, బాధ్యత, భాగస్వామ్యం -ఇవే భవిష్యత్ సైబర్ సెక్యూరిటీకి పునాది కావాలని మంత్రి పేర్కొన్నారు. సైబర్ ముప్పులు, భద్రతలపై దేశవ్యాప్తంగా ఉన్న సీఐఎస్ఓలు, నిపుణులు, విధాన నిర్ణేతలు ఈ వేదికలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది, సైబర్ నిపుణుడు డా. పావన్ దుగ్గల్, ఎన్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యోగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏఐ ఆధారిత ముప్పు గుర్తింపు, జీరో ట్రస్ట్ ఆర్కిటెక్చర్, సప్లై చైన్ భద్రత వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు.
చేసిన ఈ బ్యూరోను జిల్లాల స్థాయికి విస్తరిస్తున్నామని, స్టార్టప్‌లకు, గ్రామీణ ప్రాంత యువతకు సైబర్ మద్దతు అందించేందుకు చర్యలు చేపట్టాయని అన్నారు. జోహో సంస్థ తీసుకుంటున్న గ్రామీణ అభివృద్ధి మార్గాన్ని ఈ సందర్భంగా మంత్రి ప్రశంసించారు.పట్టణ-గ్రామీణ మధ్య సాంకేతిక అంతరాన్ని తగ్గించాలన్న దిశగా ఇది చక్కటి ఉదాహరణ అన్నారు. డిజిటల్ పరిణామాల దృష్ట్యా డిజిటల్ ఇండియా యాక్ట్, డిపిడిపి యాక్ట్ అమలు కీలకమని పేర్కొన్నారు. ఎథికల్ హ్యాకింగ్ ఫెలోషిప్, సైబర్ హైజీన్ విద్య, ఏఐ ఆధారిత శిక్షణలు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం ప్రారంభిస్తుందని మంత్రి తెలిపారు. నమ్మకం, బాధ్యత, భాగస్వామ్యం -ఇవే భవిష్యత్ సైబర్ సెక్యూరిటీకి పునాది కావాలని మంత్రి పేర్కొన్నారు. సైబర్ ముప్పులు, భద్రతలపై దేశవ్యాప్తంగా ఉన్న సీఐఎస్ఓలు, నిపుణులు, విధాన నిర్ణేతలు ఈ వేదికలో చర్చించారు. ఈ కార్యక్రమంలో సుప్రీంకోర్టు న్యాయవాది, సైబర్ నిపుణుడు డా. పావన్ దుగ్గల్, ఎన్ఐసీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ యోగేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏఐ ఆధారిత ముప్పు గుర్తింపు, జీరో ట్రస్ట్ ఆర్కిటెక్చర్, సప్లై చైన్ భద్రత వంటి అంశాలపై ప్రత్యేక సెషన్లు నిర్వహించారు.

## మాతో టచ్‌లో బిఆర్ఎస్ మాజీలు

బిఆర్‌ఎస్‌కు చెందిన ఐదుగురు మాజీ ఎమ్మెల్యేలు తమతో 'టచ్'లో ఉన్నారని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు తెలిపారు. బిఆర్‌ఎస్ మాజీ ఎమ్మెల్యే గువ్వ ల బాలరాజు శుక్రవారం తార్నాకలోని రాంచందర్ రావు నివాసానికి వె ళ్ళారు. ఈ సందర్భంగా ఇరువురూ కొంత సేపు మంతనాలు జరిపారు. అనంతరం రాంచందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బాల రాజు ఈ నెల 10న తమ పార్టీలో చేరనున్నారని చెప్పారు. అంతేకాకుండా మరో ఐ దారుగురు మాజీ ఎమ్మెల్యేలూ తమతో టచ్‌లో ఉన్నారని ఆయన తెలిపా రు. బిఆర్‌ఎస్‌ను తమ పార్టీలో విలీనం చేసుకునే ఆలోచన ఏదీ తమకు లే దన్నారు. భవిష్యత్తులో మరిన్ని సంచలనాలు ఉంటాయని ఆయన తెలిపా రు. అదేమిటీ? అని ప్రశ్నించగా, ఇంకా చాలా మంది పార్టీలో చేరుతారని ఆయన అన్నారు. వారి పేర్లు చెప్పేందుకు ఆయన నిరాకరించారు.

## రఘునందన్‌ను చంపేస్తామంటూ మరోసారి

## బెదిరింపు కాల్



రఘునందన్ రావుకు మరోసారి బెదిరింపు కాల్ వచ్చింది. దుండగులు ఆయనకు ఫోన్ చేసి బెదిరించారు. హైదరాబాద్‌లోనే ఉన్నామని.. సాయంత్రంలోగా చంపేస్తామని అన్నారు. రఘునందన్ రావుకు ఇలా బెదిరింపు కాల్ రావడం ఇది ఆరోసారి. తాజాగా 9404348431 అనే నెంబర్ నుంచి కాల్ వచ్చిందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు.
మొదటిసారి రఘునందన్ రావుకు జూన్ 23న బెదిరింపు కాల్ వచ్చింది. మావోయిస్టుల పేరుతో ఆయన్ను సాయంత్రంలోగా చంపేస్తామంటూ బెదిరించారు. దీంతో ఆయనకు భద్రతను పెంచారు. ఆ తర్వాత పలు మార్లు బెదిరింపు కాల్స్ వచ్చాయి. ప్రతీసారి కూడా ఆయనకు కాల్ చేసి ఇదే విధంగా దుండగులు బెదిరిస్తున్నారు. ముఖ్యంగా ఆపరేషన్ కగార్ ఆపాలని లేకుండా చంపేస్తామని.. దమ్ముంటే కాపాడుకోవాలని దుండగులు హెచ్చరిస్తున్నారు. దీంతో పోలీసులు ఆయనకు కట్టుదిట్టమైన భద్రతను కల్పించారు.

సత్యమేవ జయతే


## సోషల్ మీడియా మరియు ఆన్లైన్ ప్లాట్ ఫారమును పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు. సిఐ వెంకట్.



సత్యమేవ జయతే మోమిన్ పెట్: గత కొద్దికాలంగా కొంతమంది వ్యక్తులు ఆన్‌లైన్ మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా చిన్నపిల్లల అశ్లీల వీడియోలను డౌన్‌లోడ్ చేసి చూడడం మరియు ఇతరులకు షేర్ చేయడం చేస్తున్నారని మోమిన్ పెట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్ అన్నారు. %ూజాజూా% చట్టం, సమాచార సాంకేతిక చట్టం మరియు ఇతర చట్టాల ప్రకారం ఇవి తీవ్రమైన నేరాలు.చిన్నపిల్లలపై లైంగిక దాడి లేదా అశ్లీల కంటెంట్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ డౌన్‌లోడ్ చేయకండి, చూడకండి, ఇతరులతో పంచుకోకండి అని ఆయన అన్నారు. ఇలాంటి చర్యలకు కఠినమైన శిక్షలు, జైలు శిక్ష మరియు జరిమానాలు విధించబడతాయితెలిపారు.ఈ నేపథ్యంలో శ్రీ %+%. వెంకట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ – మోమిన్ పెట్ సర్కిల్, గారి ఆదేశాల మేరకు మొమిన్పేట్, మార్పల్లి, నవాబ్‌పేట్ పోలీస్‌స్టేషన్లలో ఇప్పటికే కేసులు నమోదు చేసి దర్యాప్తు కొనసాగుతుందన్నారు. సోషల్ మీడియా మరియు ఆన్‌లైన్ ప్లాట్‌ఫారమ్‌లను పోలీసులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు కాబట్టి ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించగలరు. పిల్లల భద్రత, రక్షణ కోసం ప్రజల సహకారం కోరుకుంటున్నాము. ఎవరికైనా ఇలాంటి కంటెంట్ అందితే, వెంటనే తొలగించి, సమీపంలోని పోలీస్ స్టేషన్ లేదా 1930 నెంబర్ గాని ఫోన్ చేసి సమాచారం అందించాలని సిఐ వెంకట్ అన్నారు.

### చట్టబద్ధ,రాజ్యాంగబద్ధ సంస్థల నిర్వీర్యాన్ని వ్యతిరేకించండి.సిపిఎం..జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్..



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. చట్టబద్ధ,రాజ్యాంగబద్ధ సంస్థల నిర్వీర్యానికి పాల్పడుతున్న బీజేపీ విధానాలను దేశ ప్రజలు ముక్తకంఠంతో వ్యతిరేకించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మైపాల్ ప్రజలకు పిలుపునిచ్చారు.కేంద్ర కమిటీ పిలుపు మేరకు బీహార్ రాష్ట్రంలో ఓటర్ సవరణ జాబితాకు వ్యతిరేకంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎన్నెపల్లి చౌరస్తా అంబేద్కర్ బొమ్మ దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలో ఎన్నికలు సమీపిస్తున్న సందర్బంగా అర్హులైన 65 లక్షల మంది ఓటర్లను ఓటరు జాబితా నుండి తొలగించడాన్ని ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. కుల, మత ప్రాతిపదికగా ఓటర్ల తొలగింపు రాజ్యాంగ వ్యతిరేకమన్నారు.బీహార్ రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలుగా నివాసం ఉంటూ, స్థానికంగా ఉపాధి పొందుతున్న ప్రజలను ఓటరు జాబితా నుండి తొలగించడం అన్యాయం అన్నారు. 65 లక్షల మందిని ఓటర్ జాబితా నుండి తొలగించడంపై అత్యున్నత న్యాయస్థానం సైతం అభ్యంతరాలు వ్యక్తం చేసినప్పటికీ, బిజెపి ఎన్నికల కమిషన్ అడ్డం పెట్టుకొని తన నియంతృత్వాన్ని కొనసాగించడం దారుణమన్నారు.బీహార్ రాష్ట్రంలో ప్రజల వ్యతిరేకతను దృష్టి మరల్చడానికి,సమస్యల నుంచి ప్రజలను పక్కదోవ పట్టించడానికి అర్హులైన వారిని ఓటర్ జాబితా నుండి తొలగించడం దుర్మార్గమన్నారు.ఎన్నికల కమిషన్ ను అడ్డుపెట్టుకొని బీజేపీ అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్నదని విమర్శించారు.బిజెపి అధికారం దక్కించుకోవడం కోసం ఎంతకైనా తెగిస్తుంది అని తెలియజేయడానికి ఇది ఒక నిదర్శనం అన్నారు. కొన్ని రాష్ట్రాలలో గవర్నర్ వ్యవస్థను అడ్డం పెట్టుకొని,మరి కొన్ని రాష్ట్రాలలో ఈడీ, సీబీఐ వంటి సంస్థలను అడ్డం పెట్టుకొని తమ విధానాలకు మద్దతు పలకని వారిని తమ మాట వినని, ప్రతిపక్షపాలిత రాష్ట్రాలను, ప్రజాప్రతినిధులను వేధించడం పరిపాటిగా మారిందని విమర్శించారు.అధికార నిలుపుదల కోసం చట్టబద్ధ, రాజ్యాంగబద్ధ సంస్థలను అడ్డం పెట్టుకుని అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ చర్యలను ప్రజలందరూ వ్యతిరేకించాలన్నారు. చట్టబద్ధ రాజ్యాంగబద్ధ సంస్థలలోకి రాజకీయ ప్రమేయాన్ని జొప్పించి వ్యవస్థలు నిర్వీర్యానికి పాల్పడుతున్న బిజెపి విధానాలను దేశమంతా ఖండించకపోతే, భవిష్యత్తులో అన్ని రాష్ట్రాలలో ఇవే పరిస్థితిలో తలెత్తుతాయని హెచ్చరించారు. బిజెపి అనుసరిస్తున్నటువంటి నియంత్రత్వాలకు వ్యతిరేకంగా, భారత రాజ్యాంగం ప్రసాదించిన ఓటు హక్కు పరిరక్షణ కోసం ప్రజలు ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పి రామకృష్ణ బుగ్గయ్య సుదర్శన్ నవీన్ ఉప్పలి మల్కయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు నిర్వహించిన ముదిరాజ్ నేతలు




కుత్బుల్లాపూర్, ఆగస్టు 08, ( సత్యమేవ జయతే )కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం చౌరస్తాలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పండుగ సాయన్న జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... తెలంగాణ రాబిన్ హుడ్ గా ప్రజా వీరుడుగా ఆయనను కీర్తించారనీ గుర్తు చేస్తూ పండుగ సాయన్న పేద ప్రజల కోసం నిలబడి ఆధిపత్య వర్గాలపై యుద్ధం చేశారన్నారు.భారత స్వతంత్ర ఉద్యమ కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాటు ఉద్యమాల్లో ఆయన పోరాటం ఒక చరిత్ర, అంతేకాకుండా ఆనాడు బహుజనుల ఐక్యత అభివృద్ధికై పండుగ సాయన్న ఆధ్వర్యంలో సహపంక్తి భోజన కార్యక్రమాల వంటివి ఏర్పాటు చేసి బహుజన పేద ప్రజల ఆకలిని తీర్చారన్నారు. ఆయన 38 ఏళ్ళ జీవిత చరిత్రను పాఠ్య పుస్తకాలలో చేర్చి రాబోవు తరాలకు ఆయన చరిత్రను తెలియజేయాలన్నారు. పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించి, ఆయన విగ్రహాల ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు దొంతుల రమేష్ ముదిరాజ్ , ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు సుగ్రీవుడు ముదిరాజ్ , కార్యదర్శి బక్కని పాండురంగం ముదిరాజ్, ఎన్.ఎం.ఆర్ యువసేన కుత్బుల్లాపూర్ అధ్యక్షులు పుట్టి శివ ముదిరాజ్ , ముదిరాజ్ యువ నాయకులు విష్ణువర్ధన్ ముదిరాజ్ , కిష్టయ్య ముదిరాజ్, భూపేష్ ముదిరాజ్, గోపాల్ ముదిరాజ్, సంజయ్ ముదిరాజ్, కార్తీక్ ముదిరాజ్, దత్తు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 11వ తేదీన జాతీయ నులిపురుగుల నివారణ దినం...

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె.లలితా దేవి...

. సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...జిల్లాలోని 1 నుండి 19 సంవత్సరాల వయసు గల 2,34,632 మంది బాలబాలికలు అందరికీ పాఠశాలలు, కళాశాలలు మరియు అంగన్ వాడి కేంద్రాలలో చదువుతున్నటువంటి విద్యార్థులకు మరియు బడికి వెళ్ళని పిల్లలకు కూడా 1 నుండి 19 సంవత్సరాల వయస్సు గల వారందరికీ నులిపురుగు నిర్మూలన టాబ్లెట్ ఆల్బెండజోల్ మాత్రను వేయడం జరుగుతుందని తెలిపారు. వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాఠశాలలు , కళాశాలలు మరియు అంగన్వాడి కేంద్రాలలో ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుంది.

కనుక 19 సంవత్సరాల వయసులోపు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు వేసే విధంగా పాఠశాల ఉపాధ్యాయులు లేదా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని కోరారు.

ఆగస్టు 11న ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోకుండా తప్పిపోయిన వాళ్లకు ఆగస్టు 18 వ తేదీన మాత్రలు వేయడం జరుగుతుంది.

సాధారణంగా నులిపురుగులు మానవ శరీరంలోకి కలుషితమైన ఆహారము, అపరిశుభ్రమైన చేతులు ద్వారా చేరుతాయి.

నులి పురుగులు కలిగిన పిల్లలలో రక్తహీనత, అలసట, బుద్ధి మాంద్యం, శారీరక,మానసిక ఎదుగుదల లోపించడం వంటి లక్షణాలు కనిపిస్తాయి కాబట్టి పిల్లలు చదువులలో వెనుకబడే



అవకాశం ఉంటుంది.

పిల్లలలో ఎదుగుదల లేకుండా ఇబ్బంది పడే పిల్లలకు నులిపురుగు నివారణ మాత్ర ఆల్బెండజోల్ అనేది ఒక శక్తి మాదిరిగా పనిచేసి నులి పురుగులను నివారించి వాళ్లు తీసుకున్న ఆహార మొత్తం శరీరానికి పట్టేలా సహాయపడుతుంది.

కనుక పిల్లలు బలంగా మరియు శక్తివంతంగా తయారవుతారు.

ఆటలలో మరియు చదువులో చురుకుగా ఉంటారు.

కాబట్టి వైద్య సిబ్బంది, వైద్యులు నిర్దేశించిన మోతాదు మేరకు పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుంది.

సమాజంలో ప్రతి ఒక్కరూ కూడా పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వల్ల ఇటువంటి వ్యాధులు దరి చేరకుండా జాగ్రత్త వహించవచ్చు.

ముఖ్యంగా భోజనానికి ముందు మలవిసర్జన తర్వాత సబ్బుతో చేతులు కడుక్కోవడం ద్వారా నులిపురుగులు వ్యాప్తి చెందకుండా అడ్డుకోవచ్చు.

గత అనేక సంవత్సరాలుగా ఎటువంటి దుష్పరిణామాలు లేకుండా మనము నులిపురుగుల నివారణ కార్యక్రమము జరుపు కుంటున్నాం.

కాబట్టి నాయకులు, ప్రజా ప్రతినిధులు, పిల్లల తల్లిదండ్రులు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించాలని కోరడమైనది..

# స్వతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి.

### జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన కలెక్టర్. ప్రతిక్ జైన్.

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్సు హాలు నందు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై జిల్లా అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అధికారులు సమన్వయంతో పనిచేస్తూ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలన్నారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్నామని అందుకనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచించారు. వేడుకలకు వచ్చే అతిథికి పోలీసు గౌరవ వందనంతో పాటు వేడుకలలో పోలిసు బందోబస్త్ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ తెలిపారు.వేడుకల సందర్భంగా విద్యుత్ అంతరాయం కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలకు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.




అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై సంబంధిత శాఖల అధికారులు స్టాళ్లను ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఆరోగ్య, అగ్నిమాపక సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆయన తెలిపారు.

ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ లు లింగ్యా నాయక్, ఎం.సుధీర్, జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్, అడిషనల్ ఎస్పి మురలీధర్, ఆర్డిఓ వాసుచంద్ర,జిల్లా అధికారులు పాల్గొన్నారు..

## ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు బూతుస్థాయి ఏజెంట్లు తప్పనిసరి..

### ఏజెంట్ల నియామకం ఆగస్టు 14 లోపు పూర్తి చేయాలి..

### వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్.

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా .. వికారాబాద్ జిల్లాలో ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించేందుకు పోలింగ్ కేంద్రాలకు బూతు స్థాయి ఏజెంట్లను తప్పని సరిగా నియమించాలని సూచించారు.

శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ లో పోలింగ్ స్టేషన్ ల హేతుబద్ధీకరణకు సన్నాహాలు, కొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటు తో పాటు భవనాల గుర్తింపు తదితర అంశాలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజకీయ పార్టీలనుద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో బూతు స్థాయి ఏజెంట్ల ప్రాధాన్యత ఎంతో అవసరమని, వంద శాతం ఏజెట్ల నియామకానికి ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఏజెంట్ల నియామకం ఆగస్టు 14 లోపు పూర్తి చేయాలన్నారు. పోలింగ్ కేంద్రంలో 1200 మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉ ఒడకూడదనే నిబంధనల మేరకు ఎన్నిక కమిషన్ అనుమతి మేరకు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయవలసి ఉంటుందని ఆయన తెలిపారు. జిల్లాలో 118 పోలింగ్ కేంద్రాలలో 1200 కు



పైగా ఓటర్లు ఉన్నట్లుగా గుర్తించి సిద్ధంగా ఉంచినట్లు కలెక్టర్ తెలిపారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు చేసుకునే విధంగా ప్రజలకు చేరే విధంగా చూడాలని కలెక్టర్ సూచించారు. 100 సంవత్సరాలు పూర్తయిన ఓటర్లను గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కుటుంబంలోని ఓటర్లు ఒకే పోలింగ్ కేంద్రంలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని రాజకీయ పార్టీల ప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఓటరు జాబితాలో మార్పులు, చేర్పులు, ఏవైనా సందేహాలు, డూప్లికేట్ ఓటర్ల వివరాలతో పాటు 4 నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లాలని కలెక్టర్ సూచించారు.

ఈ సమావేశంలో ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ నేమత్ అలీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఏడి రామి రెడ్డి, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు..

## పెండింగ్ లో ఉన్న ఎస్సీ ఎస్టీ కేసుల బాధితుల కాంపోజిషన్ పెండింగ్ డబ్బులు విడుదల చేయాలి. కెవిపిఎస్..




సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా. వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్ కెవిపిఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎస్సి,ఎస్టి కేసుల బాధితుల కాంపోజిషన్ పెండింగ్ డబ్బులుఇవ్వాలి అని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగాకుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం)కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి.మల్కయ్య మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలోని ఎస్సీ,ఎస్టీ కేసుల కాంపోజిషన్ పెండింగ్ డబ్బులు రాక బాధితులు ఆర్థికపరమైన సమస్యలు ఎదుర్కొనడం జరుగుతుంది. ఎస్సీ,ఎస్టీ కేసులో బాధితులు చార్జి చార్జి సీటు వేసినా కూడా ఇప్పటివరకు కాంపోజిషన్ బిల్లులు రాక బాధితులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. తక్షణమే ప్రభుత్వము ఎస్సీ ఎస్టీ బాధితుల కాంపొజిషన్ బిల్లులో వెంటనే విడుదల చేయాలని కెవిపిఎస్ ప్రజాసంఘాల ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఆర్ నవీన్ కుమార్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు బుగ్గప్ప, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామకృష్ణ,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎన్ సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా బాధ్యతలు చేపట్టిన మంగీలాల్...



సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా.. శుక్రవారం కలెక్టరేట్ లో వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారి మంగీలాల్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ను పూల బొకే తో మర్యాదపూర్వకంగా కలిశారు. మంగీలాల్ వరంగల్ హనుమకొండ జిల్లాలో డిప్యూటీ కలెక్టర్ గా పనిచేసిన ఆయన వికారాబాద్ జిల్లా రెవెన్యూ అధికారిగా బదిలీపై వచ్చారు...

## జడ్చర్లకు నవోదయ విద్యాలయం మంజూరు. నవోదయ మంజూరు కు డీకే అరుణ సహకారం. ఎంపీ కి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి కృతజ్ఞతలు



नवोदय विद्यालय समिति
शिक्षा मंत्रालय
(स्कूल शिक्षा एवं साक्षरता विभाग)
भारत सरकार
बी-१५, संस्थानिक क्षेत्र, सेक्टर-६२
नोएडा - २०१३०७ (उत्तरप्रदेश)
वेबसाइट - www.navodaya.gov.in

Navodaya Vidyalaya Samiti
Ministry of Education
(Dept. of School Education & Literacy)
Government of India
B-15, Institutional Area, Sector-62
Noida - 201307 (Uttar Pradesh)
Website - www.navodaya.gov.in

F. No. 2-22/2024-NVS(GA)/Mahabubnagar/1285 Dated: 08.08.2025

To

The Chief Secretary,
Govt. of Telangana,
4F - 39, Dr. B. R. Ambedkar Telangana Secretariat,
Hyderabad, Telangana – 500022
cs@telangana.gov.in

**Subject : Opening of Jawahar Navodaya Vidyalaya in Mahabubnagar District of Telangana State – reg.**

Sir,

I am to convey the approval of the Hon'ble Union Minister of Education and Chairperson, Navodaya Vidyalaya Samiti for establishment of Jawahar Navodaya Vidyalaya in **Mahabubnagar** district of Telangana State at the following place subject to the conditions contained in this letter and also as per Inspection Report submitted by the Site Selection Committee.

**Location of the Vidyalaya** — **Name of the District**: **Mahabubnagar (Telangana)**

**Permanent Site**

| | | |
|---|---|---|
| Villages | : | **Peddapally,** |
| Post | : | **Balanagar,** |
| Tehsil | : | **Balanagar,** |
| District | : | **Mahabubnagar,** |
| State | : | **Telangana,** |
| PIN | : | **509 202** |

**Temporary Site**

| | | |
|---|---|---|
| Building Name | : | **Durga Bhai Mahila Sishu Vikas Kendram Building, Old DRDO Office Complex,** |
| Village | : | **Bandamedipally,** |
| Post | : | **Mahabubnagar,** |
| Block | : | **Mahabubnagar,** |
| District | : | **Mahabubnagar,** |
| State | : | **Telangana,** |
| PIN | : | **509 001** |

2. The Jawahar Navodaya Vidyalaya is to be made functional from the Academic Session 2025 – 26 subject to transfer of proposed land for permanent site of JNV, in favour Navodaya Vidyalaya Samiti and after completion of necessary repair works at the offered temporary accommodation & providing the same, free of cost.

***Continue to next page...***

*Page 1 of 3*

సత్యమేవ జయతే-జడ్చర్ల నియోజకవర్గానికి విద్యారంగంలో మరో గర్వకారణమైన అవకాశం లభించింది. మహబూబ్‌నగర్ జిల్లాలో స్థాపించబోయే జవహర్ నవోదయ విద్యాలయం, జడ్చర్ల నియోజకవర్గంలోని పెద్దయిపల్లిలో ఏర్పాటు కానుంది. నవోదయ ను జడ్చర్ల నియోజకవర్గం లోని పెద్దాయిపల్లి లో ఏర్పాటు చేయడానికి సహకరించాలని ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి ఎంపీ డీకే అరుణ గారు సానుకూలంగా స్పందించి మంజూరు లో కీలక పాత్ర పోషించారు.
ఇప్పటికే పెద్దయిపల్లిలో రూ.150 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు కావడం, మహబూబ్‌నగర్ %-% జడ్చర్ల మధ్య ట్రిపుల్ ఐటీ కళాశాల మంజూరు కావడం విద్యా రంగంలో వేగంగా అభివృద్ధి జరుగుతున్నదానికి నిదర్శనం. ఈ సందర్భంగా జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి గారు, కేంద్రాన్ని ఒప్పించేందుకు కృషి చేసిన ఎంపీ గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ ,సి ఎం ఆర్ ఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే టీ రామ్మోహన్ రెడ్డి ..



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. గండిడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని పలు గ్రామాలకు చెందిన 25 మంది లబ్ధిదారులకు రూ.2,502,900/- విలువ గల కళ్యాణ లక్ష్మి%ు%షాదీ ముబారక్ చెక్కులను పరిగి ఎమ్మెల్యే %ు% డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి గారు స్థానిక నాయకులు అధికారులతో కలిసి అందించడం జరిగింది.
అనంతరం మండలంలోని పలు గ్రామాలకు చెందిన 15మంది లబ్ధిదారులకు మంజూరు అయిన రూ.4లక్షల 30 వేల విలువగల సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు.పేదరికంతో బాధపడుతూ.. అనారోగ్యాల బారిన పడుతున్న వారికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించడం ద్వారా ప్రభుత్వం భరోసాగా నిలుస్తున్నదన్నారు.

## స్పీకర్ ప్రసాద్ అన్నకు రాఖీ కట్టిన వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్....



సత్య మే వ జయతే వికారాబాద్ జిల్లా..వికారాబాద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్న తెలంగాణ శాసన సభాపతి (స్పీకర్) మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ వికారాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ గారు ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా రాఖీ పౌర్ణమిని పురస్కరించుకొని ఈరోజు మంజుల రమేష్ గారు స్పీకర్ గారికి రాఖీ కట్టి స్వీట్ తినిపించారు. అన్నగా ఎప్పుడు అండగా ఉంటానని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ గారు మంజుల రమేష్ గారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దీపు, సర్పరాజ్, రంగరాజ్, గొట్టిముక్కుల శ్రీనివాస్, జబ్బర్, వెంకట్, కనక రెడ్డి, కృష్ణారెడ్డి, గంగూలి తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా పండుగ సాయన్న జయంతి.

సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్ నారాయణఖేడ్ లో స్వాతంత్ర సమరయోధుడు, నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు చేసిన యోధుడు
పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకొని శుక్రవారం ఆధ్వర్యంలో స్థానిక కొరవి కృష్ణ స్వామి ముదిరాజ్ చౌక్ వద్ద నారాయణఖేడ్ ముదిరాజు సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారు మాట్లాడుతూ పండుగ సాయన్న భారత స్వతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగుబాట్లు, ఉద్యమాలు ఒక సమాంతర చరిత్ర అని పండుగ సాయన్న ఈ సమాంతర చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగిన వీరుడు అన్నారు. పేదప్రజలకు దానధర్మాలు చేసిన ప్రజా నాయకుడిగా, తెలంగాణ రాబిన్‌హుడ్ గా సుపరిచితుడని కానీ రాబిన్‌హుడ్ లాగా పండుగ సాయన్న కేవలం ధనవంతులను కొట్టి పేదవాళ్లకు పెట్టేవాడన్నారు. సాయన్న 1840 నుంచి 1900 మధ్య కాలానికి చెందినవాడని, అతని తల్లి సాయమ్మ, తండ్రి అనంతయ్య అతను తెలంగాణలోని మహబూబ్ నగర్‌కు దగ్గర నవాబ్‌పేట మండలం, మెరుగోనిపల్లె గ్రామానికి చెందినవాడని అతను గ్రామీణ క్రీడల్లో ఆరితేరినవాడని 20 కేజీల గుండును అవలీలగా ఒక్కచేత్తో లేపే వాడట. ఎద్దులబండిని ఒక్క చేతితో లేపి విసిరేవాడుఅనీ,అతను పేదవర్గాలకు సహాయం చేసే వ్యక్తిగా గుర్తింపు పొందినప్పటికీ ఆధిపత్య వర్గాల వాళ్లు బందిపోటుగా అతనిని చిత్రించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకలితో అలమటించే ప్రజల కోసం సంపన్నుల ఇళ్లపై పడి గోదాములు పగులగొట్టి ధాన్యం బస్తాలు బైటకు తెచ్చి పంచిపెట్టాడు సాయన్న అన్నారు. సొంతంగా ఆయుధాలు తయారుచేసుకుంటు ఒక దళాన్ని ఏర్పాటు



చేసుకున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణఖేడ్ నియోజకవర్గం ముదిరాజ్ నాయకులు ఈ కార్యక్రమంలో సత్యగామ సర్పంచ్ వెంకన్న ముదిరాజ్, ఆర్ పోతనపల్లి సర్పంచ్ కృష్ణ ముదిరాజ్,శ్రీశైలం ముదిరాజ్, బుగుడాల రవి ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, నీతి రామచందర్ ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, అంబదాస్ ముదిరాజ్, బాలు ముదిరాజ్, నర్సింలు ముదిరాజ్, మచ్చేందర్ ముదిరాజ్,కొమ్ము శ్రీనివాస్ ముదిరాజ్, లింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు

# రైతుల పైన ప్రేమ ఉంటే నల్లవాగు లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు సాంక్షన్ చేయించు ఎమ్మెల్యే

సత్య మేవ జయతే. నారాయణ ఖేడ్
సిర్గాపూర్ మండల పరిధిలోని నల్లవాగు జలాశయంలో జలాశయ సామర్థ్యం కంటె దానిలో పూడిక ఎక్కువ అయ్యి నీటి సామర్థ్యం కంటే తక్కువగా నిల్వ ఉంటున్నాయి.
ఈ ప్రాజెక్టు నిర్మించినప్పుడే ఒకసారి ఫుల్ ట్యాంక్ లెవెల్ కి చేరుకొని మరల సగం వరకు వస్తేనే చెరువు చివరి ఆయకట్టు వరకు పంటలు పండుతాయి. కాబట్టి దీనిని గమనించిన గత ప్రభుత్వం గత మాజీ ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి గారు సింగూర్ ప్రాజెక్టు నుండి లిఫ్టు ద్వారా నల్లవాగు ప్రాజెక్టులోకి నీటిని తీసుకువచ్చే ప్రయత్నం చేసి డి పి ఆర్ సాంక్షన్ చేయించి తొమ్మిది లక్షలతో సర్వే చేసి డిపిఆర్ ను సిద్ధం చేశారు.
ఈ ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు గెలిచి రెండు సంవత్సరాలు అవుతున్న డిపిఆర్ రెడీగా ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుని



శాంక్షన్ చేయించలేకపోతున్నాడు.
ఈ దద్దమ్మ తెలివిలేని ఎమ్మెల్యే సంజీవరెడ్డి గారు నల్లవాగు ప్రాజెక్టులో నీటిని నింపే ఆలోచన చేయక ఈ పనిని ఆపేసి.
ఎమ్మెల్యే తుగ్లక్ ఆలోచనలు చేస్తూ ఈ ప్రాజెక్టు నుండి నిజాంసాగర్లోకి నీటిని పంపే విధంగా ప్రతిపాదనను సిద్ధం చేశారు. అయ్యా ఎమ్మెల్యే గారు ఈ ప్రాజెక్టులో నీరే నిలువగా ఉండలేదు అంటే నీవు ప్రాజెక్టును కాలీ చేసే ఆలోచనలు చేస్తున్నావు అంటే నీకు ఈ ప్రాంతం మీద ఈ ప్రాంత రైతుల మీద ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలకు తెలుస్తుంది.ఇప్పటికైనా నువ్వు ఈ ఆలోచన మానేసి పాత డీపీఆర్ను ప్రతిపాదించి ప్రాజెక్టుకు అనుమతులు తీసుకువచ్చి లిఫ్ట్ ద్వారా నల్లవాక్ ప్రాజెక్టును నింపి చివరి ఆయకట్టు వరకు రెండు పంటలకు నీరును అందించే విధంగా కృషి చేయాలి.

# సుంకం అంటే ఏమిటి? ఇది ఒక దేశ ఆర్థిక వ్యవస్థను ఎలా ప్రభావితం చేస్తుంది?

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారతదేశంపై 50 శాతం సుంకాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఇది ప్రపంచంలో ఏ దేశంపైనా అమెరికా విధించిన అత్యధిక సుంకం రేటు. అమెరికా తీసుకున్న ఈ నిర్ణయం భారత ఆర్థిక వ్యవస్థపై పెద్ద ప్రభావాన్ని చూపుతుందని ఆర్థిక నిపుణులు భావిస్తున్నారు. సుంకం అంటే ఏమిటి ? అలాగే ఇది ఒక దేశ ఆర్థిక వ్యవస్థను ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకుందాం.సుంకం అనేది ఒక రకమైన పన్ను. దీనిని ప్రభుత్వం విదేశాల నుండి దిగుమతి చేసుకునే వస్తువులపై విధిస్తుంది. ఒక విదేశీ వస్తువు దేశంలోకి వచ్చినప్పుడు ఈ పన్ను దానిపై విధిస్తారు. దీనివల్ల వస్తువు ఖరీదైనదిగా మారుతుంది. దేశం వెలుపలి నుండి వచ్చే వస్తువులు చౌకగా మారకుండా ఉండటమే సుంకం ఉద్దేశ్యం. తద్వారా దేశీయ మార్కెట్లో సమతుల్యత ఉంటుంది. విదేశీ వస్తువుల సరఫరా ఉండదు.దేశంలో తయారయ్యే ఉత్పత్తులను ప్రోత్సహించడమే సుంకాల ముఖ్య ఉద్దేశ్యం. సుంకాల కారణంగా విదేశీ వస్తువులు ఖరీదైనప్పుడు ప్రజలు దేశంలో తయారయ్యే వస్తువులను కొనడం ప్రారంభిస్తారు. ఇది దేశీయ పరిశ్రమలను బలోపేతం చేస్తుంది. అవి పెరుగుతాయి. ఈ విధానం దేశ అంతర్గత ఆర్థిక వ్యవస్థను రక్షిస్తుంది. ఉపాధి అవకాశాలను కూడా పెంచుతుంది. ఈ విధంగా ప్రభుత్వం తన పరిశ్రమలను విదేశీ పోటీ నుండి రక్షిస్తుంది.
ఒక దేశం సుంకాలు విధించినప్పుడు అది విదేశీ వస్తువుల దిగుమతిని మరింత ఖరీదైనదిగా చేస్తుంది. ఇది ఆ దేశం వాణిజ్య లోటును తగ్గించగలదు. ఎందుకంటే తక్కువ దిగుమతులు అంటే విదేశీ కరెన్సీ ఖర్చు తగ్గుతుంది. కానీ దాని వ్యతిరేక ప్రభావం ఏమిటంటే ఇతర దేశాలు కూడా ప్రతిగా సుంకాలను విధించవచ్చు. అటువంటి పరిస్థితిలో రెండు దేశాల వాణిజ్యం ప్రభావితమవుతుంది. వాణిజ్య యుద్ధం తలెత్తవచ్చు.



భారతదేశంపై విధించిన 50 శాతం సుంకం అమెరికాకు ఎగుమతి చేసే వస్త్రాలు, ఉక్కు, ఫార్మా వంటి రంగాలపై అతిపెద్ద ప్రభావాన్ని చూపుతుంది. ఈ ఉత్పత్తుల ధర అమెరికాలో పెరుగుతుంది. ఇది వాటి డిమాండ్‌ను తగ్గించవచ్చు. ఇది భారతీయ కంపెనీలకు హాని కలిగిస్తుంది. ఉద్యోగాలను కూడా ప్రభావితం చేయవచ్చు. ఎగుమతులు తగ్గడం వల్ల విదేశీ మారక ద్రవ్యం కూడా తగ్గుతుంది. ఇది ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచుతుంది.
దీర్ఘకాలంలో సుంకాల సానుకూల, ప్రతికూల అంశాలు:
దీర్ఘకాలంలో సుంకాలు దేశ ఉత్పత్తి సామర్థ్యాన్ని, స్వయం సమృద్ధిని పెంచుతాయి. అయితే, దానిని అతిగా లేదా తప్పుగా విధించినట్లయితే అది ద్రవ్యోల్బణాన్ని పెంచుతుంది. వినియోగదారులకు సమస్యలను సృష్టిస్తుంది. దీనితో పాటు ప్రపంచ వాణిజ్యంపై నమ్మకం కూడా బలహీనపడవచ్చు. అందువల్ల దేశ ఆర్థిక వ్యవస్థకు ప్రయోజనం చేకూర్చే విధంగా సమతుల్య, వ్యూహాత్మక పద్ధతిలో సుంకాల విధానాన్ని అవలంబించడం ముఖ్యం.

## రాఖీ పండగకి భగ్గుమన్న బంగారం ధరలు.. హైదరాబాద్‌లో తలం ధర ఎంతో తెలుసా?

ట్రైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటున్నాయి. పెరుగుతున్న ప్రపంచ ఉద్రిక్తతలు, బంగారంపై పెట్టుబడిదారుల ఆసక్తి ధరలను ఈ స్థాయికి నెట్టాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వాణిజ్య విధానాలు బంగారం ధరలపై తీవ్ర ప్రభావాన్ని చూపాయి. భారతదేశం, స్విట్జర్లాండ్ నుండి దిగుమతులపై భారీ సుంకాలు విధించారు. ఇది ప్రపంచ వాణిజ్యంలో అస్థిరతను పెంచింది. ఈ సుంకాలు భారతదేశ ఆర్థిక వృద్ధిని ప్రభావితం చేశాయి. రూపాయి విలువ పడిపోయింది. బలహీనమైన రూపాయి బంగారాన్ని మరింత ఖరీదైనదిగా చేస్తోంది. దేశీయ మార్కెట్లో దాని ధరలను పెంచుతుంది. ప్రస్తుతం బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఆగస్ట్ 9వ తేదీన దేశీయంగా బంగారం ధరలు భారీగానే పెరిగాయి. నిన్నటితో పోల్చుకుంటే తులం బంగారంపై ఏకంగా 500 రూపాయలకుపైగా పెరిగింది. ప్రస్తుతం దేశీయంగా 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.1,03,320 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.94,710 వద్ద ఉంది. ఇక వెండి విషయానికొస్తే కిలో సిల్వర్ ధరర 1,16,900 ఉంది.

ఇది కూడా చదవండి: %ూశీర్ ాటటఱఎవ%: పోస్టాఫీసులో సూపర్ స్కీమ్.. రూ.12,500 డిపాజిట్‌తో రూ.70 లక్షలు.. ఎలా?

ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు:
హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,03,320 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.94,710 ఉంది.
చెన్నైలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,03,320 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.94,710 ఉంది.
ముంబైలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,03,320 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.94,710 ఉంది.
ఢిల్లీలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,03,470 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.94,860 ఉంది.
బెంగళూరులో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,03,320 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.94,710 ఉంది.
విజయవాడలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,03,320 ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.94,710 ఉంది.
ఈ రోజుల్లో అనేక దేశాల కేంద్ర బ్యాంకులు, పెద్ద పెట్టుబడిదారులు బంగారాన్ని వేగంగా కొనుగోలు చేస్తున్నారు.

# మహానంది ఆలయంలోని కోనేరు ప్రత్యేకత.. రహస్యాన్ని తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు..

దేవస్థానం వెనుక వైపు ఉన్న నల్లమల కొండల నుంచి వచ్చే నీరు ఆలయ గర్భగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కిందనుండి నుంచి నీరుగా ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి, అక్కడి నుంచి బ్రహ్మ, విష్ణు గుండం కొనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలకు నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా మహానంది క్షేత్రంలో ఎక్కడైన పది అడుగుల లోతులోనే నీటి ఊటలు పడటం విశేషం. %ూాఅసష్త్రతీఖ ూతీఖుఅవంష్త్ర%: మహానంది ఆలయంలోని కోనేరు ప్రత్యేకత.. రహస్యాన్ని తెలుసుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు..కర్నూలు, అక్టోబర్06బీ శైవ క్షేత్రాలలో అత్యంత ప్రసిద్ధి చెందిన మహానంది ఆలయ కోనేరు పై ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనలు జరుగుతున్నాయి ఏ సీజన్ అయినా సరే ఒకే లెవెల్లో కొన్ని వందల దశాబ్దాల నుంచి నీటి ప్రవాహంలో ఏమాత్రం తేడా లేదు నీరు కూడా స్వచ్ఛంగా ఉండటం, కొన్ని వందల ఎకరాలకు నీరు లభిస్తుండటం, నీటి దారులు ఎక్కడి నుంచి వస్తున్నాయో కూడా తెలియకపోవడం ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది అందుకే మహానంది కోనేరులో స్నానం ఆచరించేందుకు దేశం నలుమూలల నుంచి భక్తులు తరలి వస్తున్నారు

శ్రీ మహానంది క్షేత్రంలో ఎండాకాలం అయిన వాన కాలం అయిన ఏ కాలం అయిన నీటి ప్రవాహం ఒకే విధంగా ఉబ్ వుండటం ఇక్కడ విశేషం.అందుకే ఈ ఆలయానికి తీర్థ క్షేత్రం అని పేరు కలదు. ఈ క్షేత్రంలోని నీరు ఐదుదారలుగా నితగయ ప్రవహిస్తూ ఉంటుందని స్కందపురాణంలో చెప్పినట్లు ప్రదాన అర్చకులు చెబుతున్నారు.క్షేత్రంలోని కోనేరులో స్నానం చేస్తే అహ్లాదంతో పాటు అనారోగ్యాలు కూడా తొలిగి పోతాయని ప్రచారం కూడా స్థానికంగా పెద్ద ప్రచారం జరుగుతుంది.

దేవస్థానం వెనుక వైపు ఉన్న నల్లమల కొండల నుంచి వచ్చే నీరు ఆలయ గర్భగుడిలోని శ్రీ మహానందీశ్వర స్వామి విగ్రహం కిందనుండి నుంచి నీరుగా ప్రవహిస్తూ రుద్రగుండం కొనేరులోకి, అక్కడి నుంచి బ్రహ్మ, విష్ణు గుండం కొనేరులోకి ఆ తర్వాత మహానంది చుట్టుప్రక్కల గల వందల ఎకరాల పంటపొలాలకు నీరు ప్రవహిస్తుంది. అంతే కాకుండా మహానంది క్షేత్రంలో ఎక్కడైన పది అడుగుల లోతులోనే నీటి ఊటలు పడటం విశేషం. ఈ నీరు ఎక్కడి నుంచి వస్తుంది ,ఎలా వస్తుంది అనే విషయం ఇప్పటికీ రహస్యంగా ఇక్కడి ప్రాంత ప్రజలు చెప్పుకుంటుంటారు.ఎక్కడి నుంచి ఈ ప్రవాహం మొదలౌతుంది అని తెలుసుకోడాని అనేక మంది అనేక ప్రయత్నాలు చేశారు కాని ఎలాంటి ఆధారాలు ఇప్పటి వరకి లభించలేదు.ఇరవై రెండు సంవత్సరాల క్రితం ప్రముఖ ఛానల్ అయిన నేషనల్ జియోగ్రాఫి ఛానల్ వారు నీటి రహస్యం ఛేధించడానికి ప్రయత్నించి విఫలం అయ్యారని తెలుస్తుంది.


కోనేరులలో ఉండే నీరు ఎంతో స్వచ్ఛంగా ఉండటంతో పాటు నీటిలో ఔషదగుణాలు కూడా ఉన్నాయనేది చరిత్రకారులు చెబుతున్న మాట.నీటిలో నుంచి చూస్తే క్రింద ఉన్న ఇసుక రాళ్ళు స్పష్టంగా కనిపిస్తూండటం ఇక్కడ గమనించ వచ్చు.ఈ నీళ్ళలో భక్తుల అభరణాలు మిస్ అయిన సందర్భాలలో ఆలయ సిబ్బంది కొద్ది నిమిషాల్లో నీటిలో గుర్తించి బాదితులకు ఇచ్చే వారు.


నల్లమల అటవి ప్రకృతి అందాల మద్య ఎంతో అహ్లాదకరమైన వాతావరణంలో ఉన్న ఈ దేవాలయం సందర్శించడానికి అనేక మంది భక్తులు నిత్యం వస్తూ ఉంటారు.మహానంది క్షేత్రంకు ఎపి తెలంగాణ తో పాటు మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు నుంచి భక్తులు అనేక మంది నిత్యం వస్తూ ఉంటారు.క్షేత్రంకు రావటానికి నంద్యాల,కర్నూలు నుంచి బస్సు సౌకర్యం ఉండటంతో క్షేత్రంకు భక్తుల రద్దీ పెరుగుతుంది.



# ఇంట్లో ఈ వస్తువులు ఉన్నాయా.? వెంటనే తీసి బయట పడేయండి..







ఇంట్లో కొన్ని వస్తువులు పెట్టుకుంటే ఎలాగైతే వాస్తు దోషాల నివారణ జరుగుతుందో, అలాగే కొన్ని వస్తువులు ఉంటే కష్టాలు ఎదుర్కోక తప్పదని వాస్తు పండితులు చెబుతున్నార. కొన్ని వస్తువుల వల్ల ఇంట్లో కుటుంబ సభ్యుల్లో సఖ్యత తగ్గడం, నిత్యం ఏదో ఒక గొడవ, మానసిక ఆనందం దూరమవడం వంటి సమస్యలు వెంటాడుతాయని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఇంట్లో ఉంచకూడని ఆ వస్తువులు ఏంటి.? వాటి వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయో

ఇంట్లో ఉండే వారు మానసిక, శారీరక ఆరోగ్యంపై వాస్తు ప్రభావం చూపుతుందని నమ్మేవారు మనలో చాలా మంది ఉంటార. వాస్తు శాస్త్రంలో ఇలాంటి ఎన్నో విషయాలను ప్రస్తావించారు. అయితే వాస్తు అనేది కేవలం ఇంటి నిర్మాణంలోనే కాకుండా ఇంట్లో ఉండే వస్తువుల విషయంలోనూ ఉంటుందని వాస్తు నిపుణులు చెబుతున్నారు.ఇంట్లో కొన్ని వస్తువులు పెట్టుకుంటే ఎలాగైతే వాస్తు దోషాల నివారణ జరుగుతుందో, అలాగే కొన్ని వస్తువులు ఉంటే కష్టాలు ఎదుర్కోక తప్పదని వాస్తు పండితులు చెబుతున్నార. కొన్ని వస్తువుల వల్ల ఇంట్లో కుటుంబ సభ్యుల్లో సఖ్యత తగ్గడం, నిత్యం ఏదో ఒక గొడవ, మానసిక ఆనందం దూరమవడం వంటి సమస్యలు వెంటాడుతాయని హెచ్చరిస్తున్నారు. ఇంతకీ ఇంట్లో ఉంచకూడని ఆ వస్తువులు ఏంటి.? వాటి వల్ల ఎలాంటి నష్టాలు కలుగుతాయో ఇప్పుడు చూద్దాంమనలో చాలా మంది ఇంట్లో విరిగిన దేవుని విగ్రహాలను అలాగే ఉంచుతాం. పూజా గది వరకు అయితే తొలగిస్తుండొచ్చు కానీ. హాల్లో గోడకు వేసే దేవుడి సీనరీలకు గురించి పెద్దగా పట్టించుకోరు. అవి ఎలాగైనా పట్టించుకోము. అయితే దేవతా రూపాలున్నా ఓ విగ్రహం కానీ, ఫొటోలు చిరిగినా.. విరిగినా వెంటనే తొలగించాలని చెబుతున్నారు. ఇలాంటి వాటిని ఇంట్లో పెట్టుకుంటే ఆర్థిక సమస్యలు వెంటాడుతాయని చెబుతున్నారు.పాత న్యూస్ పేపర్లు ఇంట్లో ఉండడం సర్వ సాధారణమైన విషయం. అయితే లెక్కకు మించి పేపర్ కుప్పను ఎట్టి పరిస్థితుల్లో ఇంట్లో ఉంచుకోకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఎప్పటి పత్రికలను అప్పుడు అమ్మేయాలని చెబుతున్నారు. దుమ్ముధూళితో పేరుకుపోయిన న్యూస్ పేపర్స్ ఇంట్లో నెగిటివ్ ఎనర్జీకి కారణమవుతుందని చెబుతున్నారు.చూడ్డానికి వెరైటీగా ఉంటుందని కొందరు ఇంట్లో బ్రహమ్మజెముడు లాంటి ముళ్ల మొక్కను పెంచుకుంటుంటారు. అయితే ఇది ఏమాత్రం మంచిది కాదని, ఇలాంటి మొక్కలు ఇంట్లో ఉంటే వెంటనే తొలగించాలని వాస్తు పండితులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా ఇంటి లోపల ఇలాంటి మొక్కలు పెంచితే.. జీవితంలో ప్రతికూల పరిస్థితులు ఎదుర్కోక తప్పదని చెబుతున్నారు.

ఇక వాస్తు శాస్త్ర ప్రకారం ఇంట్లో విరిగిన తాళాన్ని ఉంచుకోకూడదని వాస్తు నిపుణులు చెబుతున్నారు. ఇలా పనిచేయని, విరిపోయిన తాళం ఇంట్లో ఉంటే.. జీవితంలో సమస్యలు, అడ్డంకులు ఏర్పడుతాయని, కెరీర్‌కు ఆటంకం ఏర్పడుతుందని చెబుతున్నారు.

ఇక ఇంట్లో ఎట్టి పరిస్థితుల్లో పనిచేయని గడియారం ఉంచకూడదని నిపుణులు చెబుతున్నారు. ఆగిపోయిన వాచ్ నిశ్చలతకు చిహ్నంగా పరిగణిస్తారు. కాబట్టి ఇంట్లో ఉన్న ప్రతీ గడియారం కచ్చితంగా నడిచేలా చూసుకోవాలని వాస్తు నిపుణులు చెబుతున్నారు.

నోట్: పైన తెలిపిన విషయాలు వాస్తు శాస్త్రాలు, కొందరు వాస్తు నిపుణులు చెప్పిన అభిప్రాయాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటికి ఎలాంటి శాస్త్రీయ ఆధారాలకు సంబంధించి

# తెలంగాణ దేవుళ్లకు ఐటీ షాక్.. కొమురవెల్లి మల్లన్న సహా పలు ప్రముఖ దేవాలయాలకు నోటీసులు







తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ నోటీసులు పంపించింది. ఈ జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి తొలి స్థానంలో ఉన్నారు. రూ. 8 కోట్ల ట్యాక్స్ కట్టాలని, సకాలంలో పన్ను కట్టనందువల్ల మరో రూ. 3 కోట్ల జరిమానా కూడా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు.తెలంగాణ దేవుళ్లకు ఐటీ అధికారులు షాక్ ఇచ్చారు. అదేంటి దేవుళ్లకు ఐటి షాక్ ఏంటని పరేషాన్ అవుతున్నారా.. నిజమే తెలంగాణలో ప్రముఖ దేవులందరికి ఐటి శాఖ నోటీసులు ఇచ్చింది. దీంతో ఒక్కసారిగా రాష్ట్రంలో దేవుళ్ళకే ఐటీ నోటీసులు అన్న చర్చ ప్రారంభమైంది.

ఆదాయపు పన్ను కట్టాలంటూ ఆలయాలకు ఐటీ నోటీసులు ఇవ్వటంతో సంచలనం గా మారింది. ప్రముఖ దేవస్థానం కొమురవెల్లి మల్లన్నకు రూ.11 కోట్లు కట్టాలంటు ఐటీ శాఖ నోటీసులు ఇచ్చింది. కొమురెల్లి మల్లన్న దేవాలయానికి కాదు తెలంగాణలో దక్షిణ కాశీగా వెలుగొందుతున్న వేములవాడ రాజన్న టెంపుల్ తో పాటు చదువుల నిలయమైన బాసర సరస్వతి ఆలయానికి సైతం నోటీసులు పంపింది ఆదాయపన్ను శాఖ.

**దేవాలయా లే టార్గెట్**

తెలంగాణలోని పలు ప్రముఖ దేవాలయాలకు ఆదాయపు పన్ను శాఖ నోటీసులు జారీ చేసింది. ఆదాయపు పన్ను కట్టాలంటూ నోటీసులు పంపించింది. ఈ జాబితాలో కొమురవెల్లి మల్లన్న స్వామి తొలి స్థానంలో ఉన్నారు. రూ. 8 కోట్ల ట్యాక్స్ కట్టాలని, సకాలంలో పన్ను కట్టనందువల్ల మరో రూ. 3 కోట్ల జరిమానా కూడా చెల్లించాలని నోటీసుల్లో పేర్కొన్నారు. వేములవాడ రాజన్న, బాసరలోని సరస్వతి అమ్మవారి ఆలయంతో పాటు ఇంకా పలు దేవాలయాలకు కూడా నోటీసులు అందాయి.మరోవైపు ఆలయాలకు ఐటీ నోటీసులు అందడంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యాపార సంస్థలు, వ్యక్తుల విషయంలో వ్యవహరించినట్టు ఆలయాలపై కఠిన వైఖరిని అవలంభించడం సమంజసం కాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు.

# కుజ దోష నివారణకు మంగళవారం ఉపవాస దీక్ష, పూజ విధానం ఏమిటంటే?



ఎవరైనా కుజ దోషంతో బాధపడుతున్నట్లయితే.. దోష నివారణకు మంగళవారం ఉపవాసం ఉండడం వలన ప్రయోజనకరంగా ఉంటుందని నమ్ముతారు. హనుమంతుడిని నిష్టతో పూజిస్తే మంగళ దోషం తొలగిపోతుంది. ఎవరి ఇంట్లోనైనా ఆర్థిక సంక్షోభం తలెత్తినా.. అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా మంగళవారం ఉపవాసం ఉండాలి. ఉపవాసం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. మంగళవారం ఉపవాసం ఉండటం వల్ల వైవాహిక జీవితంలోని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది.మంగళవారం హనుమంతుడికి అంకితం చేయబడింది. ఈ రోజున ఉపవాసం, పూజలు చేయడం ద్వారావ్ బజరంగబలి ఆశీర్వాదం పొందవచ్చు అని భక్తుల నమ్మకం. ప్రతిరోజూ హనుమంతుడిని పూజించినప్పటికీ, మంగళవారం రోజున చేసే హనుమంతుని ఆరాధనకు ప్రత్యేక ప్రాముఖ్యత ఉంది. శనిదోషం ఉన్నవారు మంగళవారం ఉపవాసం ఉంటే శనిదోషం తొలగిపోతుందని విశ్వాసం.

**మంగళవారం ఉపవాసం వల్ల కలిగే ప్రయోజనాలు**

ఎవరైనా కుజ దోషంతో బాధపడుతున్నట్లయితే.. దోష నివారణకు మంగళవారం ఉపవాసం ఉండడం వలన ప్రయోజనకరంగా ఉంటుందని నమ్ముతారు. హనుమంతుడిని నిష్టతో పూజిస్తే మంగళ దోషం తొలగిపోతుంది. ఎవరి ఇంట్లోనైనా ఆర్థిక సంక్షోభం తలెత్తినా.. అప్పుల భారంతో ఇబ్బందులు పడుతున్నా మంగళవారం ఉపవాసం ఉండాలి. ఉపవాసం చేయడం వల్ల ఆర్థిక సమస్యలు దూరమవుతాయి. మంగళవారం ఉపవాసం ఉండటం వల్ల వైవాహిక జీవితంలోని సమస్యల నుండి ఉపశమనం లభిస్తుంది. హనుమంతుడిని సంకట మోచనుడు అని పిలుస్తారు. అందుకే మంగళవారం హనుమంతుడిని పూజించి ఉపవాసాన్ని పాటించడం ద్వారా అన్ని రకాల కష్టాలు తొలగిపోతాయని విశ్వాసం.

**ఉపవాస దీక్ష ఎలా చేపట్టాలంటే**

ఏ నెలలోనైనా శుక్ల పక్షంలోని మొదటి మంగళవారం నుండి మంగళవారం ఉపవాస దీక్ష ప్రారంభించవచ్చు, 21 రోజుల పాటు ఉపవాసం చేయడం అత్యంత ఫలవంతం. 21 రోజుల పాటు ఉపవాసం ఉండటం వల్ల కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారు. మంగళవారం రోజున హనుమాన్ చాలీసా పఠించడం శుభప్రదంగా పరిగణించబడుతుంది. అంతేకాదు మంగళవారం నాడు బజరంగ బాన్, సుందర కాండను పఠించడం కూడా శుభప్రదంగా పరిగణించబడుతుంది.

**మంగళవారం పూజ విధానం ఏమిటి?**

మంగళవారం రోజున బ్రహ్మ ముహూర్తంలో నిద్రలేచి స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం సమర్పించి ఉపవాస దీక్ష మొదలు పెట్టండి. ఇంటి ఈశాన్య మూలలో ఒక పీఠాన్ని ఎర్రటి వస్త్రాన్ని పరచి, హనుమంతుడి చిత్రాన్ని ఉంచాలి. హనుమంతునితో పాటు సీతారాములను పూజించడం ద్వారా ఎవరైనా ఉపవాస ఫలితాలు త్వరగా పొందుతారు. నైవేద్యంలో భాగంగా బూందీ లడ్డూలను నైవేద్యంగా సమర్పించాలి. నైవేద్యం పెట్టె ఆహారంలో తులసి ఆకులను వేయడం అత్యంత ఫలవంతం.

బజరంగ బలికి తులసి ఆకులంటే చాలా ఇష్టమని విశ్వాసం. పూజ సమయంలో సింధూరాన్ని సమర్పించండి. అంతేకాదు పూజలో బజరంగ బలికి ఎర్రటి పువ్వులు సమర్పించండి. పూజ సమయంలో హనుమాన్ చాలీసా తప్పకుండా చదవండి. పూజ చేసి, ఆరతి ఇచ్చి అనంతరం అందరికీ ప్రసాదం పంచిపెట్టండి. సాయంత్రం కూడా మరోసారి బజరంగబలిని పూజించి, ఆరతి ఇచ్చి తర్వాత సాయంత్రం స్వీట్ తో కూడిన భోజనం చేయవచ్చు.

మరిన్ని ఆధ్యాత్మిక వార్తల కోసం ఇక్కడ క్లిక్ చేయండి..

గమనిక: పైన పేర్కొన్న అంశాలను మత గ్రంథాల ఆధారంగా ప్రజల సాధారణ ఆసక్తులను దృష్టిలో ఉంచుకుని ఇవ్వడం జరిగింది. దీనిని టీవీ9 తెలుగు ధృవీకరించడం లేదు.

## ఎడిటోరియల్

# పిల్లలు పుస్తకాలు ఎందుకు చదవాలి?

పాఠాలు చదవడానికే సమయం చాలడం లేదు. ఇతర పుస్తకాలు చదవడానికి సమయం ఎక్కడ ఉంది? పిల్లలు చదివేది కథల పుస్తకాలే కదా! కథల్లో ఏముంది కాలక్షేమం చేయడానికి తప్ప. ఇది చాలామంది తల్లిదండ్రుల, టీచర్ల అభిప్రాయం. ఈ అభిప్రాయమే పిల్లల భవిష్యత్తును దేశాభివృద్ధిని దెబ్బతీస్తున్నది. ఎందులోనూ నైపుణ్యంలేని వ్యక్తుల్ని తయారు చేసి ఈ విద్యా వ్యవస్థ మానవ వనరుల్ని వృధా చేస్తున్నది. ఈ విషయాల గురించి లోతుగా పరిశీలిద్దాం.అక్షరాలు వచ్చిన వాళ్లంతా విద్యావంతులు కాదు. విశాల ప్రపంచాన్ని మానవ సమాజాన్ని ఎవరు అర్థం చేసుకుంటారో వాళ్లే నిజమైన విద్యావంతులు. అలాంటి విశాల ప్రపంచం పుస్తకాలు చదవడం ద్వారా మాత్రమే అర్థమవుతుంది. వేల సంవత్సరాలుగా మనుషులు సంపాదించిన జ్ఞాన సంపద పుస్తకాలలో నిక్షిప్తమై ఉంది. ఆ సంపద ఎవరికి వారు స్వయంగా తవ్వి తీసుకోవాలి. ఎవరూ సహాయం చేసేవారు ఉండరు. మరి పాఠ్యపుస్తకాలలో ఉన్నది ఏమిటి? అది చాలదా? పాఠ్య పుస్తకాలలో ఉన్నది సముద్రంలో నీటి బొట్టంత. బడిలో చదువు టీచర్ పిల్లల చేయి పట్టుకొని నడక నేర్పడం లాంటిది. ఎల్లకాలం వెంట ఉ ండి చేయి పట్టుకుని నడిపించేవారు ఉండరు. తనకు తాను నడవగలగాలి, పరుగెత్తాలి. పాఠ్యపుస్తకాలు చదివి పరీక్షలు రాయడం ఊపిరి బిగబట్టి 100 మీటర్ల పరుగు పందెంలో పాల్గొనడం లాంటిది. ఇది చాలదు. జీవిత కాలం ప్రశాంతంగా పరుగు తీయాలి. వివిధ రకాల పుస్తకాలు ఇందుకోసం చదవాలి.తెలివిగల తల్లిదండ్రులు తమ బిడ్డలకు పాఠ్యపుస్తకాలతో పాటు ఇతర పుస్తకాలు చదవమని ప్రోత్సహిస్తారు. రకరకాల పుస్తకాలు తెచ్చి పిల్లలకు ఇస్తారు. పిల్లల బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తారు. అజ్ఞానులు పాఠ్యపుస్తకాలు తప్ప ఇతర పుస్తకాలు చదవకుండా కాపలా కాస్తారు. తమ బిడ్డల భవిష్యత్తుకు అడ్డుకట్టలు వేస్తారు. పసితనం నుండి ఇతర పుస్తకాలు చదివే పిల్లలతో పాఠ్యపుస్తకాలకే పరిమితమైన పిల్లలు ఎన్నడూ పోటీ పడలేరు.

ఎంత ఎక్కువగా పుస్తకాలు చదివితే అంత బాగా రాయడం నేర్చుకుంటారు. కింది తరగతుల్లో తప్పులు లేకుండా రాయడానికి ఇంపోజిషన్లు చూసి రాతలు ఇచ్చి పిల్లల్ని వేధిస్తుంటారు. తప్పుల్లేకుండా రాయాలంటే రకరకాల పుస్తకాలు ఎక్కువగా చదవాలి.

మాట్లాడే భాషకు రాసే భాషకు తేడా ఉంటుంది. ఈ తేడాను పుస్తకాలు ఎక్కువగా చదవడం ద్వారా మాత్రమే తెలుసుకుంటారు. రాసే భాష కూడా సులభంగా నేర్చుకుంటారు. తన అభిప్రాయాల్ని స్పష్టంగా తెలియజేస్తారు. ఎందుకంటే చదవడం ద్వారా వాక్య నిర్మాణంతో పాటు రకరకాల శైలులు తెలుసుకొని ఉంటారు. లేకపోతే రాయడానికి ఇబ్బంది పడతారు.

పిల్లలకు ఇష్టమైనవి ఎలాంటి పుస్తకాలయినా చదవచ్చు. అయితే మొదటి దశలో ప్రతి ఒక్కరూ కథల పుస్తకాలు ఇష్టపడతారు. కథల పుస్తకాల్లో ఏముంది? అని చాలామంది ప్రశ్నిస్తారు. కథల పుస్తకాల్లో మొత్తం మానవ సమాజం అంతా ఉంది. మనిషి సంఘజీవి. తమ ఇరుగు పొరుగు వారితో కలిసి జీవిస్తూ వారి విషయాలు తెలుసుకుంటూ తనతో పోల్చుకుంటూ మంచి చెడులు అర్థంచేసుకుంటారు. ఇది మానవ సహజం. అందుకే కథలంటే పిల్లలు ఇష్టపడతారు. రకరకాల మనుషుల స్వభావాలు, మంచి చెడులు, సమస్తము తెలుసుకుంటారు. కథల ద్వారా కాకపోతే ఇవన్నీ ఎలా తెలుస్తాయి? ఇలా కథల పుస్తకాల మీద ఇష్టం పెరిగి పెద్దవారయ్యే కొద్దీ ఇతర పుస్తకాల మీదికి మనసు మరలుతుంది. చరిత్ర, 'భూగోళం', ఇతర శాస్త్ర గ్రంథాలు చదవడం క్రమంగా అలవాటు అవుతుంది. తమకిష్టమైన సబ్జెక్టు ఏదో దానికి సంబంధించిన పుస్తకాలు మరింత లోతుగా చదువుతారు. ఇలా చదవడం వలన ఏదో ఒక దాంట్లో ప్రవేశం జరిగి నైపుణ్యం సంపాదిస్తారు. తాము చేసే వృత్తిని మరింత నాణ్యంగా చేయడానికి, కొత్త విషయాలు తెలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుంది. ఏ దేశం అభివృద్ధి కావాలన్నా ఇతర దేశాలతో పోటీ పడాలన్నా సైన్సు అవసరాన్ని గుర్తిస్తారు. మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా సైన్స్‌ను ఆలంబనంగా చేసుకుని తన జీవిత ప్రయాణం సాగిస్తారు. నిజమైన దేశభక్తులుగా ఎదుగుతారు. పుస్తకాలు చదివే అలవాటున్న వ్యక్తులు ఒత్తిడి నుండి ఒంటరితనం నుండి బయటపడతారు. పుస్తకం స్నేహితుడి లాంటిది. ఒక తోడు. మనకు మంచీ చెడుల గురించి చెబుతుంది. గతించిన వారంతా పుస్తకాల ద్వారా మనతో మాట్లాడుతూనే ఉంటారు. మానవీయతతో మంచి మనుషులుగా ఎదగాలంటే ప్రతి ఒక్కరూ పుస్తకాలు చదవాలి.

# రాజస్థాన్ 'కోట'లో ఆత్మహత్యలు ఆపలేమా?




రాజస్థాన్ నడిబొడ్డున ఉన్న కోట నగరం దశాబ్దాలుగా లక్షలాది యువత ఆశయాల నిలయంగా మారింది. దేశ 'కోచింగ్ రాజధాని'గా పేరొందిన ఈ నగరంలో 2023లో 26 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోగా, ఈ ఏడాది ఇప్పటికే 14 ఆత్మహత్యలు నమోదయ్యాయి. ఇది జాతీయ స్థాయిలో ఆందోళన రేకెత్తించి, సుప్రీంకోర్టు తీవ్ర విమర్శలు చేసే వరకూ వెళ్లింది.

భారత సుప్రీంకోర్టు కోటలో విద్యార్థుల ఆత్మహత్యల పట్ల తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ మే 23న రాజస్థాన్ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. "ఈ పిల్లలు ఎందుకు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు? కోటలో మాత్రమే ఎందుకు? రాష్ట్ర ప్రభుత్వంగా మీరేం చేస్తున్నారు?" వంటి పలు ప్రశ్నలను సంధించింది. అనేక చర్యలు ప్రకటించినప్పటికీ, విద్యార్థుల బలవన్మరణాలు నిరంతరంగా చోటు చేసుకోవడం సుప్రీంకోర్టు జోక్యానికి దారితీసింది.

ఐఐటి, ఎయిమ్స్ వంటి దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మక ప్రవేశ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాలన్న ఆలోచన నుండి 'కోట' ఉ ద్భవించింది. మాజీ ఇంజనీర్ వి.కె. బన్సాల్‌ను కోట కోచింగ్ పరిశ్రమ పితామహుడిగా పరిగణిస్తారు. ఆయన విజయం బన్సాల్ క్లాసెస్ స్థాపనకు దారితీసింది. ఇది ఇతరులకు నమూనాగా మారింది.తాజా నివేదికల ప్రకారం, కోటలో 250కి పైగా నమోదిత కోచింగ్ సంస్థలు ఉన్నాయి. నమోదు కాని, చిన్నా చితకా కేంద్రాలకు లెక్కే లేదు. అగ్రశ్రేణి కోచింగ్ కేంద్రాలు ఆధునిక తరగతి గదులు, గ్రంథాలయాలు, హాస్టల్ సౌకర్యాలు అందిస్తున్నప్పటికీ, విద్యార్థుల జీవన పరిస్థితులలో చాలా తేడాలుంటాయి. విద్యార్థులు ప్రైవేట్ హాస్టళ్లలో లేదా పేయింగ్ గెస్ట్ వసతులలో నివసిస్తున్నారు. విద్యా విషయాలపై మాత్రమే దృష్టి ఉ ంటుంది.%కోట విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి ఉంటుంది. రోజుకు 12-18 గంటల తీవ్రమైన అధ్యయన షెడ్యూళ్లు, వారపు పరీక్షలు, నిరంతర ర్యాంకింగ్, నిరంతర పోటీ, పనితీరు ఆందోళన వాతావరణాన్ని సృష్టిస్తాయి. మధ్యతరగతి కుటుంబాల నుండి వచ్చే విద్యార్థుల తల్లిదండ్రులు కోట కోచింగ్‌లో తమ జీవితకాల పొదుపును పెట్టుబడిగా పెడతారు. తమ పిల్లలు విజయం సాధించాలన్న ఒత్తిడి ఉంటుంది. మొదటిసారి ఇంటికి దూరంగా, కుటుంబం, పరిచయస్తులకు దూరంగా ఉండటం తీవ్రమైన ఒంటరితనం, ఇంటిపై బెంగకు దారితీస్తుంది. కోచింగ్ పరిశ్రమ లాభాల ఆధారిత నమూనా విద్యార్థుల శ్రేయస్సును విస్మరిస్తుంది. ఈ పరీక్షలలో వైఫల్యం జీవితంలో వైఫల్యానికి సమానమనే నమ్మకం నిరాశ నిస్సహాయ భావాలకు దారితీస్తుంది.ఆత్మహత్యల పెరుగుదలకు కారణాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి. నిరంతర మూల్యాంకనాలు, ర్యాంకుల బహిరంగ ప్రదర్శనలు ప్రమాణాలను అందుకోలేకపోతామనే భయాన్ని పెంచుతాయి. కుటుంబ మద్దతు లేకపోవడం, గంటల తరబడి ఒంటరిగా చదువుకోవడం వల్ల ఏకాంతం ఒంటరితనం పెరుగుతాయి. మానసిక ఆరోగ్య సమస్యలకు సహాయం కోరడానికి సామాజిక చిన్నచూపు, తల్లిదండ్రుల అపార్థాల కారణంగా సంకోచం ఉ ంటుంది. కఠినమైన షెడ్యూళ్ల కారణంగా విశ్రాంతి, వినోదం, భావోద్వేగ ప్రక్రియకు చాలా తక్కువ సమయాన్ని ఇవ్వడంతో అలసట కలుగుతుంది. ఆదేశాలు ఉన్నప్పటికీ, అర్హత కలిగిన కౌన్సిలర్లు, వైద్యుల లభ్యత సరిపోవడం లేదు.విద్యార్థుల ఆత్మహత్యల నేపథ్యంలో రాజస్థాన్ ప్రభుత్వం, కోచింగ్ సంస్థలు వివిధ చర్యలను అమలు చేశాయి. కోచింగ్ కేంద్రాలకు కొత్త మార్గదర్శకాలు జారీ అయ్యాయి.

వీటిలో తప్పనిసరి వారపు సెలవులు, పరీక్షల సమయ నియంత్రణ, పనితీరు ఆధారంగా విద్యార్థులను విభజించకపోవడం, తప్పనిసరి కౌన్సిలింగ్ వంటివి ఏర్పాటు చేస్తున్నారు. మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి, కోచింగ్ కేంద్రాలలో వృత్తిపరమైన మానసిక వైద్యులు, కౌన్సిలర్లను తప్పనిసరిగా నియమిస్తున్నారు. ప్రమాదంలో ఉన్న విద్యార్థులను గుర్తించడానికి సిబ్బందికి గేట్ కీపర్ శిక్షణ నిర్వహిస్తున్నారు. హాస్టళ్లకు "ఆత్మహత్య-నిరోధక" సదుపాయాలు కల్పిస్తున్నారు. ఇందులో సీలింగ్ ఫ్యాన్‌లకు స్ప్రింగ్-లోడెడ్ పరికరాలు, బాల్కనీలలో లాబీలలో ఆత్మహత్య ప్రయత్నాలను భౌతికంగా నిరోధించడానికి వలలను అమర్చడం వంటివి ఉన్నాయి. పర్యవేక్షణలో భాగంగా, హాస్టల్ వార్డెన్ల ద్వారా విద్యార్థులను తనిఖీ చేయడానికి "దర్వాజే పే దస్తక్" వంటి కార్యక్రమాలు చేపడుతున్నారు. మహిళా విద్యార్థుల భద్రత కోసం పోలీసుల "కాలికా స్క్వాడ్" కూడా పనిచేస్తుంది. ప్రభుత్వ చట్ట పరంగా, ఈ చర్యలు ప్రశంసనీయమైనప్పటికీ%ా %అమలులో తరతమ తేడాల వల్ల%ా%తీవ్రమైన పోటీ, అవాస్తవ అంచనాలు, ఒత్తిడిని నడిపించే వాణిజ్యీకరణ వంటి సమస్యలను పరిష్కరించవనే విమర్శ వినిపిస్తోంది.కోటలో ఆత్మహత్యలను నిరోధించాలంటే వ్యవస్థాగత విద్యా సంస్కరణలు చేపట్టాలి. ఇందులో జె.ఇ.ఇ, నీట్ వంటి వాటి ఏకైక దృష్టిని తగ్గించడం, వృత్తి శిక్షణ, నైపుణ్య ఆధారిత విద్య, చిన్న వయస్సు నుండే ప్రత్యామ్నాయ వృత్తి మార్గాలను ప్రోత్సహించడం వంటివి ఉంటాయి. బట్టీ పట్టడం కాకుండా సామాజిక-భావోద్వేగ అభ్యాసం, విమర్శనాత్మక ఆలోచన, జీవిత నైపుణ్యాలను పాఠ్య ప్రణాళికలో చేర్చడం ద్వారా సమగ్ర అభ్యాసాన్ని ప్రోత్సహించాలి. పరీక్షా నిర్మాణాలను, గ్రేడింగ్ విధానాలను తిరిగి మూల్యాంకనం చేసి విద్యార్థులపై భారాన్ని తగ్గించాలి.తల్లిదండ్రులు, సమాజం ఆలోచనలను మార్చడం అత్యవసరం. విజయం విస్తృత నిర్వచనాన్ని ప్రోత్సహించాలి, తద్వారా ప్రతి బిడ్డ వారి పరీక్ష ఫలితాలతో సంబంధం లేకుండా విలువైనదిగా భావించే సంస్కృతిని పెంపొందించవచ్చు.మానసిక ఆరోగ్య మౌలిక సదుపాయాల పట్ల అవగాహన కల్పించాలి. అర్హత కలిగిన మనస్తత్వవేత్తలు, మనోవ్యాధి వైద్యులు, కౌన్సిలర్లను విద్యార్థులందరికీ తగినంత సంఖ్యలో సులభంగా అందుబాటులో ఉ ండేలా చూడాలి.కోచింగ్ సంస్థలకు స్పష్టమైన నిబంధనలు, జవాబుదారీతనం అవసరం. ప్రస్తుత కొత్త మార్గదర్శకాలను కఠినంగా అమలు చేయాలి, నిబంధనలను పాటించని వారికి గణనీయమైన జరిమానాలు విధించాలి. హామీతో కూడిన విజయాన్ని వాగ్దానం చేసే తప్పుదారి పట్టించే ప్రకటనలను నిషేధించాలి. తరగతి పరిమాణాలను పరిమితం చేయాలి, ఆరోగ్యకరమైన విద్యార్థి-కౌన్సిలర్ నిష్పత్తిని తప్పనిసరి చేయాలి, శ్రేయస్సుకు ప్రాధాన్యతనిచ్చే మరింత మానవీయ అభ్యాస వాతావరణాన్ని ప్రోత్సహించాలి. తమకు సరిపోదని భావించే విద్యార్థులకు సులభమైన నిష్క్రమణ ఎంపికలు, పూర్తి, సకాలంలో రీఫండ్‌లను నిర్ధారించాలి.కమ్యూనిటీ మద్దతును పెంపొందించడం ద్వారా సానుకూల వాతావరణం సృష్టించవచ్చు. విద్యార్థులు ఒత్తిడిని తగ్గించుకోవడానికి, క్రీడలు, కళలు ఇతర పాఠ్యేతర కార్యకలాపాలకు తగిన స్థలాలను కేటాయించి, అవకాశాలను అందించాలి.

# నాలుగేళ్ల 'అగ్నిపథ్' ఎవరి కోసం?



%భారత్‌కు ఏడు పొరుగు దేశాలతో భూ, సముద్ర సరిహద్దులున్నాయి. ఇవి వరుసగా 14,868 కిమీ, 7,000 కిమీ (మొత్తం 21,868 కిమీ). ఒక్క బంగ్లాదేశ్‌తోనే 4,026 కిమీ భూ సరిహద్దు ఉంది. వీటిలో చాలా వరకు కంచె గాని, బి.ఎస్.ఎఫ్ పహారా గాని లేదు. ఇక, పాకిస్తాన్‌తో 3,323 కిమీ సరిహద్దు ఉంది. భారత్‌కు పొరుగు దేశాలతో సత్సంబంధాలనేవి గతానికి సంబంధించినవి. సోవియట్ రష్యా పతనం తర్వాత, యుద్ధ పరిస్థితిలో భారత్‌కు ప్రత్యక్షంగా అండగా నిలిచే దేశం ప్రపంచంలో మరేదీ లేదు. పైగా దేశంలో సైన్యం వినియోగం పెరుగుతోంది! అంతే కాదు. త్రివిధ దళాలు ఒకేసారి యుద్ధంలో పాల్గొనడం అసాధ్యం. ఈ పరిస్థితుల్లో, సైన్యాన్ని బలహీనపరిచే ఒక ప్రాజెక్టును ప్రభుత్వం చేపట్టడం చాలా ప్రమాదకరం. ఈ చర్యను ఖండించాలి కూడా.భారత ఆర్మీ 12 లక్షల మంది సైనికులతో ప్రపంచంలోనే రెండవ అతి పెద్ద సైనిక దళం. ప్రతి సంవత్సరం 55,000 మంది సైనిక సిబ్బంది పదవీ విరమణ చేస్తున్నారు. ప్రతి సంవత్సరం సగటున 60,000 మంది సైన్యంలోకి నియమితులవుతున్నారు. దేశంలోనే అతి పెద్ద ఉద్యోగ సంస్థ సైన్యం. భారత సైనికుల శారీరక, మానసిక బలం, వృత్తి నైపుణ్యాలు, క్రమశిక్షణ, సామర్థ్యం, దేశభక్తి, త్యాగాలు ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయి. దీనికి కారణం అధిక-నాణ్యత, దీర్ఘకాలిక సైనిక శిక్షణా పద్ధతులు. ఆర్మీ లోని ఒక్కో సైనికుడు ఏడు సంవత్సరాల పాటు అత్యంత కఠినమైన శిక్షణ పొందుతాడు. శిక్షణలో విజయం సాధించిన వారిని యుద్ధ భూమిలో సైనికులకు సహాయకులుగా నియమిస్తారు.అక్కడ అవసరమైన అనుభవాన్ని గడించడానికి సైనికులను సహాయకులుగా నియమిస్తారు. అప్పుడు వారు నేరుగా యుద్ధంలో పాల్గొనవచ్చు. సైనికులకు ఇటువంటి సుదీర్ఘ శిక్షణ ఇవ్వడమనేది చాలా సాధారణమైన విషయం. 15 సంవత్సరాలపాటు సైన్యంలో సేవ చేసిన ఒక సైనికుడు ఉద్యోగ విరమణ చేసినప్పుడు%ా%7 సంవత్సరాల శిక్షణతో కూడిన 15 సంవత్సరాల పని అనుభవమున్న సైనికుడిని ఆర్మీ కోల్పోతుంది. కఠోరమైన వ్యాయామం, క్రమశిక్షణ, సమతుల ఆహారం, అనుకూలమైన పని వాతావరణం, ఐక్యతా భావం, దేశం కోసం పని చేయాలనే మక్కువ వంటివన్నీ పౌర సమాజంలోని తోటివారితో పోలిస్తే రిటైర్మెంట్ సమయంలో ఆర్మీ జవాన్ శారీరక, మానసిక ఆరోగ్యంతో చురుకుగా వుంటాడు.32 నుంచి 36 ఏళ్ల మధ్య సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ చేయాలనే నియమాన్ని దేశ తొలి రక్షణ దళాధిపతి, దివంగత బిపిన్ రావత్ వ్యతిరేకించారు. వీరిలా నైపుణ్యం, క్రమశిక్షణ కలిగిన మానవ వనరులను మరో 15 సంవత్సరాలు ఉ పయోగించడం ఆర్మీకి ఎంతో ప్రయోజనకరమని ఆయన విశ్వసించారు. 62 సంవత్సరాల వయస్సులో ఉన్న ఒక సైనిక అధికారి ఆశించిన సామర్థ్యం, నాణ్యత, వేగంతో సేవలను అందించగలిగినప్పుడ32-36 సంవత్సరాల మధ్య వయస్సుగల జవాన్ ఏ కారణం చేత ఆవిధంగా పనిచేయలేడనే ప్రశ్నను ఆయన లేవనెత్తారు. సైనిక సిబ్బంది ఉద్యోగ విరమణ వయస్సును 58 సంవత్సరాలకు పెంచాలని ఆయన ప్రభుత్వానికి లిఖితపూర్వక ప్రతిపాదనను సమర్పించారు. అయితే, సైనికుల రిటైర్మెంట్ వయస్సు, సైన్యం సగటు వయస్సు ఎంత ఉండాలనే దానిపై సైన్యంలో భిన్నాభిప్రాయాలు ఉ న్నాయి.యుద్ధం ప్రజలకు హాని కలిగిస్తుంది. ఈ ప్రపంచం యుద్ధం నుండి విముక్తి పొందితే మంచిది. ప్రపంచంలో యుద్ధానికి, సైన్యానికి ఖర్చు చేసే భారీ మొత్తాన్ని ప్రజా సంక్షేమం కోసం ఉపయోగించినట్లయితే ప్రపంచ ముఖచిత్రమే మారిపోతుంది. కానీ దాడి, దురాక్రమణ, యుద్ధం నిజమైనప్పుడు, దేశ ప్రయోజనాల కోసం సైన్యానికి డబ్బు కేటాయించేందుకు ఏ దేశమూ ఏమాత్రం వెనుకాడదు.

సైన్యం సగటు వయస్సు తగ్గింపును, సైన్యం మీద చేసే ఖర్చు తగ్గింపును కారణంగా చూపించిన మోడీ ప్రభుత్వం%ా%2022 నుండి 'లెఫ్టినెంట్' స్థాయి కంటే దిగువన ఉన్న అన్ని శాశ్వత పోస్టులకూ నియామకాలను నిలిపివేసింది. 'అగ్నిపథ్' ద్వారా మాత్రమే సైనిక నియామకాలు చేపట్టాలని నిర్ణయించింది.వాస్తవం ఏమిటంటేసైన్యానికి, దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉ న్న ఈ అగ్నిపథ్ ప్రాజెక్టును ఉపసంహరించు కోవాలని, సైన్యంలో భారీ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ, వ్యక్తిగతంగా లేదా సమిష్టిగా ఒక ప్రజా ఉద్యమాన్ని నిర్మించడానికి%ా%వామపక్షాలు మినహా ఏ బిజెపి యేతర పార్టీ కూడా చొరవ తీసుకోలేదు. 17 నుండి 21 సంవత్సరాల మధ్య వయస్సుగల యువకులను 'అగ్నివీర్ ప్రాజెక్ట్' కింద 4 సంవత్సరాల పాటు సైన్యంలో నియమించుకుంటారు. ఏటా 46,000 మంది అగ్నివీర్ సిబ్బందిని నియమిస్తారు. వీరిలో 75 శాతం మంది (34,500) 4 సంవత్సరాల తర్వాత 25 సంవత్సరాల వయస్సులో రిటైర్ అవుతారు. మిగిలిన 25 శాతం మంది (11,500) 4 సంవత్సరాల తర్వాత శాశ్వత సైనిక సిబ్బందిగా నియమితులవుతారు. ఇతర శాశ్వత నియామకాలేవీ ఉండవు.మొదటిది-2019 జనవరి 1 నాటికి, సైన్యంలో 1,04,653 ఖాళీలు ఉన్నాయి. 2019 నుండి 2023 వరకు నాలుగు సంవత్సరాలలో శాశ్వత నియామకాలు జరగలేదు. 2025 వరకు శాశ్వత నియామకాలు ఉండవు. సంవత్సరానికి సగటున 55,000 ఉద్యోగ విరమణలతో 2026 జనవరి 1 నాటికి సైన్యంలో (1,04,653 ం 55,000 7) 4,89,653 ఖాళీలు ఉంటాయి. 12 లక్షల మంది సైనికుల స్థానంలో 7 లక్షల మంది సైనికులు ఎంత పని చేయగలరు? అత్యవసర సమయాల్లో సైన్యానికి సహాయం చేయగల సెంట్రల్ సివిల్ డిఫెన్స్ ఫోర్స్‌లో 2022 జనవరి1 నాటికి 2,50,000 ఖాళీలు ఉన్నాయి. సైన్యంలో ఇంత పెద్ద సంఖ్యలో ఖాళీలున్న సమయంలో ఒకవేళ యుద్ధాన్ని ఎదుర్కోవాల్సి వస్తే! పౌర రక్షణ మాటేమిటి? దేశం ఇబ్బందుల్లో పడుతుందని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు.రెండవది-2026 నుండి ఏటా 11,500 మంది అగ్నివీర్‌లను శాశ్వత స్థానాలకు నియమిస్తారు. చాలా పెద్ద సంఖ్యలో సైనికులు ఉద్యోగ విరమణ చేస్తారు. కాబట్టి 2026 నుండి, ఈ 7 లక్షలుగా వున్న సైన్యం సంఖ్య ప్రతి సంవత్సరం తగ్గుతూనే ఉంటుంది.

మూడవది-నాలుగు సంవత్సరాల అగ్నివీర్ లను 6 నెలల నామ్ కే వాస్తే శిక్షణ తర్వాత నేరుగా యుద్ధానికి పంపుతారు. ఏడేళ్ల శిక్షణ తర్వాత సైన్యానికి సహాయకులుగా వెళ్లడానికి%ా% కేవలం ఆరు మాసాల శిక్షణతో సైనికులకు సహాయకులుగా పంపడానికి ఎంత వ్యత్యాసం వుంటుంది? ఇది ప్రత్యామ్నాయం అవుతుందా? యుద్ధం జరిగే అవకాశం ఉన్న దేశాలు తమ దళాల సంఖ్యను పెంచడంతో పాటు శిక్షణా వ్యవధిని, నాణ్యతను నిరంతరం మెరుగు పరుస్తున్నాయి. యుద్ధ భూమిలో సైనిక శిక్షణ పొందిన శత్రు సైనికులతో పోటీ పడటానికి%ా%6 నెలల శిక్షణతో నాలుగేళ్ల కాంట్రాక్ట్ సైనికులు ఏ మంత్రదండాన్ని ఉపయోగిస్తారు? నాల్గవది-2026 నుండి ఏటా 60,000 మందికి బదులుగా 11,500 మంది అగ్నిమాపక సిబ్బందిని శాశ్వత స్థానాలకు నియమిస్తారు. అంటే ఏటా 48,500 శాశ్వత నియామకాలకు అవకాశం తగ్గిపోతుంది.

# తోటకూర.. అన్ని రుచుల కలిపిన ఆకు కూరని ఎలా సాగు



మన రాష్ట్రంలో ఆకు కూరలన్నీ కలిపి ప్రస్తుతం సుమారుగా 16,740 ఎకరాలలో సాగుచేయబడి, 36,823 టన్నుల దిగుబడినిస్తున్నాయి. ఆకు కూరలు సమీకృత పోషకాహారంలో చాలా ముఖ్యమైన భాగం. ఇందులో ఎక్కువ లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు ఉన్నాయి.మనం పండించే ఆకుకూరల్లో తోటకూర ముఖ్యమైనది. ఎలాంటి పరిస్థితుల్లో పెంచటానికి అనువైనది. శీతాకాలంలో ఉష్ణోగ్రత 15 సెల్సియస్ కంటే తక్కువ ఉంటే పెరుగుదల సరిగా ఉండదు.ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం. ఉదజని సూచి 6.0 - 7.0 ఉన్న నేలలు అనుకూలం.

నీరు నిలిచే బంకమట్టి నేలలు, ఇసుక నేలలు పనికిరావు. నేలను 4 - 5 సార్లు బాగా దుక్కిదున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువును వేయాలి. మళ్ళను బాగా చదునుగా చేసుకోవాలి.తోటకూరని ఎక్కువగా వర్షాకాలం అయితే జూన్ నుండి అక్టోబరు నెలలో సాగు చేస్తారు. వేసవికాలంలో మే నెలలో సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుంది. ఎకరాకు 800 గ్రాముల విత్తనం అవసరమవుతుంది. విత్తనం వేసేటప్పుడు 10 రెట్లు సన్నటి ఇసుకతో కలిపి వేయాలి. నారుమడిలో పోసుకొని కూడా 20 సెం.మీ. దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే 1 కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే ఎకరాకు 2 కిలోల విత్తనం కావాలి.

**తోటకూర రకాలు:**

ఆర్.ఎన్.ఎ. 1: ఆకులు, కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ రకంలో విటమిన్ 'ఎ','సి'లు అధికంగా ఉండటంతో పాటు కాండం కూడా పీచు లేకుండా చాలా మృదువుగా ఉండి, రుచికరంగా ఉంటుంది. నెలరోజుల్లో ఒక ఎకరాకు 6-7 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. మొదటి కోత విత్తిన 15-20 రోజులకు వస్తుంది. కోత తరువాత బాగా శాఖలు విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకొని అధిక దిగుబడి నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్, వేసవి కాలంలో పండించేందుకు అనువైనది.

ఆకులు,కాండం లావుగా ఉండి కండ కలిగి ఉంటాయి. ఒక ఎకరానికి 3-3.5 టన్నుల దిగుబడిని 25 రోజులలో ఇస్తుంది. ఆకులు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా, నల్లగా ఉంటాయి.

ఆకులు కోలగ, ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం లేతగ, మృదువుగా ఉంటుంది. విత్తిన 30 రోజులకు కోతకు వస్తుంది. కాండం కూడ కూరగా పనికి వస్తుంది. ఎకరాకు 4-5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. విత్తనాలు పెద్దవిగా, నల్లగా ఉంటాయి.

మొక్కలు పొట్టిగా, ఆకులు చిన్నవిగా ఉంటాయి.

**సిరికూర :**

మొక్కలు పొట్టిగ, ఆకులు చిన్నవిగ ఉంటాయి. కాండం, వేరు కలిసే చోట గులాబిరంగులో ఉంటుంది. నాటిన 25 రోజులకు లేత మొక్కలను కాండంతో సహా కూరగా వాడుకొనవచ్చు. ఈ రకాలే కాకుండా పూసాకీర్తి, పూసాకిరణ్, పూసాలాల్ చౌలై, అక్క అర్క అరుణ రకాలను కూడా రైతులు సాగు చేస్తున్నారు. ఎకరాకు 20 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ ల నిచ్చే ఎరువులను వేసి బాగా కలియదున్నాలి. కత్తిరింపులు తీసుకునే రకాలకు ఎకరాకు 30 కిలోల నత్రజనిని మూడు భాగాలుగా చేసి ప్రతి కత్తిరింపు తర్వాత నత్రజనిని వేసి నీరు పెట్టాలి.విత్తిన 15 %--% 20 రోజుల తర్వాత 20గ్రా యూరియా, ఒక లీటరు నీటికి, 20 పి.పి.యమ్ జిబ్బరెల్లిక్ ఆసిడ్ , ఒక లీటర్ నీటికి కలిపిన ద్రావణం పిచికారి చేస్తే అధిక లాభాలు వస్తాయి. అంతేకాక 25% నత్రజని ఆదా అవుతుంది. కలుపు నివారణకు ఎకరాకు డ్యుయల్ మందును తేలిక నేలలకు ఒక లీటరు లేదా బరువు నేలలకు 1.5 లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని విత్తినలు నాటిన 24 - 48 గంటలలో భూమిపై పిచికారి చేయాలి. భూమిలో తేమను బట్టి 7 - 10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 - 6 రోజులకు ఒక తడిని ఇవ్వాలి.

ఆకుల అడుగు భాగాన తెల్లటి బుడిపెల వంటివి ఏర్పడతాయి. ఆకు పైభాగాన లేత పసుపు రంగు మచ్చలు ఏర్పడి, పండుబారి ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా చూడాలి.

చిన్న, పెద్ద పురుగులు ఆకులను కొరికి వేయడం వలన ఆకులు పనికి రాకుండా పోవడమేగాక, మార్కెట్ లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తర్వాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకుకోయాలి.

కోత రకాలలో విత్తిన 25 రోజులకు మొదటి సారిగా తరువాత ప్రతి వారం నుండి 10 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజులలో 4 %--% 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. మొక్కను వేర్లతో సహా పీకి కట్టలు కట్టే రకాలలో 3 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

# ఈ కోడి మాంసం కిలో 1200 రూపాయలు.!






కరోనా తర్వాత అందరూ ఉద్యోగం కన్నా వ్యాపార చేసుకోవడమే మేలు అన్ని అనుకుంటున్నారు. సొంత గ్రామంలో ఉండి అక్కడే వ్యాపారం చేసుకోవడానికి అందరూ ఇష్ట పడుతున్నారు. గ్రామంలోనే ఉంటూ లక్షల్లో లాభాలిచ్చే బిజినెస్ ఐడియాలతో వ్యాపారం చేయాలి అనుకున్న వారికి కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారం మార్కెట్లో ఈ మధ్య కాలంలో బాగా సందడి చేస్తుంది. కడక్‌నాథ్ కోళ్లు నలుపు రంగులో ఉండి, వాటి రక్త మాంసాలు కూడా నల్లగానే ఉంటాయి.కడక్‌నాథ్ కోళ్ళలో కొలెస్ట్రరాల్ తక్కువగా ఉండటం వల్ల హార్ట్, షుగర్ పేషెంట్ల ఈ కోళ్లను తిన్నడం ఆరోగ్యానికి మంచిది. ఈ కడక్‌నాథ్ కోళ్ళలో ఐరన్, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కడక్‌నాథ్ కోళ్లను తిన్నడం వల్ల శరీరానికి చాలా పోషకాలు లభిస్తాయి. అందువల్ల మార్కెట్లో ఈ కోళ్ళకి మంచి డిమాండ్ ఉంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కడక్‌నాథ్ కోళ్లను ఎక్కువగా పెంచుతున్నారు. ఈ ప్రాంతాల్లో కోడక్‌నాథ్ కోళ్లను కాలీమాసీ అని అంటారు. ఈ రాష్ట్రాల్లో కోడక్‌నాథ్ కోళ్ళకి మంచి డిమాండ్ ఉండటంతో కృషి విజ్ఞాన కేంద్రాలు కడక్‌నాథ్ కోడి పిల్లలను అందిస్తుంది. ఈ కడక్‌నాథ్ కోళ్లు మధ్యప్రదేశ్‌లోని ఝబువా జిల్లాలో పుట్టడం వల్ల ఆ కడక్‌నాథ్ కోళ్లుకు జిఐ ట్యాగ్ కూడా ఇచ్చారు.

ఈ కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారాన్ని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సబ్సిడీలు, పథకాలు ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారానికి 53,000 పెట్టుబడి అవుతుంది. ఈ 53,000 పెట్టుబడిని ప్రభుత్వ అకౌంట్లో డిపాజిట్ చేస్తే, ప్రభుత్వమే 1000 కోడిపిల్లలు, 30 కోళ్ల జాలీ, 6 నెలల పాటు ఉచిత దాణాను ఇచ్చి టీకా, ఆరోగ్య సంరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ కోళ్ల మార్కెటింగ్ కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది.

ఒక్క కడక్‌నాథ్ కోడిపిల్ల 70-100 రూపాయలు ఉంటుంది. ఈ కడక్‌నాథ్ కోడి గుడ్డు 20-30 అమ్ముతున్నారు.ఇతర రాష్ట్రలో 1000 కడక్‌నాథ్ కోడిపిల్లలతో వ్యాపారికి షెడ్ నిర్మించడానికి, కేజ్‌లల్లో పెంచడానికి, దాణా, ఇతర ఖర్చులు 4 లక్షలు వరకి పెట్టుబడి అవుతుంది. ఈ కడక్‌నాథ్ కోడిపిల్లలలు మూడు నాలుగు నెలల్లో అమ్ముకోవచ్చు.ఒక్క కడక్‌నాథ్ కోడి రెండు కిలోల వరకి పెరుగుతుంది. ఒక కిలో కడక్‌నాథ్ కోడి 1000-1200 వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ కోళ్ల వ్యాపారం ఆన్లైన్ ద్వారా కూడా చేస్తున్నారు. ఆన్లైన్లో ఒక కోడి 800 వరకి అమ్ముతున్నారు. 1000 కోడి పిల్లలతో వ్యాపారం చేస్తే 9 లక్షల వరకి లాభాలు వస్తాయి.

# బీర సాగులో అద్భుతాలు.. లక్షల ఆదాయం.!



కూరగాయల సాగు, ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్. మన రైతులు ఎప్పటికప్పుడు అధునాతన పద్ధతులు, సంకరజాతి విత్తనాలు ఉపయోగిస్తూ కూరగాయల సాగులో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. పూర్వ బీర సాగు చేసిన రైతులు నేలపై పాటించేవారు. ఆ విధానంలో పెద్దగా దిగుబడులు వచ్చేవి కావు. నేడు కొందరు రైతులు అడ్డ పందిరి విధానంలో బీర సాగు చేస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట సమీపంలో మండపిల్లి గ్రామ రైతు పార్వతీశం బీర సాగులో అపార అనుభవం గడించారు. ఏటా మూడు పంటల బీర సాగు చేస్తూ ఆదర్శ రైతుగా నిలిచారు.

అడ్డు పందిరి విధానంలో అధిక దిగుబడులు

నెల రోజులు పాకిన మొక్కలను అడ్డు పందికి పాకిస్తారు. ముందుగా అవు కర్రలు వాటిని అల్లుతూ లంగరు వైరు చుట్టి వాటికి బీర మొక్కలను పాకిస్తున్నారు. తీవ్రమైన గాలులు వచ్చినా అడ్డు పందిరి పడిపోకుండా కట్ట కర్రలు ఉపయోగిస్తున్నారు. లంగరు తీగ కేజీ రూ.300 ఉంటుంది. 25 సెంట్ల భూమికి 5 కేజీలు అవసరం అవుతుంది. అంటే 25 సెంట్లకు రూ. 1500 ఖర్చవుతోంది. లావు తాడు మరో 5 కేజీలు అవసరం ఉంటుంది. నెల రోజులు నేలపైన పాకిన మొక్కలను లంగరు వైరుకు పాకిస్తున్నారు. దీని వల్ల దిగుబడులు బాగా పెరుగుతున్నాయి. కాయ కోయడం కూడా చాలా తేలిక. 75 రోజులకే బీర లో మంచి దిగుబడులు తీయవచ్చని పార్వతీశం తెలిపారు. పంట వేసిన రెండున్నర నెలల నుంచి ఆ తరవాత మూడు నెలల వరకు దిగుబడి వస్తుంది. ఇలా 105 రోజుల పాటు రోజు విడిచి రోజు బీర కాయల దిగుబడులు వస్తున్నట్టు రైతు పార్వతీసం వారి అనుభవాలను పంచుకున్నారు.

ఈస్ట్ కోస్ట్ కంపెనీకి చెందిన రామా అనే వెరైటీ బీరను సాగు చేసి ఎకరాకు రూ.2 లక్షల ఆదాయం తీస్తున్నారు. 25 సెంట్లలో రోజు మార్చి రోజు వంద కేజీల దిగుబడి వచ్చిందని రైతు తెలిపారు. కిలో రూ.40కి విక్రయించారు. 25 సెంట్లలో 30 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తున్నారు. ఇలా సగటున కిలో రూ.30 ధర అనుకున్నా 25 సెంట్లలో రూ.90 వేల ఆదాయం సంపాదిస్తున్నారు.

సొరసాగులో రైతు దిట్ట

సొర, బెండ సాగుతో ఏటా రూ.2 లక్షలు సంపాదిస్తున్నారు.కేవలం 90 సెంట్ల భూమిలో మూడు రకాల కూరగాయలు సాగు చేస్తూ సంవత్సరం పొడవునా దిగుబడులు సాధిస్తున్నారు. ఏటా మూడు పంటలు, మూడు రకాల కూరగాయల సాగుతో ప్రతి రోజూ ఆదాయం వస్తోందని రైతు పార్వతీశం చెబుతున్నారు. పొలం వద్దకే వచ్చి వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళుతున్నారని ఆయన చెప్పారు.

# సేంద్రియ వ్యవసాయంలో చెరుకు సాగు చేయడం ఎలా ?

నీటి సదుపాయం ఉన్న మెరక భూములు లేదా తోట భూములు అనువైనవి. తేమను పోషకాలను ఎక్కువగా నిలుపుకోలేని తెలికనేలలను సేంద్రియ పదార్థాలువేసి అభివృద్ధి పరచి చెఱకు నాటు కోవాలి . సారహీనమైన, లోతు తక్కువ కలిగి నేల పైపోరా గట్టి పడే భూము లను లోతైన దుక్కిచేసి ఎకరాకు 1 టన్ను పొడిగా చేసిన వేరుసెనగ తొక్కలను లేక వారి ఊక వేసి అభివృద్ధి పరచుకోవాలి . పాల చౌడభూముల్లో చెఱకు నాటేటపుడు, ముందుగా లవణాలను మురుగు నీటి కలవ ద్వారా తిసివేయాలి. లవణ పరిమితి నేలలో సెంటి మీటరుకు 2 మీలీ మోస్ లకన్నా ఎక్కువ ఉండకూడదు. క్షారభుములకు జిప్సం వేసి అభివృద్ధి పరచి నాటుకోవాలి రేగుర్ నేలలో నిజామాబాదు, చల్క భూముల్లో 45 సెం.మీ. వరకు లోతు దుక్కి చేస్తే వేళ్ళ వ్యాప్తి బాగా ఉంటుంది.

పూత పూయని చెరుక చిగురు భాగంగాని, 7-8 నెలల వయస్సు గల లేవడి తోటల చెరుకును గాని మూడు కళ్ళ ముచ్చెలుగా కొట్టి విత్తనంగా వాడాలి . లేవడి తోటలను పెంచేందుకు ముదురు తోగుల నుంచి సేకరించిన గడలను మొదలు, చివర 1/3 భాగాలకు తీసివేసి మూడు కళ్ళ ముచ్చెలుగా చేసి, వేడి నీటిలో 52 సెల్సియస్ వద్ద 30 నిముషాలు లేదా తేమతో మిళితమైన వేడి గాలి 54 సెల్సియస్ వద్ద 4 గంటలు విత్తన శుద్ధి చేయాలి . వేడి నీటి విత్తన శుద్ధి ద్వారా కాటుక, గడ్డిదుబ్బ, ఆకుమాడు తేగుళ్ళను అరికట్టవచ్చు.

%కోస్తా ఆంధ్రాలో జనవరి %--% మార్చి మాసాల్లో, తెలంగాణాలోని ఎక్సాలి పంటను డిసంబర్ జనవరిలో ఆడాల్సి ఆగష్టు, సెప్టెంబర్లోను, రాయలసీమ ప్రాంతంలో జనవరి, ఫెబ్రవరిలోను నాటుకోవచ్చు. ముందుగా ఆడుటకు నవంబరు, జనవరి , మధ్యకాలంలో ఆడుటకు ఫెబ్రవరి %--% మార్చి, ఆలస్యంగా ఆడుటకు మార్చి లో అనువైన రకా నేలను 25-30 సెం .మీ లోతు వరకు ఇనుప నాగలితో దున్ని మెత్తటి దుక్కి చేయాలి 4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. చదును చేసిన తరవాత కాలువలను, బోదెలను రిడ్జర్ లేదా రెక్కల నాగలితో వేసుకోవాలి. కాలువ వెడల్పు 30 సెం .మీ లోతు 20 సెం మీ వుండాలి . చాళ్ళ మధ్య స్వల్పకాలిక 80 సెం .మీ మధ్యకాలిక రకాలకు 90 సెం .మీ ఆలస్యంగా వర్షాధారంగా నాటే చెఱకు కు 60 సెం.మీ ఎడం ఉండాలి.

పచ్చిరొట్ట ఎరువులు:

పొలంలో పైరు లేనపుడు పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగ, పిల్లి పెసర పెంచుకొని 50 శాతము పుత దసలో ఉన్నపుడు భూమిలో కలియ దున్నాలి.

సేంద్రియ ఎరువులు:



4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. నత్రజని నందించే జీవన ఎరువులైన అజటోబాక్టర్ 2 కిలోలు ఎకరాకు లేదా అజోస్పైరిల్లం 4 కిలోలు ఎకరాకు 500 కిలోల పశువుల ఎరువులో కలిపి 2 దఫాలుగా నాటిన మూడవ రోజున సగభాగం నాటిన 45 వ రోజున మిగిలిన సగభాగాన్ని వేసుకోన్నట్లితే నత్రజని ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు తగ్గించుకోవచ్చు. అలాగే ఎకరాకు 4 కిలోల ఫాస్ఫో బాక్టీరియా ముచ్చెలు నాటిన తరువాత ఆరవ రోజున జివ తడి ఇచ్చేముందు వేసుకుంటే భాస్వరపు ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు ఆదా చేయవచ్చు.

పంట మొదటి నాలుగు నెలల్లో బాల్యదశ ఆరు రోజులకొకసారి, పక్వదశలో నవంబరు నుండి చెఱకు నరికే వరకు మూడు వారాలకొకసారి నీరు పెట్టాలి. బిందు సేద్యపద్ధతి అవలంభించడం వలన పరిమిత నీటి వనరులను పొదుపుగా వాడుకోవచ్చును జంట పాళ్ళ పద్ధతిలో 2.5లి3.5 చెరుకు సాగు చేసినప్పుడు, బిందు సేద్యపద్ధతి లో ఖర్చును తగిన్చుకోవచ్చును. నీటి ఎద్దడి పరిస్థితుల్లో చెరుకు నాటిన 3 వ రోజు ఎకరాకు 1.25 టన్నుల చొప్పున చెత్త కప్పటం ద్వారా భూమిలోని తేమ త్వరగా కోల్పోకుండా నివారించడంలో బాటు కలుపు, పీక పురుగుల ఉధృతి తగ్గించవచ్చు . ఈ యూరియా, మ్యురేట్ ఆఫ్ పోటాష్ 2.5 శాతాన్ని పైరు మీద పిచికారి చేయాలి . చెరువుల క్రింద వర్షాధారంగా సాగుచేసినపుడు, చెఱకు తోటకు బాల్య దశలో మొదటి తడిపెట్టిన 30 రోజులకు రెండవ తడిని పెట్టడం మంచిది వర్షాకాలంలో తోటల్లో నీరు నిల్వకుండా చూడాలి. మురుగునీటి కాల్వల ద్వారా గాని, నత్తగుల్ల లేదా ఆర్కిమెడిస్ సు ద్వారా నీటిని త్వరగా తీసివేయాలి. సాగునిటిలో లవణాల సాంద్రత అధికంగా ఉన్నపుడు 2 మి.ల్లీ మోస్లు సెం.మీ.కు, సోడియం కార్బోనేట్ అవశేషం లీటరు కు 5 మి.ల్లీ ఈక్వివలెంట్ల కన్నా అధికంగా ఉన్నపుడు పంచదార దిగుబడులు రసనాణ్యత తగ్గుతాయి.

# నదిలో హైలెస్సో హైలెస్సా.. సోమశిల నుంచి శ్రీశైలం వరకు బోటు షికారు.. సూపర్ అంటే సూపర్..

సోమశిలనుంచి శ్రీశైలం పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నదిఅందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు.సోమశిల పడవ ప్రయాణానికి పర్యాటకశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. సోమశిల నుంచి నల్లమల కొండల మధ్యలో ప్రవహించే కృష్ణా నది అందాలను తిలకిస్తూ సాగే ఈ పడవ ప్రయాణం కోసం పర్యాటకశాఖ చర్యలు చేపట్టింది. కానీ పర్యాటకులు అంతంత మాత్రంగానే వస్తుండడంతో లాంచీ ముందుకు కదలడం లేదు. గతేడాది కూడా ఇదే పరిస్థితి ఏర్పడిన నేపథ్యంలో ఈ ఏడాదైనా నావ కదిలేనా అనే సందిగ్ధంలో అధికారులు ఉన్నారు .నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.





నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలో సోమశిలలో పర్యాటకశాఖ రెండు లాంచీలను ఏర్పాటు చేసింది. ఏడేళ్ల క్రితం సోమేశ్వరం అనే పేరుతో మినీ లాంచీ, ఏసీ లాంచీని ఏర్పాటు చేసి శ్రీశైలం వరకు ప్రయాణం ఏర్పాటు చేసింది. అప్పట్లో ఈ బోటు షికారుకు పర్యాటకులు ఎంతో ఉత్సాహం చూపారు. పర్యాటకుల తాకిడి పెరగడంతో 2019లో స్వదేశీ దర్శన పథకం కింద రూ. 2 కోట్ల 50 లక్షలతో 120 మంది ప్రయాణించే విధంగా ఏసీ లాంచీ ఏర్పాటు చేశారు. కేవలం సోమశిల నుంచి శ్రీశైలం వరకు తిప్పేవారు. మినీ లాంచీ, నాన్ ఏసి లాంచీ మాత్రం సోమశిల పరిసర ప్రాంతాల్లో తిప్పుతారు.

శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల – శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు. శ్రీశైలం వాకు లాంచీ ప్రయాణం 2019లో ప్రారంభం అవగా ఇప్పటివరకు కేవలం 17 సార్లు మాత్రమే సోమశిల – శ్రీశైలం మధ్య తిప్పారు. 2019లో నాలుగు సార్లు, 2020లో 11 సార్లు ట్రిప్పులు వేశారు. 2021లో తిప్పలేదు. ఈ ఏడాది ఆగస్టు మొదటి నుంచి నదీ ప్రవాహం నిలకడగా ఉన్నప్పటికీ లాంచీ ప్రయాణాలు అంతగా ప్రారంభం కాలేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.

శ్రీశైలం లాంచీ ప్రయాణం ప్రారంభం కావాలంటే కనీసం 70 మంది ప్రయాణికులు ఉండాలి. లేదా రూ. 1,30,000కు పైగా చార్జీలు రూపంలో వసూలు కావాలి. అయితే లాంచీ ప్రయాణానికి పర్యాటకులు అంతమంది ఒకేసారి రావడం లేదు. దీంతో ఈ ప్రయాణాలు ముందుకు సాగడం లేదు. సోమశిల పరిసర ప్రాంతాల్లో నదీ విహారం అందుబాటులో ఉన్నప్పటికీ పలు కారణాలవల్ల సోమశిల నుంచి శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై పర్యాటకులు ఆసక్తి కనబరచడం లేదు.

పర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.దపర్యాటకులు సోమశిల ప్రాంతాల్లో విహరించేందుకు మాత్రం ఉత్సాహం చూపుతున్నారు. ఈ లాంచీలో 15 నిమిషాలు పాటు తిప్పేందుకు ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ. 50లు, చిన్న పిల్లలకు రూ. 30లు చొప్పున వసూలు చేస్తున్నారు. 20 మంది ప్రయాణికులు ఒకేసారి ప్రయాణించవచ్చు. ఒకవేళ ఎవరైనా రూ. 4000 చెల్లిస్తే గంటపాటు వారికి బృందం మొత్తం నదిలో తిప్పుతారు.



సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.సోమేశ్వరం వద్ద నదిలో లాంచీ ప్రయాణం చేసేందుకు ఇష్టపడుతున్నారు పర్యాటకులు. పర్యటకశాఖకు ప్రతినెలా రూ. లక్షకు పైగా ఆదాయం వచ్చేది. కానీ ఈ సంవత్సరం ఇప్పటివరకు ఎలాంటి ఆదాయం రాలేదు. లాంచీ ప్రయాణాలు ప్రారంభించాలని, శ్రీశైలం వరకు తిరిగే లాంచీలకు ప్రయాణికులను ఆకర్శించేలా చర్యలు చేపట్టాలని పర్యాటకశాఖ ఆదేశించింది.7/ 9 సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.

సోమశిల నుంచి లాంచీని మొదట్లో నేరుగా శ్రీశైలం పాతాళ గంగకు వద్దకు తీసుకెళ్లేవారు. అయితే రాష్ట్ర సరిహద్దు పంచాయతీ తలెత్తడంతో తెలంగాణ రాష్ట్రంలోని ఈగలపెంట వద్దనే లాంచీని నిలిపివేస్తున్నారు. అక్కడి నుంచి శ్రీశైలం చేరుకోవాలంటే బస్సు లేదా ఇతర వాహనాల్లో 21 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంటుంది. సోమశిల నుంచి ఈగలపెంట వరకు ప్రయాణం దాదాపు 6 గంటల పాటు సాగుతుంది. మధ్యలో ఎక్కడా ఆగేందుకు ఏర్పాట్లు కూడా లేవు. ఈ కారణం వల్ల కూడా పర్యాటకులు శ్రీశైలం వరకు లాంచీ ప్రయాణంపై ఆసక్తి చూపడం లేదు.

లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.

లాంచిలో ప్రయాణించేందుకు పర్యాటకశాఖ గత ఆగస్టు 23వ తేదీన టికెట్ ధరలను ప్రకటించింది. గతంలో కంటే ఈసారి లాంచి ప్రయాణం చార్జీల ధరలు పెరిగాయి. హైదరాబాద్ నుంచి పర్యాటకశాఖ బస్సు ద్వారా సోమశిలకు చేరుకొని అక్కడి నుంచి శ్రీశైలానికి లాంచీలో వెళ్లి మరుసటి రోజు తిరిగి సోమశిలకు, అక్కడి నుంచి హైదరాబాద్ చేరుకునేందుకు ఒక్కొక్కరికి ?4,999గా ధర నిర్ణయించారు.

ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.ఈ ప్రయాణంలో పర్యాటకులకు శ్రీశైలంలో భోజనం, వసతి కూడా ఏర్పాటు చేశారు. ఇక నేరుగా సోమశిల నుంచి శ్రీశైలం వరకు ప్రయాణానికి రూ. 2000, అటు నుంచి వచ్చే ప్రయాణానికి రూ. 2,600గా ధరలు నిర్ణయించారు. చిన్న పిల్లలకు ఈ చార్జీల్లో కొంతమేర రాయితీలు కల్పించారు.

## పర్యాటకులూ! బ్యాక్ ప్యాక్ సర్దుకోండి.. సియాచిన్ గ్లేసియర్ పిలుస్తోంది!






సియాచిన్ గ్లేసియర్. పర్యాటకులు, పర్వాతారోహల స్వర్గధామం. ఎవరెస్ట్ శిఖరాన్ని అధిరోహించినా సరే.. సియాచిన్ గ్లేసియర్ అంచులను ముద్దాడాలని కలలు కంటుంటారు. ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధ భూమిగా దీన్ని పరిగణిస్తుంటారు. ఒకవైపు చైనా, మరోవైపు పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే) మధ్య ఉండే ఓ చిన్న ప్రదేశం ఇది. వ్యూహాత్మకంగా భారత సైన్యానికి అత్యంత కీలకమైనది కూడా. కార్గిల్ యుద్ధ సమయంలో సియాచన్ గ్లేసియర్ పాత్ర చాలా ఉంది. ఆకాశాన్నంటే హిమాలయ పర్వత పంక్తుల మధ్య ఉండే ఈ ప్రాంతంలో కొద్దిరోజుల కిందటే సుమారు 130 టన్నుల చెత్తను ఏరివేశారు జవాన్లు. ఎంత అందమైనదో..అంతే ప్రమాదకరమైనది.. ఎంత అందమైనదో.. అంతే ప్రమాదకరమైనది కూడా. ఎందుకంటే– తరచూ ఇక్కడ మంచు తుఫాన్లు సంభవిస్తుంటాయి. గంటకోసారి వాతావరణంలో మార్పులు చోటు చేసుకుంటుంటాయి. ఏదో మట్టి పెళ్లల తరహాలో మంచు చరియలు విరిగి పడుతుంటాయి. దీన్నే అవలాంచ్ అంటుంటారు. అలాంటి సియాచిన్ గ్లేసియర్.. పర్వతారోహకులు, సాహస యాత్రికులు, పర్యాటకులకు రారమ్మని పిలుస్తోంది. సియాచిన్ గ్లేసియర్ లో పర్యాటకులకు అనుమతి ఇచ్చింది కేంద్ర ప్రభుత్వం. జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతిపత్తిని కల్పించడానికి ఉద్దేశించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడం, ఆ రాష్ట్రాన్ని రెండుగా విభజించి కేంద్ర పాలిత ప్రాంతాలుగా ప్రకటించిన తరువాత.. అభివృద్ధిపై దృష్టి సారించింది కేంద్ర ప్రభుత్వం. పారిశ్రామికంగా, మౌలిక సదుపాయాల కల్పన పరంగా పెద్దగా సౌకర్యాలు లేని జమ్మూ కాశ్మీర్ కు పర్యాటక రంగం ఒక్కటే ప్రధాన ఆదాయ వనరు. అందుకే– ఆ రంగాన్ని బలోపేతం చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ఇందులో భాగంగానే.. సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి ఇచ్చిందని అంటున్నారు.ఆ ఘనత కేసీఆర్‌దే: సిరిసిల్లలో మంత్రి కేటీఆర్ కీలక వ్యాఖ్యలు లడక్ కు పర్యాటకుల తాకిడి.. సియాచిన్ గ్లేసియర్ ప్రాంతాన్ని పర్యాటకుల సందర్శన కోసం తెరవడం వల్ల లడక్ భారీగా లబ్ది పొందుతుంది. ఈ ప్రాంతానికి చేరుకోవాలంటే లడక్ గుండా రాకపోకలను సాగించాల్సి ఉంటుంది. ఫలితంగా– అక్కడ రోడ్లు, హోటళ్లు, పర్యాటక రంగానితో ముడిపడి ఉన్న మౌలిక సదుపాయాలు అభివృద్ధి చెందుతాయని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సియాచిన్ బేస్ క్యాంప్ నుంచి ఎత్తయిన కుమార్ పోస్ట్ వరకూ వెళ్లడానికి కేంద్రం ప్రభుత్వం పర్యాటకులకు అనుమతి ఇచ్చింది. ఎప్పటి నుంచో సియాచిన్ గ్లేసియర్ ను సందర్శించాలని భావిస్తోన్న పర్యాటకులకు ఈ నిర్ణయం ఓ వరంలా మారింది. ఏపీలో ముందస్తు ఎన్నికలు – తేల్చేసిన సజ్జల..!! ఎంపిక చేసిన జర్నలిస్టులు, కొందరు కూలీలకు మాత్రమే ఇప్పటిదాకా ఛాన్స్ ఇప్పటిదాకా సియాచిన్ గ్లేసియర్ ను స్థానికులు కూడా సందర్శించలేదంటే ఆశ్చర్యం వేస్తుంది. లడక్ గానీ, చుట్టు పక్కల గ్రామాల వారు గానీ సియాచిన్ ప్రాంతాన్ని సందర్శించలేదు. కారణం– ఆర్మీ. రెండు వివాదాస్పద దేశాలతో సరిహద్దులను పంచుకుంటున్న ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతాన్ని తమ అధీనంలో ఉంచుకుంది సైన్యం. సాధారణ ప్రజలకు కూడా ఇక్కడికి రాకపోకలు కల్పించే అవకాశం ఇవ్వలేదు. సైన్యానికి అవసరమైన సామాగ్రిని చేరవేయడానికి ఎంపిక చేసిన కొందరు కూలీలు, ఆర్మీ సన్నాహకాలను కవర్ చేయడానికి కొందరు జర్నలిస్టులకు మాత్రమే అవకాశం ఉండేది. తాజాగా కేంద్రం తీసుకున్న నిర్ణయంతో ఇక ఎవ్వరైనా సియాచిన్ ను సందర్శించడానికి అవకాశం ఏర్పడింది.

# నిర్వచనీయమైన అనుభూతిని పంచే పాపికొండల విహారయాత్ర మళ్లీ మొదలు: పూర్తి వివరాలివే!

అందమైన పాపికొండల మధ్య బోటు ప్రయాణం ఓ అనిర్వచనీయమైన అనుభూతిని మిగిలిస్తుంది. చుట్టూ ఎత్తయిన పర్వతాలు, మధ్యలో పరవళు తొక్కే గోదారిపై బోటులో షికారు చేయడం..జీవితాంతం గుర్తుండిపోయేలా చిరస్మరణీయమైన తీపి గుర్తులను అందిస్తుంది. తూర్పు కనుమల్లోని దట్టమైన అడవులతో నిండిన పాపికొండల మధ్య బోటు ప్రయాణం చేయడానికి ఉవ్విళ్లూరుతుంటారు ప్రకృతి ప్రేమికులు. పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి జిల్లాల మధ్య సుమారు 40 కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ పాపికొండల బోటు ప్రయాణాన్ని ఏపీ ప్రభుత్వం పునరుద్ధరించింది. రాజమహేంద్రవరం నుంచి రాజమహేంద్రవరం నుంచి పాపికొండల విహార యాత్ర మొదలవుతుంది. దేవిపట్నం మండలంలోని పోశమ్మగండి గుడి వరకు రోడ్డు మార్గంలో సాగుతుంది. అక్కడినుండి లాంచిల్లో పూడిపల్లి, సిరివాక, కొల్లూరు మీదుగా పేరంటాలపల్లి ఈశ్వరాలయం వరకు సాగుతుంది. ఈ యాత్రలో గోదావరి చాలా తక్కువ వెడల్పుతో ప్రవహిస్తుంటుంది. దేవీపట్నం మండలంలోని కచ్చులూరు వద్ద లాంచీ ప్రమాదానికి గురి కావడం, సుమారు 50 మందికి పైగా ప్రయాణకులు జలసమాధి కావడంతో దీన్ని నిలిపివేసింది ప్రభుత్వం. ఆ తరువాత కరోనా వైరస్ పరిస్థితులు తలెత్తడంతో దీని పునరుద్ధరణలో జాప్యం చోటు చేసుకుంది. ఏపీలో ముందస్తు ఎన్నికలు – తేల్చేసిన సజ్జల..!!

11 బోట్లు అందుబాటులో.. మొత్తంగా పాపికొండల విహార యాత్ర కోసం ఏపీ ప్రభుత్వం 11 బోట్లకు అనుమతి ఇచ్చింది. వాటిలో రెండు పర్యాటక సంస్థ ఆధీనంలో నడిచేవి. మిగిలిన తొమ్మిది లాంచీలను ప్రైవేటు ఆపరేటర్లు నడిపిస్తున్నారు. 2019లో సంభవించిన బోటు ప్రమాదాన్ని దృష్టిలో ఉంచుకుని ఏపీ ప్రభుత్వం అనేక కట్టుదిట్టమైన చర్యలను చేపట్టింది. పర్యాటకులు వాటిని తప్పనిసరిగా అనుసరించాల్సి ఉంటుంది. లైఫ్ జాకెట్ ధరించాలి. కరోనా వైరస్ ప్రొటోకాల్స్‌ను పాటించాలి. ఇదివరకటి నిబంధనలతో పోల్చితే.. ఈ సారి అనేక మార్పులు చేశారు అధికారులు. గత అనుభవాల నేపథ్యంలో– ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు. అమరావతిపై హైకోర్టులో మరో ట్విస్ట్? జగన్ సర్కార్ ముందు కీలక ప్రశ్న..! టికెట్ ధర.. పాపికొండల విహార యాత్రకు అధికారులు 1,250 రూపాయలను టికెట్ ధరగా నిర్ధారించారు. ఒక్కో పర్యాటకుడి రానుపోను ఛార్జీలు, నివాసం, భోజన వసతిని ఇందులోనే వసూలు చేస్తారు. ఆఫ్‌లైన్‌తో పాటు ఆన్‌లైన్ ద్వారా కూడా టికెట్లను బుక్ చేసుకోవచ్చు. ఆన్‌లైన్ ద్వారా టికెట్ బుకింగ్ సౌకర్యం ఏపీ పర్యాటక సంస్థకు చెందిన అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంది.

ఈ వెబ్‌సైట్ అడ్రస్.. ఆఫ్‌లైన్ ద్వారా టికెట్లను పర్యాటక కేంద్రాల కౌంటర్ల ద్వారా కొనుగోలు చేయవచ్చు. తిరుమలలో అత్యాధునిక టెక్నాలజీతో పటిష్టమైన ఆక్టోపస్ పోలీసు దళం ! పైలెట్ బోటు ఏర్పాటు.. ఎప్పుడూ లేనివిధంగా ఈ సారి కొత్తగా పైలెట్ బోటును ఏర్పాటు చేశారు అధికారులు. పైలెట్ బోటు ముందుగా వెళ్తుంది. పర్యాటకుల లాంచీలు దాన్ని అనుసరించాల్సి ఉంటుంది. పర్యాటకుల రక్షణ కోసం అయిదు చోట్ల కంట్రోల్‌రూమ్‌లను అందుబాటుకి తీసుకొచ్చింది. రెవెన్యూ, పోలీసు, పర్యాటక, జలవనరుల శాఖ సిబ్బంది ఈ కంట్రోల్ రూమ్‌లల్లో అందుబాటులో ఉంటారు. వాటి పర్యవేక్షణ బాధ్యతను స్థానిక డిప్యూటీ తహసీల్దార్‌కు అప్పగించారు.


పైలెట్ బోటులో.. పర్యాటకుల బోట్లకు చుక్కానిలా ఉండే పైలెట్ బోటులో గజ ఈతగాళ్లతో కూడిన రెస్క్యూ టీమ్ అందుబాటులో ఉంటుంది. ఏదైనా అనుకోని ప్రమాదం ఎదురైతే.. పర్యాటకులను తక్షణమే కాపాడటానికి అవసరమైన తాళ్లు, అదనపు లైఫ్ జాకెట్లు, ఆక్సిజన్ వంటివి అందుబాటులో ఉంటాయి. తొలుత ఈ రెస్క్యూ టీమ్‌తో కూడిన పైలెట్ బోటు బయలుదేరాలి. దాన్ని పర్యాటకుల బోట్లు అనుసరించాల్సి ఉంటుంది. చివరన ఎస్కార్ట్ బోటులో శాటిలైట్ ఫోన్ కూడా అందుబాటులో ఉంటుంది. పైలెట్, ఎస్కార్ట్ బోటు లేనిదే పర్యాటకుల లాంచీలను తీసుకెళ్లడం నిషేధం.





# నల్లమలలో జంగిల్ సఫారీ..

# అందమైన అడవులు, వన్యమృగాలు.. ఇంకెన్నో అద్భుతాలు





నల్లమల అడవి సుమారు 10 వేల చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో కృష్ణా -పెన్నా నదుల మధ్య ప్రాంతంలో విస్తరించి ఉంటుంది.తూర్పు కనుమలలో నల్లమల అడవులు ఒక భాగం. పల్నాడు జిల్లా లోని గుత్తికొండ నుండి నల్లమల అడవులు ప్రారంభమౌ తాయి. నల్లమల మధ్యభాగం లోని నాగార్జునసాగర్ - శ్రీశైలం టైగర్ రిజర్వ్ ఫారెస్ట్ దేశంలోనే రెండవ అతిపెద్ద పులుల అభ్యయారణ్యం. దీనిపరిధి సుమారు 3 వేల ఐదు వందల చదరపు కిలోమీటర్లు. ఇక్కడ దాదాపుగా 73 వరకు పులులు వందల సంఖ్యలో చిరుత పులులు,ఎలుగుబంట్లు ఉన్నాయని ఫారెస్ట్ అధికారులు తెలియజేశారు. నల్లమలమరోవైపు నల్లమల అభయారణ్యంలో జీవ వైవిధ్యంపై శాస్త్రవేత్తల పరిశోధనలు జరుపుతున్నారు. సున్నిపెంటలోని బయోడైవర్సిటీ కేంద్రంగా ఈ పరిశోధనలు సాగుతున్నాయి. గత కొంత కాలంగా నల్లమలలో వన్యప్రాణుల సంతతి పెరుగుతూ వస్తోంది. దట్టమైన అడవులు కూడా విస్తరిస్తున్నాయని రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. ప్రపంచం లో మరెక్కడా లేనటువంటిది,కేవలం నల్లమల అడవులలో మాత్రమే కనిపించే అరుదైన మూషిక జింక నల్లమల అడవుల ప్రత్యేకం.ఇవి మూడు సెంటీమీటర్ల నుండి ఎనిమిది సెంటీమీటర్ల వరకు పెరుగుతాయి.రెండు నుండి మూడు కిలోలు మాత్రమే బరువు పెరుగుతాయి.వీటిని అధికారులు అంతరించిపోయిన జాతిగా నమోదు చేశారు.ఐతే అనూహ్యంగా గడచిన ఐదేళ్ళలో తొలిసారి మూషిక జింకలను మళ్ళీ గుర్తించారు.ఇంకా జింకలు ,కణితి లు, సాంబార్ డీర్ లు ,దుప్పులు ,కొండగొర్రెలు ఇక్కడ ఆవాసం ఏర్పరచుకొన్నాయి. నల్లమలలో అత్యంత అరుదైన శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, అరుదైన జాతికి చెందిన గద్ద లను ,వందలాది రకాల సాలీడు లను మరెన్నో రకాల అరుదైన కీటకాలను శాస్త్రవేత్తలు నల్లమల అభయారణ్యంలో కనుగొన్నారు.వీటిలో మెటోక్రామాస్‌టిస్ నైగ్రోఫి యొరేటో, మారస్ శ్రీశైల యెన్సిస్(సాలీడు), నాగార్జునసాగర్ రేజర్(పాము), స్లెండర్ కోరల్ స్నేక్ (పాము), ఫ్రీనికస్ ఆంధ్రాయెన్సిస్(సాలీడు), పోయిసిలోథీరియా నల్లమలైయెన్సిస్(సాలీడు), సిరాప్టిరస్ లాటిప్స్ (కీటకాలు), డారిస్తీన్స్ రోస్ట్రాటస్(గొల్లభామ), శ్రీలంకన్ ఫ్లైయింగ్ స్నేక్, టు స్పాటెడ్‌బార్బ్ అనే అరుదైన చేప, నీటి పిల్లులు, కొండ గొర్రెలు ముఖ్యమైనవి. నల్లమలలో మొత్తం సుమారు 55 క్షీరద జాతులు,200 పైగా పక్షుల రకాలు, 18 రకాల ఉభయచర జీవులు, సరీసృపాలు, లక్షకు పైగా కీటక జాతులు ఉన్నాయి.ఇంతటి సుందరమైన నల్లమలలో విహరించి సందర్శకులకు అడవుల ప్రాముఖ్యత పర్యావరణ పరిరక్షణ గురించి తెలుసుకోవడం తో పాటు వారికి వినోదం , విజ్ఞానం కూడా అందించాలనే లక్ష్యంతో అటవీ శాఖ, ఆంధ్రప్రదేశ్ ఎకో టూరిజం సంయుక్తంగా ఏర్పాటు చేసిందే తుమ్మలబయలు లోని జంగిల్ సఫారీ. జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు. ఆరుగురికి కలిపి ప్యాకేజీ ధర రూ.2400గా ఉంది. సందర్శకులు ఆన్ లైన్ లో గానీ,ఆఫ్ లైన్ లో గానీ టికెట్లు పొందవచ్చు.

జులై ఆగస్ట్ నెలలు మినహా మిగతా రోజులలో ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సఫారీ అందుబాటులో ఉంటుంది. ఒకేసారి ఆరుగురిని వాహనంలో తీసుకెళ్తారు.నల్లమల లో జంగిల్ సఫారి.అడవులు,అడవి జంతువుల గురించి వినడమే తప్ప ప్రత్యక్షంగా చూడాలని కలలు కనే వారి కోసం ఏ.పి ఫారెస్ట్ అండ్ ఏ.పి ఎకో టూరిజం శాఖలు సంయుక్తంగా దోర్నాల-శ్రీశైలం రోడ్డులోని తుమ్మలబయలు వద్ద జంగిల్ సఫారీని ప్రారంభించింది. రెండు గంటల పాటు సాగే ఈ సఫారీలో ఎన్నో మధురస్మృతులు మీ సొంతం చేసుకోవచ్చు.పెద్ద పులి మీ ప్రక్కనుండే వెళ్ళొచ్చు. చిరుత పులి మీ వాహనం పై దూకవచ్చు, ఎలుగు బంటి వెక్కిరించవచ్చు.మూషిక జింక మురిపించవచ్చు. అంతటి అద్భుత అవకాశాన్ని మీకు కల్పిస్తుంది తుమ్మలబయలు లోని నల్లమల అడవులు జీవవైవిధ్యానికి చిరునామా. ఎత్తైన కొండలు, పాతాళాన్ని తలపించే లోయలు ,మహావృక్షాలు, ఔషద మొక్కలు,పచ్చికబయళ్ళు, పారే సెలయేళ్ళు, వన్యప్రాణులు, కరమృగాలు, పక్షులు ,కీటకాల తో పాటు వేలాది జీవజాతులతో అలరారే అందమైన అడవి.

## మెదక్ కోట చరిత్ర ప్రసిద్ధమైనవి



మెదక్ కోట ఒక వారసత్వ నిర్మాణం మరియు మెదక్ పట్టణం యొక్క ప్రసిద్ధ పర్యాటక ఆకర్షణ. ఈ కోట తెలంగాణ ప్రాంతంలో చారిత్రక మరియు నిర్మాణ ప్రాముఖ్యతను కలిగి ఉంది. మెదక్ కోట ఒక కొండ పైభాగంలో గూడు కట్టుకునే భారీ నిర్మాణం.ఈ అపారమైన కోట సుమారు 800 సంవత్సరాల క్రితం మెదక్ లో నిర్మించబడింది, ఇది అప్పటి జిల్లాకు ప్రధాన కార్యాలయంగా ఉంది. ఈ కోట దాని విలక్షణ నిర్మాణంతో ఒకరి దృష్టిని కలిగి ఉంది .12 వ శతాబ్దంలో కాకతీయ పాలకుడు ప్రతాపా రుద్ర హయాంలో ఈ కోట నిర్మించబడింది మరియు దీనిని మొదట తెలుగులో 'మెతుకుదుర్గం' అని పిలిచేవారు. ఇది కాకతీయులకు మరియు తరువాత కుతుబ్ షాహిలకు కమాండ్ పోస్టుగా పనిచేసింది. ఈ కోటలో కుతుబ్ షాహిస్ నిర్మించిన ప్రాంగణంలో 17 వ శతాబ్దపు మసీదు, అలాగే ధాన్యాగారాలు ఉన్నాయి.

**ముఖ్యాంశాలు**

మీరు ఈ అందమైన కోట పైభాగానికి చేరుకోవాలనుకుంటే, 500 కంటే ఎక్కువ మెట్లు మీ కోసం ఎదురుచూస్తున్నందున మీరు మీ శక్తిని పెంచుకోవాలి. ఇది భూమట్టం నుండి సుమారు 90 మీటర్ల ఎత్తులో మరియు కొండ ప్రాంతంలో 100 ఎకరాలలో విస్తరించి ఉంది.మెదక్ కోటలో మూడు ప్రధాన ద్వారాలు ఉన్నాయి, అవి "ప్రథమ ద్వారం", "సింహా ద్వారం", ఈ ప్రవేశ ద్వారాల పైభాగంలో రెండు స్నార్లింగ్ సింహాలను కలిగి ఉంది, అయితే "గజద్వరం" లేదా ఎలిఫెంట్స్ ప్రవేశంలో రెండు ఏనుగులు గంభీరంగా ఇంటర్‌లాక్ చేయబడిన శిల్పం ఉన్నాయి.

ప్రధాన ద్వారం గొప్ప పాలకుడు శ్రీకృష్ణ దేవరాయ నిర్మించిన విజయనగర సామ్రాజ్యం యొక్క చిహ్నం అయిన డబుల్ హెడ్ "గండభేరుండం" ను కలిగి ఉంది. ఇక్కడ, ఒక 17 వ శతాబ్దపు ఫిరంగిని గుర్తించవచ్చు, ఇది 3.2 మీటర్ల పొడవు, దానిపై త్రిశూలం చెక్కబడి ఉంటుంది.ఈ కోట సహజ స్థలాకృతిని ఉపయోగించుకుంటుంది, ఎందుకంటే రాతి ఉపరితలం సహజ రక్షణను అందిస్తుంది. పురాతన మెదక్ కోటలో ఒక చిన్న సరస్సు, బారక్(సిపాయిలు ఉండే శాల)మరియు గిడ్డంగి కూడా ఉన్నాయి.

**ఎలా చేరుకోవాలి**


మెదక్ కోట మెదక్ పట్టణంలో ఉంది, ఇది హైదరాబాద్ నుండి రహదారి ద్వారా చేరుకోవచ్చు, ఇది దాదాపు 96 కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇది హైదరాబాద్ నగరం నుండి ఒకటిన్నర గంటల ప్రయాణంలో చేరుకోవచ్చు.

**ఎక్కడ ఉండాలి**

మెదక్ వద్ద హరితా వసతి గదులు మెదక్ కోట గోడలకు దగ్గరగా నిర్మించబడ్డాయి, అద్భుతమైన వారసత్వ నేపథ్యం మధ్య అసమానమైన వాతావరణాన్ని అందిస్తున్నాయి. ఇక్కడ చక్కగా నిర్వహించబడుతున్న హరితా హెరిటేజ్ హోటల్ సూట్లు వసతి కోసం ఈ హోటల్‌ను ఎంచుకునే పర్యాటకులకు గరిష్ట సౌకర్యాన్ని అందిస్తాయి.


## వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే..

# ఈ అందమైన దేశాలున్నాయి కదా..!









కొత్తగా పెళ్లైన జంటలు సమ్మర్లో హనీమూన్ వెళ్లాలనుకుంటున్నారా? విదేశాల్లో విహరించాలని ప్లాన్ చేస్తున్నారా.. అయితే ప్రపంచంలోనే ఈ సుందర ప్రదేశాల్లో మీకు నచ్చిన వాటిని సెలెక్ట్ చేసుకోండి.. మీ పార్ట్నర్‌తో రిలేషన్‌ను మరింత స్ట్రాంగ్‌గా మార్చుకోండి..

వేసవిలో హనీమూన్‌కు వెళ్లాలనుకుంటే.. ఈ అందమైన దేశాలున్నాయి కదా..!

నూతన వధూవరులు లేదా జంటలు వేసవిలో విదేశీ టూర్ ప్లాన్ చేస్తున్నట్లయితే ఇక్కడ పేర్కొన్న దేశాలను ఒకసారి పరిశీలించండి. ఈ దేశాల్లో మీ ఏకాంతానికి లోటుండదు. అలాగే అవి మీ ప్రియమైనవారితో పాటు మిమ్మల్నీ మంత్రముగ్ధులను చేస్తాయనడంలో సందేహం లేదు. అక్కడి సందర్శనా స్థలాలు, ఉత్కంఠభరితమైన సహజ దృశ్యాలు, రోమన్ ఆర్కిటెక్చర్, శృంగారభరితమైన ప్రదేశాలు మిమ్మల్ని మరింత రెచ్చగొడతాయి. ఆ దేశాలేవో ఇక్కడ చూద్దాంపదండి.

ఇటలీ..ప్రపంచంలోని అత్యంత శృంగారభరితమైన గమ్యస్థానాల్లో ఇటలీ ఒకటి. ఇది ఐరోపాలోని అద్భుతమైన దేశం కూడా. ఇది నూతన జంటల ఏకాంతానికి తగిన ప్రదేశంగా చెప్పవచ్చు. ఇటలీలోని వెనిస్, మిలన్, ఫ్లోరెన్స్ వంటి అద్భుతమైన నగరాలు శృంగారభరితమైన గమ్యస్థానాలను కలిగి ఉంది.

మీరు భారతదేశం వెలుపల హనీమూన్ గురించి ఆలోచిస్తుంటే తప్పకుండా ఇటలీని ఎంచుకోవచ్చు. అలాగే, మే నుండి సెప్టెంబర్ వరకు ఇటలీని సందర్శించడానికి ఉత్తమ సమయం. దిల్లీ లేదా ముంబై నుండి ఇటలీకి నేరుగా వెళ్లొచ్చు.

గ్రీస్..గ్రీస్..గ్రీస్‌లో సుమారు 6 వేల వరకు అద్భుతమైన దీవులు ఉన్నాయి. వాటిల్లో 227 మాత్రమే నివాసయోగ్యమైనవి. అక్కడి క్రిస్టల్ క్లియర్ బీచ్‌లు, ఎత్తైన పర్వతాలు, బహుసుందరమైన రిసార్టులు, పురాతన శిథిలాలు తప్పకుండా ఆకట్టుకుంటాయి.

దీంతో ఈ ప్రదేశం కొత్త దంపతులకు విహరించడానికి చెప్పుకోదగ్గ విధంగా ఉంటుంది. ఇక్కడ ప్రైవసీ కోరుకునేవారికి ఎలాంటి ఇబ్బందులు ఉండవు. ఇది కూడా మే నుండి సెప్టెంబర్ వరకు సందర్శించడానికి ఉత్తమంగా ఉంటుంది. అక్కడ ఏథెన్స్, పార్థినాన్, మెటియోరా, మ్యూజియాలు, ప్లాకా, టెంపుల్ ఆఫ్ హెఫెస్టస్ ప్రధాన ఆకర్షణలు.

**స్పెయిన్..**

స్పెయిన్..స్పెయిన్ అన్యదేశ బీచ్‌లు, మంచు పర్వతాలు, ఆహ్లాదకరమైన రాత్రులకు ప్రసిద్ధి చెందింది. అక్కడ అనేక సందర్శనీయ ప్రదేశాలను చూడొచ్చు. స్పెయిన్‌లో మీ ప్రియమైనవారితో కలిసి లగ్జరీ హోటళ్లు లేదా రిసార్ట్‌ల్లో విడిది చేస్తే జీవితాంతం గుర్తుండిపోయే మధురక్షణాలు సొంతం చేసుకోవచ్చు. అవి జంటల విడిదికి సరైనవి. స్పెయిన్‌లోని ప్రతి టూరిస్ట్ స్పాట్ అద్భుతమైన డిజైన్, ఆర్కిటెక్చర్‌లు కలిగి ఉంటాయి. ఇది మే నుండి జూలై వరకు సందర్శించవచ్చు. అక్కడ టెనెరిఫే, కానరీ ఐలాండ్, మాడ్రిడ్, టోలెడో, కోస్టా గలీసియా, అలికాంటే ప్రధాన ఆకర్షణలుగా ఉన్నాయి. వాటిని తప్పక సందర్శించండి. (

**స్విట్జర్లాండ్..**

స్విట్జర్లాండ్..ప్రపంచంలోని అత్యంత ఆకర్షణీయమైన విదేశీ గమ్యస్థానాల్లో స్విట్జర్లాండ్ ముందువరుసలో ఉంటుంది. అది అద్భుతమైన ప్రకృతి దృశ్యాలకు, మైమరపించే హిమాలయ పర్వతాలకు ప్రసిద్ధి చెందింది. దీంతో ఇక్కడ హనీమూన్ చేసుకోవాలనుకునే జంటలు చాలా మంది ఉంటారు. అలాగే స్విట్జర్లాండ్ అద్భుతమైన సాహసయాత్రలకు కూడా పేరుగాంచింది. అక్కడ ట్రెక్కింగ్, మౌంటెనింగ్, బైకింగ్ వంటి సాహసాలు చేయొచ్చు.ఇది జూన్ నుండి సెప్టెంబర్ వరకు గొప్ప వీక్షణలను కలిగి ఉంటుంది. చూడాల్సినవాటిల్లో లూసర్న్ మ్యూజిక్ ఫెస్టివల్, జెనీవా, జ్యూరిచ్, లౌసాన్‌ను అస్సలు మిస్ చేసుకోవద్దు.

**లండన్..**

లండన్..ఇంగ్లండ్ రాజధాని లండన్ కొత్త దంపతులకే కాకుండా ఎవరికైనా ఇట్టే నచ్చుతుంది. ఈ నగరం ప్రధానంగా అనేక రోమన్ శైలి భవనాలను కలిగి ఉండటంతో చూడముచ్చటగా ఉంటుంది. ఇది ఏటా 15.3 మిలియన్ల అంతర్జాతీయ సందర్శకులను ఆకర్షిస్తుంది. దీంతో ఇది విదేశీ గమ్యస్థానాల్లో ఎలా ఉంటుందో మీరే అర్థం చేసుకోవచ్చు. లండన్‌ను సందర్శించడానికి మే నుండి అక్టోబర్ వరకు బాగుంటుంది. లండన్‌ను సందర్శించినప్పుడు లండన్ ఐ, టవర్ ఆఫ్ లండన్, బ్రిటిష్ మ్యూజియం, క్రిస్టల్ పార్క్, గోల్డర్స్ హిల్స్ పార్క్ వంటివి చూసి తీరాల్సిందే. ఇవన్నీ కొత్త జంటలకు మంచి వెకేషన్ అందించడమే కాకుండా వారు ఏకాంతంగా గడపడానికి గొప్ప పర్యాటక ప్రదేశాలుగా నిలుస్తాయి

## గురువారం షిరిడీ సాయిబాబును ఇలా పూజించి చూడండి..

# అనుగ్రహంతో కష్ట, నష్టాలు దూరం అవుతాయి..



**షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు.గురువారం సాయిబాబా ఆరాధనకు చాలా పవిత్రమైనదిగా భావిస్తారు. అందుకే సాయిబాబాను విశ్వసించే వారు ఆయనను పూజలతో పూజించడమే కాకుండా ఆయన ఆశీస్సులు పొందేందుకు ఉపవాసం కూడా ఉంటారు. సాయిబాబాను హృదయపూర్వకంగా ఆరాధిస్తే తన భక్తులు కోరిన కోర్కెలు తీరుస్తాడని విశ్వాసం. ఎవరైనా షిర్డీ సాయిబాబాను మనస్పూర్తిగా ఆరాధిస్తే, ఆయనను స్మరిస్తే, సాయిబాబా తమ జీవితంలో ఆనందాన్ని నింపుతాడని నమ్మకం. గురువారం రోజున చేసే పూజ విధానం .. ప్రాముఖ్యతను ఈ రోజు తెలుసుకుందాం.షిర్డీ సాయిబాబా మహిమ అపరిమితమైనదని భక్తుల విశ్వాసం. ఆయన ఎప్పుడూ కులం, మతం లేదా జీవుల మధ్య వివక్షత చూపలేదు. ఎవరైతే భక్తితో సాయిబాబాని పిలిస్తే తన భక్తులను చేరుకుంటాడని ప్రజలు అంటారు. గురువారాల్లో ఉపవాసం ఉండటం వల్ల సాయి ప్రత్యేక అనుగ్రహం తన భక్తులపై కురుస్తాడు. సాయిబాబా ఎప్పుడూ 'సబ్ కా మాలిక్ ఏక్ హై ' అనే సందేశాన్ని ఇచ్చేవారు. విశ్వాసాల ప్రకారం, సాయిబాబా తనను పూర్తి విశ్వాసంతో పూజించే భక్తులకు ఎటువంటి కష్టము ఎదురైనా వాటిని తొలగిస్తాడని విశ్వాసం.**

**సాయి పూజ విధానం**

సాయిని పూజించాలంటే ముందుగా గురువారం బ్రహ్మ ముహూర్తంలో మేల్కొని.. అభ్యంగ స్నానమాచరించాలి.

వాస్తు శాస్త్రం ప్రకారం ఇల్లు ఎలా ఉండాలి, ఏ దిశలో ఏమి ఉండాలి? పూర్తి వివరాలు మీ కోసం..

స్నానం చేసిన తర్వాత సాయిబాబాను ధ్యానించాలి. గురువారం ఉపవాస దీక్షను చేపట్టాలి.

శరీరం, మనస్సు స్వచ్ఛంగా ఉండేలా చూసుకుని సాయిబాబా విగ్రహం లేదా చిత్రపటం ప్రతిష్టించి.. దానిపై గంగాజలం చల్లండి. విగ్రహంపై పసుపు రంగు వస్త్రాన్ని ఖచ్చితంగా ఉంచాలి.

సాయిబాబా విగ్రహానికి కుంకుమ, పూలు, అక్షతలు కూడా సమర్పించాలి.

పళ్ళెంలో అగరబత్తులు, నెయ్యి వేసి సాయిబాబాకు హారతినివ్వాలి.

ముఖ్యంగా విగ్రహానికి పసుపు పుష్పాలను సమర్పించండి. అనంతరం అక్షత, పసుపు పువ్వులను చేతిలోకి తీసుకుని బాబా కథను వినండి.

సాయిబాబా పూజకు పసుపు రంగు శుభప్రదంగా పరిగణించబడుతుంది. అందుకే బాబాకు పసుపు మిఠాయిలను మాత్రమే సమర్పించండి.

పూజ అనంతరం నైవేద్యం పెట్టిన మిఠాయి ప్రసాదాన్ని అందరికీ పంచండి. మీరు దానం చేయగలిగితే, మీ సామర్థ్యం మేరకు ఆపన్నులకు దానం చేయండి.

సాయిబాబా ఉపవాసం ఎప్పుడు ఆచరిస్తారు?

సాయిబాబా వ్రతాన్ని ఆచరించడానికి గురువారం అత్యంత విశిష్టత కలిగిన రోజు. బాబా భక్తులు ఈ రోజున ఉపవాసం ప్రారంభించి నియమ నిబంధనల ప్రకారం పూజలు చేయాలి. కనీసం 9 గురువారాలు ఉపవాసం పాటించాలి. ఉపవాస సమయంలో పండ్లు తినడం మంచిది. ఉపవాసం ప్రారంభించేటప్పుడు 5, 7, 9, 11 లేదా 21 వారాలు ఉపవాసం ఉంటానని చెప్పాలి. గురువారం రోజున ఉపవాసం ఉన్నవారు ఈ రోజున పేదలకు ఆహారాన్ని అందించాలి. శక్తిమేరకు దానం చేయాలి. పేదలకు సేవ చేసిన వారి పట్ల సాయిబాబా చాలా సంతోషిస్తారు.

సాయిబాబా ఉపవాసం చేసే విధానం

గురువారం సాయిబాబా ఉపవాసం దీక్ష సంకల్పించాలి. బాబాను నిర్మల హృదయంతో పూజిస్తేనే గురువారం వ్రతం చేసిన ఫలితం లభిస్తుంది.చిన్నపిల్లలు, వృద్ధులు లేదా స్త్రీలు ఎవరైనా సరే ఉపవాసాన్ని ఆచరించవచ్చు కానీ ఉపవాసాల సంఖ్య 9 గురువారాలు ఉండాలి.బాబా ఉపవాస సమయంలో మనశ్శాంతి కలిగి ఉండటం చాలా ముఖ్యం. ఇతరులపై పగ పెంచుకోకుండా ప్రయత్నించండి.లేకపోతే పూజ ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది.

కఠిన ఉపవాస దీక్ష బాబా మెచ్చరు. కనుక మీ సామర్థ్యాన్ని బట్టి ఈ ఉపవాసాన్ని పాటించవచ్చు. ఒక పూట భోజనం లేదా పండ్లు, అల్పాహారం కూడా తీసుకోవచ్చు.

ఏవైనా అనుకోని కారణాల వల్ల మీరు గురువారం ఉపవాసం మిస్ అయితే లేదా అలా చేయలేకపోతే.. ఆ గురువారం లెక్కించవద్దు. నెక్స్ట్ గురువారం ఉపవాసం కొనసాగించండి.

ఉపవాస సమయంలో సాయిబాబాకు ప్రసాదం సమర్పించిన తర్వాత, దానిని ఇతరులకు పంచాలి.

స్త్రీలు ఉపవాస సమయంలో రుతుక్రమం మొదలైన సమస్యలను ఎదుర్కొంటే లేదా కొన్ని కారణాల వల్ల ఉపవాసం చేయలేకపోతే, వారు ఇతర గురువారాల్లో కూడా ఉపవాసం ఉండవచ్చు.

బాబా ఉపవాసం చేస్తున్న సమయంలో బాబా సచ్చరిత వంటి పుస్తకాలను 5, 11 లేదా 21 పుస్తకాలను బంధువులకు లేదా పొరుగువారికి ఇవ్వవచ్చు. ఇలా చేయడం వలన ఉద్యాపనను పూర్తి అవుతుంది.

ఆఖరి రోజున ఉపవాస సమయంలో ఉపవాసం ఉండే వ్యక్తి పేదలకు అన్నదానం చేయాలి.

ఉపవాస సమయంలో సాయిబాబా ఆలయాన్ని సందర్శించి దీపం వెలిగించండి.

ఉపవాస సమయంలో మీరు టీ, పండ్లు మొదలైన వాటిని కూడా తీసుకోవచ్చు.

సాయి వ్రతం సమయంలో చేయకూడని తప్పులు

సాయిబాబాకు ఉపవాస చేసే సమయంలో ఎవరితోనూ అనుచితంగా ప్రవర్తించకండి.

సాయిబాబాను పూజించేటప్పుడు గొప్పను ప్రదర్శించవద్దు. లేదా ఎక్కువ నైవేద్యాలు పెట్టకూడదు.


సాయిబాబాకి ప్రసాదం అందించిన తర్వాత, మరుసటి రోజు ఆ ప్రసాదాన్ని ఎప్పుడూ భద్రపరచకండి.

ాయిబాబా కు నైవేద్యంగా పెట్టిన తర్వాత మిగిలిపోయిన ప్రసాదాన్ని ఎప్పుడూ విసిరివేయకూడదు. అందుకు బదులుగా ఆ ప్రసాదాన్ని ఆవులకు, కుక్కలకు లేదా ఇతర జీవులకు పంచండి.

షిర్డీ సాయిబాబాను పూజించేటప్పుడు ఈ విషయాలను గుర్తుంచుకోండి.. లేకపోతే మీరు బాబాను పూజించినా పూర్తి పుణ్యాన్ని పొందలేరు.

## ప్రతిరోజూ ఈ పనులు చేస్తే లక్ష్మీదేవిని ప్రసన్నం చేసుకోవచ్చు...!






మనలో ప్రతి ఒక్క వ్యక్తి మంచి ఆదాయం కావాలని కోరుకుంటాడు. అయితే లక్ష్మీదేవి అనుగ్రహం ఉన్న వారికి మాత్రమే వారి జీవితంలో భారీగా సంపద లభిస్తుంది. ఎందుకంటే సంపదకు దేవతగా లక్ష్మీదేవినే భావిస్తారు. హిందూ పురాణాల ప్రకారం, లక్ష్మీదేవి ఆశీస్సులు ఉండే వారికి తమ జీవితంలో ఎప్పటికీ ధనానికి, ధాన్యానికి కొరత అనేదే ఉండదు. అందుకే అందరూ లక్ష్మీదేవిని నిత్యం భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. అయితే ఆ తల్లి ఎక్కువ సమయం ఒకే చోట ఉండదు. అందుకే ఆ లక్ష్మదేవి మీ ఇంట్లో ఎక్కువ సమయం ఉండేందుకు శాస్త్రాల ప్రకారం కొన్ని పనులు చేయాలి. అప్పుడే లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది. మీ ఇంట్లో ఆనందం, శ్రేయస్సు కూడా ఉంటాయి.

శాస్త్రాల ప్రకారం తులసి దేవిని లక్ష్మీ స్వరూపంగా భావిస్తారు. తులసి మొక్క ఉన్న ఇంట్లో విష్ణుమూర్తి అనుగ్రహం కచ్చితంగా ఉంటుంది. అందుకే మీ ఇంట్లో తులసి మొక్కను నాటాలి. ప్రతిరోజూ తులసి మొక్కకు పూజ చేసి నీరు సమర్పించాలి. తులసిని ఇంటికి ఈశాన్య దిశలో నాటాలి. ఆదివారం, బుధవారాల్లో తప్ప తులసి మొక్కను తాకడం వల్ల మీ శరీరం శుద్ధి అవుతుందని, రోగాలు దూరమవుతాయని చాలా మంది నమ్ముతారు. తులసి దర్శనం వల్ల పాపాలు తొలగిపోతాయి. ఈ కారణంగా మీ ఇంటి ప్రాంగణంలో తులసి మొక్కను నాటాలి. శాస్త్రాల ప్రకారం, మీ ఇంట్లో ప్రతికూల శక్తులను తొలగించడానికి ఆవు పేడతో చేసి బెరణిపై ధూపం కాల్చాలి. ఆ పొగ ఇంట్లోని ప్రతి మూలకు చేరేలా చూడండి. ఈ పనిని ప్రతి మంగళవారం, గురువారం, శనివారం రోజున చేయాలి. దీని వల్ల మీ ఇంట్లో ప్రతికూల శక్తులు తొలగిపోయి సానుకూల వాతావరణం ఏర్పడుతుంది. అంతేకాదు మీ ఇంటి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలి.దీపం వెలిగించాలి..లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం కావాలనుకునే వారు ప్రతి శనివారం సాయంత్రం ఇంటి ప్రధాన ద్వారం దగ్గర అరలి చెట్టు కింద ఆవాల నూనె దీపం వెలిగించాలి. అరటి చెట్టు కింద దీపం వెలిగించిన తర్వాత ఆ చెట్టుకు మూడుసార్లు ప్రదక్షిణలు చేయాలి. ఇలా చేయడం వల్ల లక్ష్మీదేవి ప్రత్యేక అనుగ్రహం మీపై ఉంటుంది.శాస్త్రాల ప్రకారం, ప్రతి నెలా మీ వేతనంలో కొంత భాగాన్ని దేవుని పేరు మీద ఆలయానికి విరాళంగా ఇవ్వాలి. దీని వల్ల దేవుడి దయ మీపై ఉండేలా చేస్తుంది. మీ దగ్గర ఉన్న ఆదాయాన్ని కొంత భాగం సామాజిక సేవకు, మరికొంత భాగం ఖర్చులకు, పెట్టుబడులకు ఉపయోగించాలి. ఇలా చేయడం వల్ల మీరు లక్ష్మీదేవి ఆశీస్సులను పొందుతారు.పైన చెప్పిన నాలుగు పరిహారాలను ప్రతిరోజూ భక్తి శ్రద్ధలతో చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు. మీరు కూడా లక్ష్మీదేవి ప్రత్యేక ఆశీస్సులు కావాలంటే ఇవి ప్రయత్నించండి.. మంచి ఫలితాలను పొందండి...

## బద్రినాథ్ రహస్యాలేంటో తెలుసా... ఈ గుడిని

# 6 నెలల పాటు ఎందుకని మూసేస్తారంటే...





హిందూ మతాన్ని విశ్వసించే వారిలో ప్రతి ఒక్కరూ తమ జీవితంలో ఒక్కసారైనా ఛార్‌థామ్ యాత్రను చేయాలని కోరుకుంటారు. ఇప్పటికే ఏప్రిల్ మాసంలో ఈ యాత్రకు వేలాది మంది భక్తులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ చార్‌థామ్ యాత్రలోని పవిత్ర పుణ్యక్షేత్రాలలో బద్రినాథ్ ఒకటి. హిందూ పురాణాల ప్రకారం, శ్రీ మహా విష్ణువుకు సంబంధించిన ప్రధాన ప్రదేశం. బద్రినాథ్ విష్ణువుకు సంబంధించిన 24 అవతారాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. ఇందులో నర, నారాయణు బ్నుషులే నివాసం ఉండేవారు.

హిందూ మత విశ్వాసాల ప్రకారం, నారాయణుడు ఈ ప్రాంతంలో నరునితో కలిసి తపస్సు చేశాడు. ఇదిలా ఉండగా బద్రినాథ్ ఆలయానికి సంబంధించిన ఎన్నో విశేషాలు.. వింతలు.. రహస్యాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం...

**మూడు ప్రధాన ద్వారాలు తెరచుకోవాలంటే...**

ఈ ఏడాది బద్రినాథ్ ఆలయ తలుపులు 27 ఏప్రిల్ 2023న తెరవనున్నారు. సాధారణంగా ఏ గుడి తలుపులైనా తాళపు చెవితో తెరుస్తారు. కానీ బద్రినాథ్ ఆలయ తలుపులు మాత్రం మూడు తాళాల ద్వారా తెరవబడుతుంది. ఇందులో మరో ఆసక్తికరమైన విషయమేమిటంటే.. ఈ మూడు కీలు ముగ్గురు వేర్వేరు వ్యక్తుల దగ్గర ఉంటాయి. స్థానికుల సమాచారం మేరకు.. ఒక తాళపు చెవి తెహ్రీ రాజ్ కుటుంబ పూజారి దగ్గర ఉంటుంది. మరో కీ బద్రినాథ్ ధామ్ మెహతార్ వద్ద ఉంటుంది. ఇంకో తాళపు చెవి హక్ భండారీ ప్రజల దగ్గర ఉంటుంది. ఈ గుడి తలుపులను కేవలం ఒక తాళపు చెవితో తెరవలేరు. మూడు తాళపు చెవులు ఉంటేనే ఈ బద్రినాథ్ ఆలయ తలుపులు తెరచుకుంటాయి.

**నెయ్యి చెక్కు చెదరకుండా ఉంటే...**


బద్రినాథ్ ఆలయ తలుపులు మూసివేయడానికి ముందు శ్రీ మహా విష్ణువు విగ్రహానికి నెయ్యి పూస్తారు. అనంతరం ఆరు నెలల తర్వాత ఈ ఆలయ తలుపు తెరిచినప్పుడు పండితులు మాత్రమే ముందుగా గుడిలోకి ప్రవేశిస్తారు. అప్పుడు విగ్రహానికి పూసిన నెయ్యి చెక్కు చెదరకుండా ఉండిపోతే దేశం సుభిక్షంగా ఉంటుందని నమ్ముతారు. మరోవైపు నెయ్యి తక్కువగా లేదా పొడిగా ఉంటే దేశంలో అధిక వర్షపాతం సంభవిస్తుందనడానికి సంకేతంగా భావిస్తారు.

ప్రతి సంవత్సరం బద్రినాథ్ ఆలయంతో సహా కేధారనాథ్, గంగోత్రి, యమునోత్రి ఆలయాల తలుపులు ఆరు నెలల పాటు భక్తుల దర్శనానికి నోచుకోకుండా మూసివేయబడతాయి. హిందూ మత విశ్వాసాల ప్రకారం, బద్రీనాథ్ విశ్వంలోని ఎనిమిదో వైకుంఠంగా పిలువబడుతుంది. ఇక్కడ శ్రీ మాహా విష్ణువు 6 నెలలు నిద్రపోతారు. మరో నెలలు మాత్రమే మేల్కొని ఉంటారు. అంతేకాదు శీతాకాలంలో విపరీతంగా మంచు కురవడం వల్ల ఈ ఆలయ తలుపులు మూసివేయబడతాయి.

**బద్రినాథ్ యాత్ర వల్ల కలిగే ప్రయోజనాలు..**

బద్రినాథ్ ఆలయం ఉత్తరాంచల్‌లోని అలకానంద నది ఒడ్డున నర, నారాయణ అనే రెండు పర్వతాల మధ్య ఉంది. ఇక్కడ నర-నారాయణ విగ్రహాల్ని పూజిస్తారు. ఈ ఆలయంలో శ్రీ హరి విగ్రహం చతుర్భుజ ధ్యానంలో కూర్చున్న శాలిగ్రామ రాతితో చేయబడింది. ఇక్కడికొచ్చిన వారు తమ మనసులో ఏం కోరుకున్న అది కచ్చితంగా నెరవేరుతుందని నమ్ముతారు. బద్రినాథ్ ఆలయాన్ని సందర్శించే భక్తులపై విష్ణువు, లక్ష్మీదేవి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని నమ్ముతారు. ఛార్‌థామ్ యాత్రలో బద్రినాథ్ థామ్ యాత్ర కూడా చాలా ముఖ్యమైనది. ఇది విష్ణు నివాసమే కాదు.. ఇక్కడ విష్ణువుతో పాటు లక్ష్మీదేవి అనుగ్రహాన్ని పొందొచ్చు.

## కృష్ణాష్టమికి 56 రోజుల నైవేద్యాల సమర్పణకు గల రీజన్ ఏమిటంటే?



కన్నయ్య జన్మదినాన్ని ప్రతి సంవత్సరం శ్రావణమాసం కృష్ణ పక్షం అష్టమి తిథి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం.. కృష్ణుడి పుట్టిన రోజుని జరుపుకోనున్నారు. వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించే వ్యక్తులు, ఇస్కాన్‌తో అనుబంబంధం ఉన్న వ్యక్తులు రాత్రి జన్మాష్టమి పండుగను జరుపుకుంటారు. శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినోత్సవం సందర్భంగా.. కన్నయ్య భక్తులు పూజలో ఇతర వస్తువులతో పాటు 56 నైవేద్యాలను సమర్పిస్తారు.హిందూ మతంలో శ్రీ మహా విష్ణువు అవతారమైన శ్రీకృష్ణుని ఆరాధనకు విశిష్ట స్థానం ఉంది. కృష్ణుడి అనుగ్రహంతో అన్ని దుఃఖాలను తొలగి.. సుఖ సంతోషాలు, అదృష్టం కలుగుతుందని విశ్వాసం. దుష్ట శిక్షణ.. శిష్ట రక్షణ కోసం విష్ణుమూర్తి ఎత్తైన అవతారాల్లో పూర్ణావతారంగా భావించే శ్రీకృష్ణుడిని భావిస్తారు. కన్నయ్య జన్మదినాన్ని ప్రతి సంవత్సరం శ్రావణమాసం కృష్ణ పక్షం అష్టమి తిథి రోజున జరుపుకుంటారు. ఈ సంవత్సరం.. న జరుపుకోనున్నారు. వైష్ణవ సంప్రదాయాన్ని అనుసరించే వ్యక్తులు, ఇస్కాన్‌తో అనుబంబంధం ఉన్న వ్యక్తులు ం పండుగను జరుపుకుంటారు. శ్రీ కృష్ణ భగవానుడి జన్మదినోత్సవం సందర్భంగా.. కన్నయ్య భక్తులు పూజలో ఇతర వస్తువులతో పాటు 56 నైవేద్యాలను సమర్పిస్తారు. అయితే కృష్ణుడికి కేవలం 56 నైవేద్యాలు ఎందుకు సమర్పించబడతాయి.. ఈ సంఖ్యకు హిందూ మతపరమైన ప్రాముఖ్యత ఏమిటి? ఈ రోజు వివరంగా తెలుసుకుందాం.

**56 నైవేద్యాలకు సంబంధించిన కథ**

హిందూ విశ్వాసం ప్రకారం ఒకసారి గోకులంలోని ప్రజలు ఇంద్రుని ప్రత్యేక పూజల కోసం సిద్ధమవుతున్నారు.. అప్పుడు కృష్ణయ్య వారిని దాని వెనుక ఉన్న కారణాన్ని అడిగాడు. అప్పుడు ఇంద్రుడు సంతోషించి మంచి వర్షాలు కురిపిస్తాడని.. మంచి పంటలు పండుతాయని అందుకనే ఇంద్రుడిని పూజిస్తామని.. ఇంద్రుడి సంతోషం కోసం ఇంత పెద్ద పూజ నిర్వహిస్తామని చెప్పారు. అయితే కన్నయ్య ఈ విషయంపై స్పందిస్తూ.. గోవర్ధన్ పర్వతం నుంచి మనకు పండ్లు, కూరగాయలు, జంతువులకు మేత లభిస్తుందని.. అలాంటప్పుడు ఇంద్రుడిని ఎందుకు పూజించాలని పెద్దలను ప్రశ్నించాడు. అంతేకాదు ఇంద్రునికి బదులుగా గోవర్ధనుడిని పూజించాలని ప్రజలకు సూచించాడు.

తనకు గోకుల వాసులు పూజ చేయడం లేదన్న విషయం తెలుసుకున్న ఇంద్రుడు కోపంతో గోకులం మీద ఏడు రోజులపాటు నిరంతరాయంగా వర్షం కురిపించాడు. అయితే వర్షాల నుంచి తనను.. తన గ్రామస్తులను రక్షించడానికి కన్నయ్య చిటికెన వేలు మీద గోవర్ధన పర్వతాన్ని 7 రోజుల పాటు ఎత్తి పట్టుకున్నాడు. అలా ఇంద్రుడి గర్వ భంగం అయ్యేవరకూ కన్నయ్య ఆహారం తీసుకోకుండా తన చిటికెన వేలిపై గోవర్ధన పర్వతాన్ని ఎత్తి పట్టుకున్నాడు. ఎనిమిదవ రోజు ఇంద్రుని గర్వం భంగం అయిన తర్వాత కృష్ణుడి మహిమ తెలుసుకుని క్షమించమని కోరతాడు.. దీంతో అప్పుడు గోకుల వాసులు కృష్ణుడు తినడానికి 56 రకాల నైవేద్యాలను సమర్పించారని నమ్ముతారు.

**నైవేద్యాల సమర్పణ ప్రాముఖ్యత..**

హిందూ విశ్వాసం ప్రకారం ఒక రోజులో ఎనిమిది ప్రహార్లు ఉంటాయి. శ్రీకృష్ణుడు రోజుకు ఎనిమిది సార్లు భోజనం చేసేవాడు. దేవతలకు రాజైన ఇంద్రుడికి గుణపాఠం చెప్పేందుకు శ్రీకృష్ణుడు 7 రోజుల పాటు గోవర్ధన పర్వతాన్ని తన వేలికి పట్టుకుని ఉండడంతో ఆహారం తినలేకపోయాడు. అటువంటి పరిస్థితిలో అతనికి ఏడు రోజుల ప్రకారం మొత్తం 56 రకాల నైవేద్యాలను తయారు చేసి సమర్పించినట్లు అప్పటి నుంచి అదే సంప్రదాయం కొనసాగిస్తున్నట్లు విశ్వాసం.